తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 315, పేజీలు : 10+4 వెల : 6.50





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



పోలండ్ ప్రధానిగా డొనాల్డ్ టస్క్ ప్రమాణం 5లో

షాహి ఈద్గాలో సర్వే: అలహాబాద్ హైకోర్టు ఆదేశం


# 'ఉద్దానం'కు శాశ్వత పరిష్కారం



గురువారం వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టు నమూనాను పరిశీలిస్తున్న సిఎం జగన్

## 85 కోట్లతో వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్

## 7 వందల కోట్లతో వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్

### మన రాజధానిని పొలిటికల్ నాన్ లోకల్స్ నిర్ణయిస్తారా ?

### శ్రీకాకుళం జిల్లా పలాస సభలో సిఎం జగన్

**శ్రీకాకుళం, డిసెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇచ్చిన మాట ప్రకారం ఉద్దానం ప్రాంతంలో రెండు వందల పడకల ఆస్పత్రి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించానని సిఎం వైఎస్ జగన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్య పరిష్కారం కోసం 785 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ కిడ్నీసెంటర్,వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్‌ను ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలాస రైల్వే గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్య ఉందని తెలిసి కూడా గతంలో ఏ నాయకుడూ పట్టించుకోలేదన్నారు. కానీ వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ 785 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సుజలధార ప్రాజెక్ట్ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. దీనిని బట్టి ఎవరు మంచి చేశారో ఆలోచించుకోవాలని సూచించారు.
ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కలిసి మెరుగైన వైద్యం అందచేస్తున్నది వైఎస్సార్సీ ప్రభుత్వం మాత్రమే నన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన కిడ్నీ

≫2



# మార్చి 1 నుంచి ఇంటర్, 18 నుంచి టెన్త్ పరీక్షలు

## షెడ్యూలు ప్రకటించిన మంత్రి బొత్స

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో టెన్ పరీక్షలు మార్చి 18 నుంచి 31వ తేది వరకు, ఇంటర్ పరీక్షలను మార్చి1 నుంచి 15వ తేది వరకు నిర్వహిస్తారు.ఇప్పటికే ఈ షెడ్యూల్‌కు సంబంధించిన విద్యాశాఖ ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించింది.తాజాగా పరీక్షల తేదిలను ఖరారు చేస్తున్నట్లు విద్యామంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సంబంధిత వివరాలను ఆయన మీడియాకు గురువారం విడుదల చేసారు. రాష్ట్రంలో ఆరులక్షల మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలను రాస్తున్నట్లు తెలిపారు.టెన్త్ పరీక్షల్లో ఏడు ప్రశ్నా పత్రాలుంటాయి.మొత్తం ప్రశ్నా పత్రాల్లో రెండు సైన్స్‌లో ఉంటాయి.మార్చి18న ఫస్ట్ లాంగ్వేజ్ పేపరు-1, మార్చి19సెకండ్ లాంగ్వేజ్, మార్చిన 22న మ్యాథ్స్, మార్చి 23న ఫిజికల్ సైన్స్,మార్చి 26న బయాలజీ,మార్చి 27న సోషల్ స్టడీస్, మార్చి 28న కాంపోజిట్ కోర్సులు మొదటి లాంగ్వేజ్ పేపర్-2, మార్చి30న లాంగ్వేజ్ పేపర్-2 వోకేషనల్ కోర్సు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి 12.45 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు అవసరమై సిబ్బంది.పరీక్షా కేంద్రాలు వంటి వాటిని ఏర్పాటు చేసామన్నారు. ఇక ఇంటర్ పరీక్షల విషయానికి

≫2



గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

# దొంగ ఓట్లు చేర్చుతున్న బాబు

## నాడు సేవామిత్ర, నేడు మై టిడిపి యాప్‌లతో మాల్ ప్రాక్టీస్

### సిఇసికి ఫిర్యాదు చేశాం: ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి విజయసాయిరెడ్డి నాయకత్వంలో పార్టీ ఎంపీల బృందం ఢిల్లీలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమషనర్ (సిఇసి)ని కలిసింది. పీపుల్స్ రిప్రెజెంటేషన్ యాక్ట్‌ను ఉల్లంఘిస్తూ ఎన్నికల సంఘం డేటాను దుర్వినియోగం చేస్తూ తెలుగుదేశం పార్టీ మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడతున్న ఘటనలను వైఎస్సార్సీ ఎంపీలు సిఇసి దృష్టికి తీసుకెళ్లారు. సిఇసి భేటి అనంతరం ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే .. ఓట్ల జాబితాల సమాచారంతో లబ్ది పొందాలనే తెలుగుదేశం పార్టీ ప్రయత్నాల్ని వైఎస్సార్సీ పసిగట్టింది.
మై పార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్ పేరిట ఆ పార్టీ వెబ్‌సైట్ కుట్రల్ని సెక్షన్ 123(3) పీపుల్స్ రిప్రెజెంటేషన్ యాక్ట్‌ను ఉల్లఘిస్తున్న విషయానికి సంబంధించి ఎన్నికల కమిషన్‌ను గురువారం కలిశామని అన్నారు వైఎస్సార్సీ తరుపున మేము వినతిపత్రం అందించాం చంద్రబాబు హయాంలో జరిగిన దొంగ ఓట్ల మాల్‌ప్రాక్టీస్‌పై అనేక

≫2

## భద్రతా వైఫల్యంపై దద్దరిల్లిన పార్లమెంటు

### 15 మంది సభ్యుల సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** సభా కార్యక్రమాలకు విఘాతం కలిగిస్తున్నారన్న అభియోగాలపై లోక్‌సభలో 14 మంది ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్‌చేసారు. భద్రతాలోపాలు తలెత్తిన మరుసటిరోజే విపక్ష ఎంపిలు సస్పెన్షన్‌కు గురికావడం గమనార్హం. 15 మంది ఎంపిల్లో తొమ్మిది మంది కాంగ్రెస్‌నుంచి ఇద్దరు సిపిఎం, ఒకరు సిపిఐ మరోఇద్దరు డిఎంకె పార్టీకి చెందినవారు. కాంగ్రెస్ ఎంపిలు మాణికం ఠాగూర్, ఎండి జావేద్, వికె శ్రీకందన్, బెన్ని మెహనన్, డిఎంకె ఎంపిలు కణిమోజి, ఎస్ఆర్ పార్తీబన్, సిపిఎం ఎంపిలు పిఆర్ నటరాజన్, ఎస్ వెంకటేశన్, సిపిఐ ఎంపి కె సుబ్బరాయన్ వంటి వారు మొత్తంసస్పెండ్ అయినవారిలో ఉన్నారు. అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఐదుగురు కాంగ్రెస్ ఎంపిలను సస్పెండ్ చేయాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారిలో టిఎన్‌పార్తిపన్, హిబి ఈడెన్, జోతిమణి, రమ్య హరిదాస్, డీన్ కురియకోస్‌లను సమావేశం ముగిసేంతవరకూ సస్పెండ్ చేయాలని ప్రతిపాదించారు. బి మెహతాబ్ చైర్మన్‌స్థానంలో ఉన్నారు. తదనంతరం లోక్‌సభ గురువారం 11గంటలకు వాయిదా వేసారు. ముందురోజు జరిగిన భద్రతా వైఫల్యంపై పార్లమెంటు ఉభయ సభల సమావేశాల్లో వాడివేడి విమర్శలు

≫2

# ఉమ్మడి ప్రకాశం వైఎస్సార్సీలో భగ్గుమన్న నిరసన జ్వాలలు

● మంత్రి సురేష్‌కు మద్దతుగా రాజీనామాల పర్వం ● అధిష్ఠానం పునరాలోచించాలని పార్టీ శ్రేణుల విజ్ఞప్తి ● అద్దంకిలో ఆత్మీయ సమ్మేళనం ● టిక్కెట్ నాదేనంటున్న బాచిన కృష్ణచైతన్య




ఎర్రగొండపాలెంలో రాజీనామా చేసిన వైఎస్సార్సీ నాయకులు

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ప్రకాశం అధికార వైఎస్సార్సీలో నిరసన జ్వాలలు భగ్గుమన్నాయి. అభ్యర్థుల మార్పు, టిక్కెట్ కేటాయించి ఇవ్వకపోవడం వంటి పరిణామాలతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు పార్టీ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపి అభ్యర్థిత్వం ఖరారు చేస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎనలేని కృషి చేస్తూ అన్ని రంగాల్లో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడంలో మంత్రి సురేష్ సఫలీకృతులయ్యారు. 2009 ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడిన యర్రగొండపాలెం నుంచి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తొలిసారిగా పోటీ చేస్తే విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికల్లో అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి సంతనూతలపాడులో పోటీ చేసి విజయం సాధించారు. అతి తక్కువ సమయంలోనే అక్కడికి వెళ్లిన మంత్రి సురేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని విజయం సాధించడంలో సఫలీకృతులయ్యారు.
అయితే 2014లో వై.పాలెంనుంచి పోటీచేసి విజయంసాధించిన డేవిడ్‌రాజు టిడిపిలో చేరడంతో తిరిగి నియోజకవర్గ సమన్వయకర్తగా సురేష్‌ను నియమించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన సురేష్ 2019 ఎన్నికల్లో మూడో సారి యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి హ్యాట్రిక్ సాధించారు. వైకాపా అధికారంలోకి రావడంతో జగన్‌క్యాబినెట్‌లో మంత్రి సురేష్ స్థానం పొందారు. అన్ని రంగాల్లో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. అయితే నాయకులు, కార్యకర్తలు మంత్రి పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న ఒక వైపు ప్రచారం, మరో వైపు ఐప్యాక్ నివేదికలు ఆధారంగా చూపి మంత్రి సురేష్‌ను కొండపి నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఖరారుచేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకో వడం జరిగింది. అయితే నియోజ

≫2

# టిక్కెట్లలో కొత్త విధానం ప్రజల అభిప్రాయం మేరకే కేటాయింపు

## 150 మంది అభ్యర్థులను మార్చినా వైఎస్సార్సీ గెలవదు: చంద్రబాబు



**అమరావతి, డిసెంబరు14, ప్రభాత వార్త ప్రతినిధి:** 2024లో జరిగే ఎన్నికలు 5కోట్ల మంది ప్రజలకు నియంత జగన్‌రెడ్డికి మధ్యజరుగుతున్న యుద్ధంఅని.. వీటిపైనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీలు, వ్యక్తులుకాదు... రాష్ట్రం గెలవా లనిఅన్నారు. జగన్‌కు ఓటమిభయం పట్టు కుందని, అందుకే అభ్యర్థుల మార్పు చేస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా డారు. వైఎస్సార్సీ 150 మంది అభ్యర్థులను మార్చినా గెలవదు అని అన్నారు. జగనన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇంత విఫలం అయిన సిఎం ఎవరూ లేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**రైతులను నిలువునా ముంచిన ప్రభుత్వం:**
మిచౌంగ్ తుఫాన్ రాష్ట్రాన్ని రైతాంగాన్ని కనీవినీ ఎరుగని విధంగా నష్టపరిచిందన్నారు. 15జిలాల్లో దాదాపు 22 లక్షల ఎకరాల్లో పంటనష్ట జరిగిందనితెలిపారు. తుఫాన్ వస్తుందని తెలిసీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించిందన్నారు. ముందే స్పందించి తగిన శ్రద్ధ తీసుకుని ఉంటే చాలా వరకు నష్టాన్ని నివారించే అవకాశముండేదని, తుఫాన్లు, ఇతర ప్రకృతి విపత్తుల్ని నిలువరించలేంగానీ, నష్టాన్ని నివారించానికి ముందు జాగ్రత్తలు తీసుకోవచ్చు న్నారు. కానీ ఈప్రభుత్వం ఆవిధంగా పనిచేయటంలో

≫2






గురువారం వైఎస్సార్ సుజల ధార మంచినీటి పథకాన్ని స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తున్న సిఎం జగన్

# దొంగ ఓట్లు చేర్పుతున్న బాబు

≫ అంశాల్ని కమిషన్‌తో సవివరంగా చర్చించారు. వన్ సిటిజన్ వన్ ఓట్ అనే మా పార్టీ సిద్ధాంతాన్ని తెలియపరిచాం ప్రధానంగా ఓటర్ల కులాల వివరాలు సేకరణ, పొలిటికల్ పార్టీ ప్రయార్టీపై టిడిపి చేస్తున్న డేటా సేకరణను ఆధారాలతో సహా సిఇసికి చెప్పాం వాటన్నింటిపై కమిషన్ అధికారులు పాజిటివ్‌గా స్పందించారు. మైపార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్‌తో మాల్ ప్రాక్టీస్ ఎన్నికల కమిషన్ డ్యాష్‌బోర్డ్‌లో ఉన్న డేటాను ఆధారంగా చేసుకుని తెలుగుదేశం పార్టీ రూపొందించిన మై పార్టీ డ్యాష్‌బోర్డ్ డాట్‌కామ్‌లో ఓటరు పేరు, ఊరు చిరునామా జెండర్ వయసు, కులంతోపాటు అతను సపోర్ట్ చేసే పొలిటికల్ పార్టీ, మొబైల్ నెంబర్ వంటి వివరాలున్నాయి. అంటే, రాజకీయ పార్టీల వారీగా ఓటర్లను వేరు చేయడమనేది చట్టవిరుద్ధ చర్యగా మేము ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చాం. టిడిపి సేకరించిన ఈ డేటా మొత్తాన్ని అమెరికాలోని న్యూయార్క్‌లో ఒక సర్వర్ పాయింట్ వద్ద స్టోర్ చేస్తున్నారు. ఇప్పుడు మైపార్టీ డ్యాష్‌బోర్డ్ డాట్ కామ్ ద్వారా టిడిపి చేపట్టిన చట్ట విరుద్ధమైన కార్యక్రమంపై చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల సంఘాన్ని కోరుతున్నాం. టీడీపీ మ్యానిఫెస్టో డాట్‌కామ్‌తో మరో కుట్ర ఓటరు అంగీకారంతో సంబంధంలేకుండా ఓట్లను ఉంచాలా తొలగించాలా అనే నయాదారం కోసం టిడిపి మరో వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసుకుంది. మైపార్టీ డ్యాష్‌బోర్డ్ డాట్‌కామ్ ద్వారా సేకరించిన డేటా మొత్తం న్యూయార్క్ సర్వర్‌లో దాస్తుంటే టిడిపి మ్యానిఫెస్టో డాట్‌కామ్ వెబ్‌సైట్ డేటా మొత్తాన్ని లండన్‌లోని మరో సర్వర్‌లో స్టోర్ చేస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల నుంచి చట్టవిరుద్ధంగా సమాచారాన్ని సేకరించడం ఆ పార్టీ మాల్‌ప్రాక్టీస్‌లో ఒక భాగమైతే 2024నుంచి రాబోయే ఇద్దెళ్లలో తెలుగుదేశం పార్టీ పథకాల ద్వారా ఓటరు ఎంత మేలు పొందుతారనేది లెక్కలేసి బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ అనే ప్రమాణపత్రంతో కూడిన కార్డుల్ని పంపిణీ చేస్తున్నారు.

**తెలంగాణలో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయినందున ...అక్కడున్న ఏపీ సెటిలర్స్ రేపటి ఆంధ్రా ఎన్నికల్లో పాల్గొనేందుకు టిడిపి ప్రయత్నంచేస్తుంది. అందులోభాగంగా ప్రత్యేకంగా తెలంగాణలో ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో ఓట్లర్ల చేర్పులు జరుగుతున్నాయు తెలుగుదేశం పార్టీ అనుకూల సామాజిక వర్గ ఓటర్లను తెలంగాణ జాబితాలో తొలగించకుండానే ఏపీవారికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. చట్టవ్యతిరేక చర్యలను పాల్పడే వ్యక్తుల్ని ప్రోత్సాహిస్తారు. తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అయిన కోనేరు సురేష్ అనే వ్యక్తి డూప్లికేటింగ్ డబుల్ ఎంట్రీస్ నాన్ లోకల్ కింద ఏపీలో మొత్తం 10లక్షల ఓట్లు ఉన్నట్లు వాటిపై ఎంక్వైరీ చేయాలని గతంలో సిఇసికి ఫిర్యాదు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కమిషనర్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అక్కడి నుంచి జిల్లా కలెక్టర్‌కు ఆ ఫిర్యాదుపై ఎంక్వైరీలు చేయాలని ఆదేశాలిచ్చాయి. అయితే సదరు ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్లు చాలా సమయాన్ని వెచ్చించి పరిశీలిస్తే ఫిర్యాదులో నిజం లేదనితేలింది దీనినిబట్టి కోనేరు సురేష్ అనే వ్యక్తి ఎన్నికల సంఘం సమయాన్ని ఎంతగా వృధా చేశాడో అర్ధం చేసుకోవాలి దీనిపై వైఎస్సార్సీ తరపున మా తరుపున మా ఓట్లు ఒరిజినల్ బోగస్‌వా వెరిఫై చేయడని కోరగలరా? అని అడుగుతున్నాము.

# 'ఉద్దానం'కు శాశ్వత పరిష్కారం

≫ సెంటర్‌లో వచ్చే ఫిబ్రవరి నాటికి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కూడా జరిగి దేశానికే తలమానికంగా నిలవాలని జగన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రీసెర్చ్ సెంటర్‌లో అన్ని విభాగాలతో పాటు డయాలసిస్ సెంటర్లు, ఆపరేషన్ థియేటర్లు మెరుగైన ప్రమాణాలతో ఏర్పాటు చేశామని, ఇక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఆస్పత్రిలో375 మంది ప్రత్యేక వైద్య నిపుణులు, ఇతర సిబ్బంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలందిస్తారన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధులను గుర్తించేందుకు ఏడు మండలాల్లో స్క్రీనింగ్ చేయిస్తామని, 37 రకాల మందులను స్థానికంగా ఉన్న అన్ని పీహెచ్‌సీలతో పాటు రీసెర్చ్ సెంటర్‌లో కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. కిడ్నీ పేషెంట్ల పెన్షన్ కోసం చంద్రబాబు హయాంలో 74 లక్షలు కేటాయిస్తే వైఎస్సార్సీ హయాంలో 12.54 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉద్దానం ప్రాంతంలో అసలీ సమస్య ఎందుకొచ్చిందీ అనే దానిపై వైఎస్సార్సీ ప్రభుత్వం కేంద్ర సంస్థ ఐసీఎంఆర్‌తో అధ్యయనం కూడా చేయించిందని తెలిపారు. ఏడు మండలాల్లోని 807 గ్రామాలకు సురక్షిత నీరు అందించే దిశగా వైఎస్సార్ సుజలధార ప్రారంభించామని పేర్కొన్నారు. టిడిపి హయాంలో ఈ సమస్యలను గుర్తించి ఎందుకు పరిష్కరించలేదో ఆలోచించాలని జగన్ ఈ సందర్భంగా సూచించారు. చంద్రబాబుకి పేదల ప్రాణాలంటే లెక్కలేదని విమర్శించారు. తన స్వంత నియోజకవర్గం కుప్పానికి కూడా నీళ్లివ్వలేదని ఎద్దేవా చేశారు. సొంతూరినే పట్టించుకోని చంద్రబాబుకి ఉత్తరాంధ్రా మీద ఎందుకు ప్రేమ ఉంటుందని, ఉద్దానం మీద మమకారం ఎందుకుంటుందని ప్రశ్నించారు. పొత్తులు, ఎత్తులు, చిత్తులు, కుయుక్తులు మాత్రమే చంద్రబాబు ఎన్నికల పాలసీ అని జగన్ ఆక్షేపించారు. పద్నాలుగేళ్లు సిఎంగా చేసిన చంద్రబాబు తన వల్ల ప్రజలకు ఈ మేలు జరిగిందీ అని చెప్పుకోవడానికి ఒక్కటైనా ఉందని నిలదీశారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తానని అంటుంటే ప్రతిపక్షంలో ఉంటూనే అడ్డుకుంటున్నారని, సీఎంగా తాను వచ్చి ఇక్కడే ఉంటానన్నా, అభివృద్ధి చేస్తానన్నా ఏడుస్తున్నారని విమర్శించారు. సిఎం ఏం చెయ్యాలి, రాజధాని ఎక్కడుండాలి అనేదాన్ని పక్క రాష్ట్రం నాన్ లోకల్స్ నిర్ణయిస్తారా అని ప్రశ్నించారు. ఈ ఏడుపులన్నింటినీ మరో మూడు నెలలు భరించాలని, ఎన్నికలనే ఆయుధంతో ఈ క్యాన్సర్ గెడ్డను శాశ్వతంగా తొలగించాలని జగన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పెత్తందార్లుగా మారి రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్న నాన్ లోకల్ పొలిటీషియన్లను ఎన్నికల తర్వాత శాశ్వతంగా తరిమికొట్టాలని సూచించారు. తెలంగాణాలో చెల్లెలు బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా ప్యాకేజీ స్టార్ రాలేదని జగన్ అపహాస్యం చేశారు. పవన్ కళ్యాణ్‌ని ఒక ప్యాకేజీ స్టార్ గాను, మ్యారేజీ స్టార్ గాను అభివర్ణించారు. శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్, మంత్రులు విడదల రజని, బూడి ముత్యాల నాయుడు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీలు నర్తు రామారావు, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దద్దరిల్లిన పార్లమెంటు

≫ తలెత్తాయి. సందర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకి గ్యాస్ క్యాన్‌లను విసిరి గందరగోళం సృష్టించారు. ఆసమయంలో ప్రధాని పార్లమెంటులోలేరు. బిజెపి రెండురాష్ట్రాల ముఖ్య మంత్రుల ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఈసంఘటనపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తంచేసాయి. బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా వైఖరిపై దర్యాప్తు జరిపించాలని, సందర్శకుల పాస్‌లను ఆయన కార్యాలయంనుంచే చొరబాటుదారులకు జారీ అయ్యాయని, సింహా కార్యాలయంనుంచి విజ్ఞప్తి వచ్చినందువల్లనే పాస్‌లు ఇచ్చారని ఆరోపించారు. పాతపార్లమెటు భవనంపై ఉగ్రదాడి జరిగిన 22 ఏళ్లు కావడం సరిగ్గా ఇదేరోజున పార్లమెంటుపై లష్కరే తాయిబా, జైషేముహ్మద్‌లు ఉగ్రదాడికి పూనుకోవడం జరిగాయి.ఆరోజు దాడిలో తొమ్మిది మంది చనిపోయారు. వారిలో ఎనిమిది మంది సెక్యూరిటీ సిబ్బందే ఉన్నారు. మళ్లీ తిరిగి అదేరోజు లోక్‌సభలోకి ఆగంతకులు ప్రవేశించడంకూడా పలు అనుమానాలకు తావిచ్చింది.

**రాజ్యసభ టిఎంసి ఎంపి డెరెక్ సస్పెన్షన్**

రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్‌ను శీతాకాల సమావేశాలుముగిసేంతవరకూ సస్పెండ్‌చేస్తున్నట్లు సభాపతి జగదీప్‌ధన్‌కడ్ ప్రకటించారు. సభాకార్యక్రమాలకు విఘాతం కలిగించారని, సభా సాంప్రదాయాలు ఉల్లంఘించినందుకుగాను ఆయన్ను సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. ఛైర్మన్ మార్గదర్శకాలు కూడా పాటించడంలేదని సభా నాయకుడు పియూష్‌గోయల్ ఆయన్ను సస్పెండ్‌చేయాలని ప్రతిపాదనను తెచ్చారు. మూజువాణి ఓటుతో ఆమోదించిన ఛైరనమన్ ఒబ్రెయిన్‌ను శీతకాలసమావేశాలు ముగిసేంతవరకూ ససెనపండ్‌చేస్తున్నట్లుప్రకటించారు. దీనితో పార్లమెంటు ఆవరణలో ఒబ్రెయిన్ ప్లకార్డు చేతబట్టి మౌన ప్రదర్శన చేసారు.



సంజయ్‌గాంధీ జయంతి సందర్భంగా గురువారం న్యూఢిల్లీలోని ఆయన స్మారకం వద్ద నివాళులర్పిస్తున్న మేనకాగాంధీ, వరుణ్ గాంధీ

# అభిప్రాయం మేరకే కేటాయింపు

≫ విఫలమైందన్నారు. గోదావరిలో వరద ముందే ప్రారంభమై, పోలవరం ప్రాజెక్టుకు ముందుగానే నీళ్లు వస్తాయని, పైన ఉండే ప్రాజెక్టులన్నీ నిండాక, కృష్ణానదికి చివరిగా నీళ్లు వస్తాయన్నారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో రాష్ట్రంపై తుఫాన్లప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఇవన్నీ గమనించే పట్టిసీమ పూర్తిచేశా మన్నారు. అలాంటి పట్టిసీమను ఈ సిఎం నాలుగేళ్లపాటు నిరుపయోగంగా మార్చారన్నారు. నేను పూర్తిచేశాననే ఉద్దేశ్యంతోనే నాలుగేళ్లు దాన్ని ఆపరేట్ చేయలేదన్నారు. విధిలేని పరిస్థితుల్లో ప్రజలు తంతారనే ఈ ఏడాది పట్టిసీమను ఆపరేట్ చేశారని తెలిపారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందన్నారు. ఈ ప్రభుత్వం ఇరిగేషన్‌పై శీతకన్ను వేసిందన్నారు. తుఫాన్ కారణంగా 15 జిల్లాల్లో దాదాపు 22 లక్షల ఎకరాల్లో పంటలు మునిగిపోయాయన్నారు. మొత్తం రూ.3,711 కోట్ల నష్టం జరిగిందని నివేదకలు ఇస్తున్నారని, దాంట్లో రూ2,641 కోట్లు ఆర్అండ్‌బి రోడ్లకు, రూ.703 కోట్ల పంటనష్ట జరిగిందని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ సిఎంకు కరువు, తుఫాన్లు వస్తే ఏం చేయాలో తెలియదని అన్నారు. రైతులకు పంటల బీమా అనేది చాలా ముఖ్యమని,కానీ ఈ ప్రభుత్వం నాలుగేళ్లుగా పంటలబీమా సొమ్ముకట్టలేదన్నారు. ఎపిలోజరిగిన నష్టాన్ని గుర్తించి జాతీయవిపత్తుగా పరిగణించి ఆదుకోవాలని పార్లమెంట్‌లో మా పార్టీ ఎంపిలు కోరారని, 22 మంది వైఎస్సార్సీ ఎంపిలు ఏం పైరవీలు చేసుకుంటున్నారో వాళ్లకే తెలియదన్నారు. రైతులు వీటన్నింటినీ గుర్తించాలన్నారు. ఈ సిఎంకు ఓటమి భయంపట్టుకుందని, మొన్నటివరకు 175కు 175 స్థానాలు గెలుస్తామన్నారని, ఇపుడు ఏకంగా ఒకేసారి 11మందిని మార్చారన్నారు. రాజకీయ నాయకుల్ని ట్రాన్స్‌ఫర్ చేయటం ఇక్కడే చూస్తున్నామ న్నారు. నాలుగున్నరేళ్లుగా వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు ఆంబోతుల్లా వ్యవహరించారని, ఏం అనుకుంటే అది చేశారన్నారు. ఇపుడు ప్రజలు తిరగబడతారని వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారన్నారు.. బిసిలు, దళితుల్లే ఎక్కువగా ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. 11 మందిలో 5గురు దళితులు, ముగ్గరు బిసిలే అన్నారు. అయిదుగురు దళితుల్లో ముగ్గరు మంత్రులే అని అన్నారు. 150 మందిని మార్చిన ఆయనగెలవడని అన్నారు. ప్రజలను అన్నీ గమనించాలని కోరుతున్నానని అన్నారు.

**అందరి అభిప్రాయాలు తీసుకునే అభ్యర్థుల ఎంపిక:**

రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రజలందరి అభిప్రాయాలు తీసుకుంటామని, సరైన అభ్యర్థుల్ని ఎంపిక చేస్తానని చంద్రబాబు తెలిపారు. అఖరికి కుప్పంలో కూడ ప్రజాభిప్రాయ సేకరణ చేస్తానన్నారు. అయితే అధికారపార్టీవాళ్ల ఎంపిక అంతా తాడేపల్లి ప్యాలెస్‌లోనే జరుగుతుందన్నారు. మా ఎంపిక అంతా ప్రజా మోదంతో జరుగుతుందని అన్నారు.

నూతన విధానంతో నాకు తప్ప, ఎవరికీ తెలియకుండా అభ్యర్థుల చరిత్రను తెలుసుకుని ఎంపిక చేస్తానన్నారు. ఈసారి వేరే ప్రభుత్వం రాకపోతే తాము రాష్ట్రాన్ని వదిలేస్తాని చాలామంది బహిరంగంగానే చెబుతున్నారని అన్నారు. ప్రజాబలాన్ని సమకూర్చాలిసన బాధ్యత ఈరాష్ట్రంలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవటంకోసం ప్రజలుకూడా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:14/12/23

| DAY - SINGAM SERIES Dr No:217 | DAY - KUIL SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.100000/- 127243 | 1st Prize Rs.100000/- 331826 |
| 2nd Prize Rs.7000/- 06056 | 2nd Prize Rs.7000/- 91752 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10019 42792 64191 64626 65173 | 03151 12149 28309 30119 61114 |
| 71661 82624 87419 89709 99723 | 65380 77429 80952 83183 87267 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0238 0639 0689 2744 3124 4068 7573 | 2744 3574 4120 6042 6989 7395 8056 |
| 7726 8659 9502 | 8100 8581 8780 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2427 2500 3554 4746 4899 7807 8471 | 0716 1818 3253 3643 3676 4522 4808 |
| 8510 8749 9773 | 7705 8318 9446 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1523 3659 4689 5958 7666 9360 | 0162 1486 2965 3991 4974 6159 8062 |
| 0102 1726 3757 4714 5968 7832 9453 | 0205 1498 3083 4104 5189 6405 8334 |
| 0223 2078 3867 4822 6049 7942 9488 | 0279 1507 3186 4206 5206 6451 8475 |
| 0330 2105 3926 4852 6278 7979 9614 | 0377 1647 3281 4210 5230 6509 8770 |
| 0428 2196 4082 4859 6467 8038 9759 | 0451 1796 3401 4322 5344 6663 8917 |
| 0569 2337 4100 4891 6497 8419 9844 | 0548 1821 3454 4373 5440 6689 8929 |
| 0790 2477 4194 4897 6574 8525 9852 | 0647 1917 3478 4419 5601 6752 9217 |
| 0945 2669 4289 5104 6592 8567 9867 | 0678 1958 3484 4455 5669 6806 9395 |
| 0998 2711 4334 5294 6987 8661 9923 | 0729 1960 3635 4502 5774 6924 9518 |
| 1251 3023 4345 5476 7020 8903 9927 | 0922 2093 3660 4584 5824 7565 9569 |
| 1281 3249 4346 5480 7112 9017 | 1054 2255 3670 4620 5852 7569 |
| 1283 3282 4363 5709 7499 9027 | 1232 2472 3681 4732 5894 7719 |
| 1290 3301 4379 5736 7535 9034 | 1316 2776 3691 4760 6065 7799 |
| 1338 3326 4486 5823 7542 9035 | 1336 2792 3710 4805 6118 8010 |
| 1366 3578 4629 5941 7652 9139 | 1445 2933 3869 4964 6153 8041 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:14/12/23

| DAY - ROSA SERIES Dr No:217 | DAY - DEAR SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.100000/- 984699 | 1st Prize Rs.100000/- 265994 |
| 2nd Prize Rs.7000/- 24362 | 2nd Prize Rs.7000/- 76307 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05637 09589 26563 27670 29193 | 07318 11025 18456 48877 51193 |
| 35052 52910 87636 94043 94580 | 52357 57277 59614 80091 89283 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0857 2108 2222 4912 5695 6341 6746 | 1078 1439 1737 4279 4918 7198 8138 |
| 8270 9108 9812 | 8731 9297 9534 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1383 3202 5507 6753 6866 7235 8425 | 0390 0888 1496 2355 3457 5475 5529 |
| 8695 9090 9438 | 6762 7288 9386 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 1200 3193 4607 6057 7635 9234 | 0053 1977 2907 4380 6330 7193 8737 |
| 0087 1791 3308 4665 6155 7755 9325 | 0068 2027 2967 4456 6385 7307 8933 |
| 0160 2118 3403 4746 6226 7838 9386 | 0188 2159 3000 4771 6449 7696 8993 |
| 0232 2148 3429 4793 6435 8101 9444 | 0272 2309 3108 5196 6484 7740 9142 |
| 0281 2197 3634 4830 6452 8323 9468 | 0411 2406 3260 5326 6509 7742 9150 |
| 0349 2247 3699 4902 6509 8357 9590 | 0461 2439 3270 5344 6523 7915 9235 |
| 0398 2282 3715 4993 6636 8464 9593 | 0515 2456 3367 5381 6525 7982 9441 |
| 0446 2412 3724 5344 6776 8556 9848 | 0776 2457 3417 5445 6530 8038 9606 |
| 0470 2643 3838 5423 6794 8918 9852 | 0872 2538 3456 5669 6606 8074 9624 |
| 0480 2653 3842 5468 6795 8956 9865 | 1269 2582 3466 5784 6647 8298 9931 |
| 0573 2725 3936 5596 6816 8960 | 1449 2586 3894 5801 6674 8388 |
| 0632 2749 3950 5611 6871 9060 | 1481 2689 3895 5805 6864 8443 |
| 0726 2831 3973 5734 6963 9077 | 1550 2773 3980 5887 6881 8497 |
| 0807 2986 4204 5800 7096 9115 | 1564 2858 4097 6210 6933 8554 |
| 0956 3056 4463 5803 7455 9206 | 1644 2886 4300 6266 7106 8639 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:14/12/23

| DAY - THANGAM SERIES Dr No:217 | DAY - VAIRAM SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.100000/- 457153 | 1st Prize Rs.50000/- 742159 |
| 2nd Prize Rs.7000/- 70614 | 2nd Prize Rs.7000/- 24339 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03296 08347 12556 15374 24229 | 07718 18993 30550 36480 65121 |
| 49357 59648 72012 72565 87560 | 69750 73555 81503 81946 83323 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0174 1502 2002 6731 7484 7547 8127 | 0136 0196 0336 3031 3976 4710 5166 |
| 8167 8376 8436 | 6653 7406 9577 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1006 1521 2479 3506 3827 5080 6866 | 1220 1487 1726 3883 4366 5306 5730 |
| 7241 8905 9436 | 8342 8345 9643 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1471 3349 4731 6061 6996 8205 | 0132 1214 2079 3734 5458 6700 7861 |
| 0472 1725 3361 4849 6178 7154 8248 | 0195 1306 2094 3933 5556 6738 7890 |
| 0514 1867 3461 5141 6260 7215 8396 | 0450 1314 2368 3954 5691 6814 8721 |
| 0516 1868 3645 5280 6388 7229 8697 | 0496 1357 2665 4075 5708 6821 9040 |
| 0538 1903 3695 5311 6403 7288 8931 | 0521 1362 2737 4440 5813 6907 9068 |
| 0720 2016 3748 5385 6457 7493 9220 | 0737 1394 2798 4492 5859 7017 9106 |
| 0730 2216 3857 5413 6497 7518 9540 | 0803 1545 3265 4579 5940 7141 9167 |
| 0737 2297 3885 5418 6567 7556 9686 | 0871 1573 3283 4756 6083 7186 9751 |
| 0794 2428 4048 5448 6772 7604 9872 | 0910 1737 3298 4935 6119 7211 9888 |
| 1056 2516 4283 5516 6841 7610 9896 | 1001 1744 3386 4940 6244 7401 9990 |
| 1061 2520 4284 5767 6863 7704 | 1019 1803 3458 5032 6361 7574 |
| 1093 2711 4428 5869 6900 7865 | 1036 1843 3522 5138 6455 7583 |
| 1209 2835 4461 5877 6906 7891 | 1118 1917 3721 5197 6510 7592 |
| 1384 3099 4515 5949 6977 8122 | 1173 1980 3729 5259 6599 7722 |
| 1455 3178 4617 6050 6987 8136 | 1177 2060 3733 5419 6609 7788 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:14/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:217 | DAY - MANI SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.50000/- 598225 | 1st Prize Rs.50000/- 697249 |
| 2nd Prize Rs.7000/- 15646 | 2nd Prize Rs.7000/- 78933 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 42850 58124 64568 71901 72855 | 05145 15663 24591 31324 35374 |
| 77237 86475 94669 95153 97137 | 41596 45495 57500 67435 70866 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1024 1118 1217 2006 2780 3325 4816 | 0074 0311 2966 3559 5815 6055 7031 |
| 8932 9146 9440 | 9063 9307 9546 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1207 1505 2831 4445 6005 6829 7175 | 0055 0681 2462 2508 4411 4592 6434 |
| 8876 9064 9358 | 6883 7531 9599 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0068 1447 3783 4486 6494 8056 8809 | 0047 2034 3399 5549 6495 7684 9031 |
| 0091 1611 3870 4626 6516 8154 8867 | 0177 2229 3627 5689 6553 7718 9112 |
| 0232 1976 3906 4766 6522 8197 8905 | 0253 2251 3749 5834 6608 7750 9118 |
| 0317 2044 4018 5189 6689 8210 9025 | 0440 2356 3917 5862 6681 7973 9211 |
| 0499 2252 4107 5204 6714 8277 9057 | 0446 2397 4347 5893 6702 8036 9268 |
| 0567 2294 4185 5299 7034 8297 9560 | 0549 2464 4511 5902 6759 8056 9373 |
| 0595 2306 4199 5316 7166 8345 9661 | 0619 2605 4532 5965 6806 8115 9382 |
| 0634 2433 4202 5577 7363 8366 9664 | 0668 2819 4677 5995 6916 8139 9486 |
| 0636 2551 4204 5780 7425 8380 9695 | 0744 2938 4682 6025 7180 8361 9758 |
| 0752 2673 4256 5806 7511 8415 9777 | 0782 2973 4736 6029 7324 8507 9848 |
| 0788 2786 4260 5807 7656 8428 | 0895 3058 4753 6073 7399 8526 |
| 0953 2832 4284 6015 7674 8479 | 1021 3177 4897 6229 7408 8670 |
| 0981 2973 4293 6049 7857 8513 | 1516 3185 4981 6257 7409 8703 |
| 1021 3006 4369 6339 7950 8567 | 1771 3325 5005 6259 7535 8720 |
| 1360 3489 4475 6351 8014 8600 | 1810 3389 5167 6261 7538 8789 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:14/12/23

| DAY - KUMARAN SERIES Dr No:217 | DAY - VISHNU SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.50000/- 877865 | 1st Prize Rs.50000/- 168987 |
| 2nd Prize Rs.7000/- 74204 | 2nd Prize Rs.7000/- 53953 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12573 16194 16293 22499 33648 | 04228 15157 15181 39484 42062 |
| 41083 49500 76287 79169 85300 | 55565 62293 78568 82284 83883 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0031 1118 2560 4415 4637 6037 6229 | 1568 2808 4615 4851 5152 5596 6605 |
| 8418 9227 9535 | 7759 9637 9839 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0629 1296 1710 2052 3001 3393 6418 | 0209 1609 2014 2822 2897 3965 4411 |
| 7923 8345 9705 | 4662 9231 9802 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0149 1201 3241 4708 6144 7971 9101 | 0269 1306 2433 4853 5842 7403 9146 |
| 0203 1275 3281 4741 6250 8000 9153 | 0310 1335 2626 4855 6206 7544 9311 |
| 0232 1315 3395 4844 6347 8216 9283 | 0448 1407 2640 4879 6225 7570 9321 |
| 0273 1527 3437 4860 6365 8248 9446 | 0527 1427 2641 4886 6237 7589 9403 |
| 0571 1671 3456 4938 6429 8377 9738 | 0533 1449 2645 4935 6238 7855 9523 |
| 0621 1780 3630 5171 6568 8408 9741 | 0644 1629 2874 4946 6276 7858 9636 |
| 0645 1921 3928 5254 6600 8415 9759 | 0673 1828 3209 5135 6277 8177 9831 |
| 0683 2070 4028 5257 6818 8416 9800 | 0692 1833 3324 5246 6284 8243 9845 |
| 0737 2158 4106 5350 6994 8434 9908 | 0702 1872 3465 5459 6485 8500 9889 |
| 0746 2521 4107 5545 7047 8469 9942 | 0795 1934 3565 5481 6628 8509 9902 |
| 0769 2608 4217 5568 7059 8596 | 0833 1936 4011 5486 6640 8589 |
| 0811 2675 4337 5615 7188 8841 | 0912 2023 4209 5617 6847 8771 |
| 0817 2688 4376 5678 7257 8856 | 1071 2041 4500 5690 6931 8839 |
| 0925 2791 4581 5681 7760 8885 | 1153 2135 4704 5818 6933 8952 |
| 1062 2940 4674 5875 7900 9085 | 1180 2187 4720 5827 7357 8960 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:14/12/23

| SWARNALAXMI SERIES Dr No:217 | DAY - LION SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.50000/- 843146 | 1st Prize Rs.50000/- 929932 |
| 2nd Prize Rs.7000/- 65491 | 2nd Prize Rs.7000/- 75609 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19489 21533 32207 32832 43979 | 18433 29393 31529 42477 53233 |
| 54810 76231 76634 87109 98492 | 64722 75921 86303 86757 97621 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1398 2402 2904 5209 6101 6144 6845 | 2092 2559 2819 3052 4625 4975 6276 |
| 7797 8432 9316 | 6752 8931 9546 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0364 0955 1219 1222 1441 3344 3739 | 0435 0790 1213 1749 2577 3975 4996 |
| 4407 4532 9262 | 7361 7493 8350 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1664 3296 4421 6216 7432 8876 | 0292 1589 3418 5243 6799 7997 9164 |
| 0305 1699 3330 4551 6358 7462 8972 | 0586 1824 3478 5345 6933 8040 9176 |
| 0625 1821 3480 5109 6476 7657 9023 | 0761 2058 3678 5482 7023 8079 9303 |
| 0719 1870 3490 5156 6532 7699 9034 | 0786 2164 3703 5772 7210 8170 9569 |
| 1088 1894 3540 5241 6576 7789 9261 | 0906 2415 3788 5784 7391 8212 9618 |
| 1142 2016 3541 5354 6635 7968 9280 | 0967 2535 3987 5850 7420 8332 9640 |
| 1148 2203 3555 5413 6660 8251 9556 | 1114 2643 4005 5858 7438 8376 9783 |
| 1199 2209 3673 5439 6707 8252 9618 | 1162 2699 4009 6108 7618 8387 9868 |
| 1293 2291 3680 5476 6715 8309 9715 | 1176 2848 4177 6251 7728 8389 9908 |
| 1302 2371 3706 5485 6852 8610 9985 | 1214 2862 4197 6330 7746 8452 9926 |
| 1445 2507 3727 5680 6932 8632 | 1409 2900 4237 6332 7747 8588 |
| 1527 2642 3865 6045 7325 8694 | 1507 2947 4252 6501 7790 8602 |
| 1554 3096 4128 6048 7334 8747 | 1539 3054 4608 6601 7794 8932 |
| 1585 3104 4198 6139 7338 8754 | 1546 3105 5049 6685 7804 8982 |
| 1614 3285 4368 6171 7423 8799 | 1569 3412 5171 6784 7979 9040 |

## ఐఆర్‌ఆర్ కేసు
## చంద్రబాబు బెయిలు పిటిషన్
# విచారణ 18కి వాయిదా

**విజయవాడ, డిసెంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్‌కేసులో విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సిఐడి పక్షాన అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు ఈరోజు పూర్తయ్యాయి చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు విన్పించారు. వాదనలు ఇంకా పూర్తికాకపోవడంతో ఆర్గుమెంట్స్ కొనసాగింపుకు విచారణను సోమవారాని హైకోర్టు వాయిదావేసింది మాజీ సిఎం చంద్రబాబు, ఆయన మంత్రి వర్గంలో పురపాలక శాఖా మంత్రిగా పనిచేసిన పి,నారాయణ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారని ఏపీ సిఐడి ఆరోపిస్తుంది.ఈ కేసులో చంద్రబాబు వ్యాపారవేత్త లింగమనేని రమేష్‌కు ప్రయోజనం కలిగించారని ఆరోపణ.

మాజీ మంత్రి నారాయణ తన బంధువుల పేరిట ఆస్తులు పొందారన్నది సీఐడీ అబియోగం.ఈ కేసులో చంద్రబాబు ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై నిన్న హైకోర్టు విచారణ జరిపింది. సీఐడీ తరపు న్యాయవాది ఈ కేసులో వాదనలు విన్పించేందుకు కొంత వ్యవధిని కోరారు.దాంతో న్యాయమూర్తి కేసు విచారణను నేటికి వాయిదా వేసారు. నేడు సిఐడి వాదనలను విన్పించింది.ఇంకా వాదనలు కొనసాగే అవకాశం ఉండటంతో హైకోర్టు విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

# 18 నుంచి టెన్త్ పరీక్షలు

≫ వస్తే మార్చి 1 నుంచి 15 వరకు వీటిని నిర్వహిస్తారు.ఇంటర్ ప్రాక్టీకల్స్ ఫిబ్రవరి 5 నుంచి 25 వరకు జరుగుతాయన్నారు. థియరీ పరీక్షలు వచ్చేసి మార్చి 1 నుంచి 15 వరకు జరుగుతాయన్నారు.ఈ ఏడాది 16 లక్షల మంది టెన్త్, ఇంటరీకకు పరీక్షలు రాస్తుంటే అందులో 10లక్షల మంది ఇంటర్ విద్యార్థులన్నారు.ఇంటర్ పరీక్షలు మొదటి ఏడాది,రెండవ ఏడాది పరీక్షలు అల్టర్‌నేట్ డేస్‌లో జరుగుతాయని తెలిపారు.ఫస్ట్ ఈయర్ ఇంటర్ పరీక్షలు గమనిస్తే సెకెండ్ ల్యాంగేజీ మార్చి1న. ఇంగీష్-1పేపర్ 4వ తేది, 6వ తేదిన గణితం -10పేపరు-1ఏ,బోటాని-1,సివిక్స్-1 పేపరు,9వతేదిన గణితం-1బి.జూవాలాజీ పేపర్-1. చరిత్ర పేపరు-1 పరీక్షలు జరుగుతాయి. 12వ తేదిన ఫిజిక్స్ పేపరు-1, ఎకనామిక్ పేపరు-1 పరీక్షలు నిర్వహించారు.14వ తేదిన కెమిస్ట్రీ పేపరు-1, కామర్స్ పేపరు-1, సోషియాలాజీ పేపరు-1,ఫైనార్ట్స్,మ్యూజిక్ పేపరు-1 పరీక్షలు జరుగుతాయి. 16వ తేదిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1,లాజిక్ పేపరు-1.బ్రిడ్జి కోర్సు గణితం పేపరు-1 పరీక్షలు,19వ తేదిన మెడరన్ ల్యాంగేజీ.జియొగ్రఫీ పేపరు-1 జరుగుంది.ఇంటర్ సెకండియర్‌లో మార్చి2న పార్ట్-11 సెకండ్ ల్యాంగేజీ పేపరు-2 పరీక్ష జరుగుతుంది.

మార్చి5న ఇంగ్లీష్ పేపర్-11 పరీక్ష 7వ తేది మార్చిన గణితం 11ఏ,బోటనీ పేపరు-11, సివిక్స్ పేపరు-11,మార్చి11న మ్యాథ్స్-11బి. జూవాలజీ-11,చరిత్ర పేపర్-11,మార్చి13వ తేదిన ఫిజిక్స్-11,ఎకానమిక్స్ పేపరు-11, మార్చి15వ తేదిన కెమిస్ట్రీ పేపరు-11, కామర్స్ పేపరు-11, సోషియాలాజీ-11,ఫైనార్ట్స్ 18వ తేదిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపరు-11, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్లు మార్చి 20వ తేదిన మోడరన్ లాంగ్వేజీ పేపరు-2,జీయోగ్రఫీ-11 పరీక్షలు జరుగుతాయి.

# భగ్గుమన్న నిరసన జ్వాలలు

≫ కవర్గ కార్యకర్తలు, నాయకులు అభిప్రాయం తీసుకోకుండా మంత్రి సురేష్‌ను మార్పు చేయడం పట్ల జీర్ణించుకోలేని నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామ చేశారు. నియోజకవర్గంలోని మండల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల నాయకులు తమ రాజీనామాల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. అధిష్టానం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని పునరాలోచించాల్సిందేనని పార్టీ శ్రేణులు అల్టిమేటం జారీ చేస్తున్నారు.

పార్టీ విధేయుడిగా, నమ్మకస్తుడిగా గుర్తింపు పొందిన సురేష్‌కు అన్యాయం చేస్తే చూస్తు ఊరుకోమని కార్యకర్తలు, నాయకులు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు నివేదికలు ఆధారంగా సురేష్ పట్ల తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించి యర్రగొండపాలెంలోనే పోటీ చేయిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో రాజీనామాలు చేసిన పలువురు నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. కాగా అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త బాచిన కృష్ణచైతన్య గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అద్దంకి అభ్యర్థిత్వం డాక్టర్ అనిమిరెడ్డికి ఖరారు చేస్తూ వైఎస్సార్సీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. కృష్ణచైతన్యతో పార్టీ అధిష్టానం చర్చించిన తరువాతనే అనిమిరెడ్డి నియామకం జరిగిందని, తీరా పార్టీ ప్రకటించిన తరువాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి టిక్కెట్ నాదేనంటూ కృష్ణచైతన్య స్పష్టం చేశారు. కుట్రలో భాగంగానే తనకు అన్యాయం జరిగిందంటూ కృష్ణచైతన్య చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

ఏదీ ఏమైనా ఉమ్మడి ప్రకాశం వైకాపాలో భగ్గుమన్న నిరసనలను అధిష్టానం చల్లార్చే ప్రయత్నం చేయకపోతే పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు యర్రగొండపాలెం, ఇటు అద్దంకిలో నెలకొన్న ఈ పరిణామాల పట్ల వైకాపా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 15-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
తదియ రా.10.30, పూర్వాషాఢ ఉ.8.10,
వ.మ.3.35-5.04, దు.ఉ.8.42-9.26,
2) మ.12.24-1.09
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ పలుకుబడి ప్రజాసంబంధాలు లాభిస్తాయి. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**వృషభం :** నూతన పెట్టుబడులకు నేడు మీకు తగిన సహాయం అందుతుంది. కీళ్ళ నొప్పులుబాధిస్తాయి.

**మిథునం :** వృత్తి పరంగా మీరు అనుసరించే రహస్య వ్యూహం విజయవంతమవు తుంది.

**కర్కాటకం :** విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలం.

**సింహం :** పారిశ్రామిక పెట్టుబడులపై దృష్టిని సారిస్తారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

**కన్య :** సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి తగు ప్రయత్నాలను సాగిస్తారు. అధికంగా శ్రమిస్తారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమ వత్తిడి కలిగి ఉంటారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**వృశ్చికం :** వ్యాపార విస్తరణ కార్యక్రమాలపై దృష్టిని సారిస్తారు. వాహన యోగ సూచన.

**ధనుస్సు :** జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించండి.

**మకరం :** స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. అహంభావ ధోరణిని కనబరుస్తారు.

**కుంభం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగే ప్రయత్నాలు మీ శత్రువర్గం చేయడం జరుగుతుంది.

**మీనం :** తొందరపాటు తనం వల్ల ఒక సందర్భంలో తాత్కాలికంగా ఇబ్బందిపడతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పార్లమెంట్‌కు రక్షణ కల్పించకలేకపోతే దేశ సరిహద్దుకు భద్రత ప్రశ్నార్థకమే?!

## భద్రతా వైఫల్యంతోనే పొగబాంబులతో చొరబాటు
## అంగన్‌వాడీల జీవితాలతో ఆటలాడొద్దు
## తిరుపతిలో పిసిసి మీడియాఛైర్మన్ తులసిరెడ్డి



**తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధానిలో ఉన్న పార్లమెంట్ భవనానికి ఐదంచల రక్షణ కల్పించాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం దేనికి నిదర్శమని, సమావేశాలు జరుగుతున్న సమయంలోనే పార్లమెంట్‌కు రక్షణ కల్పించలేని వాళ్ళు దేశ సరిహద్దు భద్రత ఏ మేరకు పర్యవేక్షణ ఉందనేది ప్రశ్నార్థకమని కాంగ్రెస్ పార్టీ పిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ ఎన్.తులసీరెడ్డి విమర్శించారు. ముందుగానే ఉగ్రవాదులు హెచ్చరికలు చేసినా డిసెంబర్ 13న బిజెపి ప్రభుత్వం నామమాత్రంగా భద్రత వ్యవస్థను ఏర్పాటుచేయడం దారుణ మన్నారు. పార్లమెంట్‌పై దాడి తీవ్ర భద్రత వైఫల్యమేనని ఆయన పేర్కొన్నారు. గురువారం ఉదయం తిరుపతికి వచ్చిన మాజీ రాజ్యసభ సభ్యుడు, పిసిసి మీడియా ఇన్‌ఛార్జి తులసీరెడ్డి మీడియాప్రతినిధులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ అత్యంత కీలకమని, ఆ భవనానికి రక్షణకల్పించలేని దౌర్భగ్యంలో బిజెపి ప్రభుత్వం ఉందని విరుచుకుపడ్డారు. తీవ్రవాదులు పొగబాంబులకు బదులు నిజమైన బాంబులు తీసుకువచ్చి ఉంటే గుర్తించలేని పరిస్థితి ఉండటం ఆందోళనకరమన్నారు. గతంలో 2001లో డిసెంబర్ 13న ఇలాంటి ఘటనే జరిగిందని, లక్సరే తొయిబా జైసే ఉగ్రవాదులు అప్పట్లో 9మంది చనిపోయారన్నారు. 301మంది భద్రత సిబ్బంది ఉండాలని, అయితే 176మందితోనే భద్రత విధులు నిర్వహించడంలో ఆంతర్యమే మిటన్నారు. డిసెంబర్ 13వతేదీ లేదా ఆ లోపే పార్లమెంట్‌పై దాడిచేస్తామని ఉగ్రవాది గురు బటవంత్‌సింగ్ వీడియో విడుదల చేసినా భద్రతలో వైఫ్యలమెందుకన్నారు. బిజెపి ఎంపి జారీచేసిన పాసుతోనే భద్రత వ్యవస్థను దాటుకుని లోపలకు ఎలా వచ్చారని,పొగబాంబులు ఎలా ఉపయోగించారనేది కూలంకుషంగా దర్యాప్తు చేపట్టాలన్నారు. ఉగ్రవాదులను గుర్తించిన కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వెల్లడించాలని తులసీరెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీలపట్ల నిరంకుశ ధోరణితో వ్యవహరి స్తోందని, వారి జీవితాలతో ఆడుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నేత తులసీరెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. కాంగ్రెస్‌నాయకులు నవీన్ కుమార్‌రెడ్డి, ప్రమీలమ్మ, సోమశేఖర్‌రెడ్డి, వెంకట నరసింహులు, దూది రమేష్, రామచంద్రారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొని అంగన్‌వాడీల సమస్య లపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని అన్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు,ఆయాలు పడుతున్న శ్రమకు వేతనాలు చెల్లించకుండా వాళ్ళకంట కన్నీరు పెట్టించడం రాష్ట్రప్రభుత్వానికి మంచిదికాదని హెచ్చరించారు. సిఎం జగన్ వ్యవహారం వినాశకాలే విపరీతబుద్ధి అనే రీతిలో మారిందని, తెలంగాణా రాష్ట్రంలో అహంకార పూరిత పాలనకు ప్రజలు ఏవిధంగా చరమగీతం పాడారో ఆంధ్రప్రదేశ్‌లోనూ అన్ని వర్గాల ప్రజలు మూడు నెలల్లో వైసిపిని సాగనంపుతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



ఇంధన పొదుపులో జాతీయ అవార్డు-2023ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరిస్తున్న ఏపి ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి విజయానంద్

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇంధన పొదుపులో జాతీయ అవార్డు-2023

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ ఇంధన పొదుపు అవార్డు-2023ను పొందింది. విద్యుత్తును పొదుపు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సేట్ ఎనర్జీ ఎఫిషియేన్సీ ఇండెక్స్(ఎస్ ఇఇ1) 2023ను అనుసరించి 8.25 పాయింట్స్‌ను సాధించింది.ఏపీ ప్రభుత్వం గత ఏడాదితో పోల్చితే గత ఏడాది 77.5శాతం పాం ఋంట్లు కన్నా 7శాతం పాయింట్లు సాధించింది.ఈ అద్భుతాన్ని సాధించిన ఏపీ స్టేట్ ఎనర్జీ కన్వర్వేషన్ మిషన్(ఏపీఎస్ఇసీఎం) తరపున రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.న్యూఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది.విద్యుత్తు వినిమయం,పొదుపు విషయంలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా అద్భుతాలు సాధించడం పట్ల రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఇంధనశాఖాధికారులకు అభినందనలు తెలిపారు.ఏపీ ఇంధనశాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బిఏపీపీ కుమారరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అవార్డు స్వీకరణ అనంతరం విజయానంద్‌రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, ఎనర్జీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో అవార్డును సాధించినట్లు తెలిపారు.

# స్కిల్ స్కాంపై సిబిఐ దర్యాప్తునకు అభ్యంతరం లేదు హైకోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం

## - హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్తా హైకోర్టులో కౌంటర్ దాఖలు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల మళ్ళింపు కుంభకోణం కేసును సీబీఐకి అప్పగిస్తామంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని హైకోర్టులో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ కేసులో సీఐడీ లోతయిన దర్యాప్తు చేస్తోందని,నిందితులపై ఆరోపణలకు సంబంధించి కచ్చితమైన ఆధారాలున్నాయని వివరించింది.స్కిల్ సా ౭మ్ కేసును సీబీఐతో పాటు మరే దర్యాప్తు సంస్థకు అప్పగించినా అభ్యంతరం లేదని హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్తా హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబుపై సీఐడీ నమోదు చేసిన కేసు సమగ్ర దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని పార్లమెంటు మాజీ సభ్యుడు ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో పిల్ దాఖలు చేసారు.దీనిపై విచారణ సందర్భంలో పిటిషనర్ తరపు న్యాయవాది కేజీ కృష్ణమూర్తి వాది వాదిస్తూ ఇంకా ప్రతివాదులందరికి నోటీసులు అందలేదన్నారు.స్కిల్ స్కామ్ కేసులో తాము కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ హైకోర్టుకు వివరించారు.ఈ క్రమంలో ఈ కేసులో విచారణ జరిపిన జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఎం.కిరణమ్మయితో ధర్మాసనం ప్రతివాదులందరికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ కేసును సీబిఐకి అప్పగించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తెల్చిచెప్పారు.

సీఐడీ తరపున వాదించిన ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిఈ కేసుకు సంబంధించిన పూర్తి నివేదికను సమర్పించడానికి అనుమతినివ్వాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు.ఈ క్రమంలో కేసు తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈ నెల 27కి వాయిదా వేసింది.

## 'గెలుపు మనదే' న్యూఇయర్ డైరీని ఆవిష్కరించిన చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి యువ నేత వల్లూరు కిరణ్ రూపొందించినో గెలుపు మనదే-2024' నూతన సంవత్సరం డైరీని టిడిపి అధినేత చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కార్యక్రమాల్లో వల్లూరు కిరణ్ చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతంకోసం కృషిచేస్తున్నారని అభినందించారు. రచయిత కిరణ్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, అందుకుగానూ తాను రూపొందించిన డైరీకి 'గెలుపు మనదే' అని పేరుపెట్టినట్టు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యులు టిడి జనార్దన్, వర్ల రామయ్య, దారపనేని నరేంద్ర, పాతర్ల రమేష్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బందిని పట్టించుకోని సిఎం నాణ్యమైన ఆహారం అందించలేని స్థితిలో సర్కారు

## - ప్రభుత్వాన్ని గద్దెదింపటానికి మహాశక్తుల్లా మారబోతున్న రాష్ట్ర మహిళలు
## టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్‌వాడీల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారని, కానీ ఏనాడూ జగన్‌రెడ్డి వారి ఆవేదనను పట్టించుకోలేదని టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెకు టిడిపి అంగన్‌వాడీ, ట్రైడ్‌యూనియన్ విభాగాలు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్టు ఆమె గుర్తుచేశారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించి, వారికిచ్చిన హామీలు నెరవేర్చుకుంటే జగన్‌రెడ్డి మహిళాగ్రహాన్ని తప్పక చవిచూస్తారన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణలో కంటే మిన్నగా అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు పెంచుతానని, రిటైర్‌మెంట్ ప్రయోజనాలతో పాటు ఇతర బెనిఫిట్స్ అన్నీ అందిస్తానని జగన్‌రెడ్డి బూటకపు హామీలిచ్చారన్నారు. కానీ , ఈనాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డిగానీ, సంబంధితశాఖ మంత్రిగానీ



ఒక్కరోజు కూడ అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడింది లేదన్నారు. ఈ ప్రభుత్వం, సిఎం తీవ్ర అన్యాయం చేశారంటూ ఆగ్రహంతో అంగన్‌వాడీ సిబ్బంది నేడు రోడ్డెక్కారన్నారు. ప్రజల సొమ్ము తింటూ అంగన్‌వాడీ సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా ఎమ్మెల్యే అప్పలనాయుడు తక్షణమే బహిరంగ క్షమాణపలు చెప్పాలన్నారు. లేకుంటే ఆయన ఇంటిని ముట్టడించి తగిన విధంగా బుద్ధిచెబుతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షా 20వేలమంది అంగన్‌వాడీ సిబ్బంది 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడితే, ఈ ప్రభుత్వం మంత్రులు, వైకాపా ఎమెనమల్యేలు పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించకుండా వారి సమస్యలపై దృష్టిసారించకుండా రోడ్లెక్కారని నోరు పారేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బొబ్బిలి వైకాపా ఎమ్మెల్యే చినఅప్పలనాయుడు అంగన్‌వాడీ సిబ్బందిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజానికి మాయని మచ్చ అన్నారు. ఆయన లాంటి వైకాపా ప్రజాప్రతినిధులు, మంత్రులందరికీ అంగన్‌వాడీ సిబ్బంది తగిన బుద్ధి చెప్పితీరుతారన్నారు. అప్పలనాయుడు తక్షణమే అంగన్‌వాడీ సిబ్బందికి క్షమాపణ చెప్పకుంటే ఆయన ఇంటిని ముట్టడించి ఆయనకు అంగన్‌వాడీ విభాగం సత్తా ఏంటో చూపిస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల జీతాలను చంద్రబాబు రూ.4,200 నుంచి రూ.10వేలక , రూ.2,950 నుంచి రూ.6వేలకు పెంచితే, తానేదో వారిని ఉద్ధరించినట్టు సిఎం సొంత మీడియాలో జగన్‌రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. సిఎం తాడేపల్లి నుంచి బయటకు వచ్చి, అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన ఎంతో తెలుసుకుంటే వారి కష్టాలు తెలుస్తాయన్నారు.



## ఉద్దానం కిడ్నీ బాధితుల్ని ఆదుకుంది టిడిపినే


### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్దానం కిడ్నీ బాధితులను అన్నివిధాలా ఆదుకుంది తెలుగుదేశం పార్టీనే అని, ఏడాదిలో పూర్తికావాల్సిన ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ 4సంవత్సరాల 7 నెలలైనా, పనులన్నీ పూర్తికాకుండానే ఎన్నికల కోసమే జగన్‌రెడ్డి ఇపుడు ప్రారంభోత్సవ నాటకం ఆడారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు..రూ.1,900 కోట్ల వ్యయంతో ఉద్దానంలో సురక్షిత మంచినీటి పనులకు శ్రీకారం చుట్టింది చంద్రబాబు ప్రభుత్వమే అని పేర్కొన్నారు.ఉద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు ప్రభుత్వం భూమి కేటాయించటంతోపాటు అన్ని అనుమతులతో 2019 ఫిబ్రవరి 12న జివో నెం111ను జారీ చేసి పనుల కూడ మొదలు పెట్టిందన్నారు. ఏడాదిలో పూర్తికావాల్సిన ప్రాజెక్టు 4సంవత్సరాల 7 నెలలు దాటినా అన్ని పనులు పూర్తికాకుండానే ఎన్నికల స్టంట్ కోసం ప్రారంభోత్సవం చేశారని దుయ్యబట్టారు.. అంతా తానే పూర్తిచేసినట్టు అసత్యాలు చెబుతున్నారన్నారు. ఇచ్ఛాపురం, కవిటి, పలాస, టెకసలి, పాలకొండ, శ్రీకాకుళంలో టిడిపి హయాంలో ఆరు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే వాటిని నిర్వీర్యం చేసిన చరిత్ర జగన్‌రెడ్డిది అన్నారు. సురక్షితమైన మంచినీరు ఇచ్చేందుకు టిడిపి హయాంలో 175 ప్లాంట్లను ఏర్పాటు చేస్తే, వాటిని నిర్వీర్యం చేశారన్నారు.

# మాలధారణం.. నియమాల తోరణం!

## - పెరుగుతున్న అయ్యప్ప భక్తుల సంఖ్య

**తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కలియుగ ప్రత్యక్షదైవంగా హరిహరపుత్రుడు అయ్యప్ప వెలుగొందుతున్నాడు. ఏకభుక్తం, భూశయనం, కామక్రోధాలను వదిలి కఠిన బ్రహ్మచర్యతో 41రోజుల మండలదీక్ష చేస్తే ఆమణికంఠుని అనుగ్రహం కలుగుతుందని భక్తులనమ్మకం. ప్రతి ఏడాది కార్తీక మాసం ఆరంభంలో భక్తులు మాలధరించి కఠిన నియమాల మండలద ఈక్ష చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. 41రోజులు పాటు దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకుని శబరిగిరిపై వెలసిన అయ్యప్పస్వామి దర్శనానికి శరణుఘోష చేస్తూ వెళ్లే భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. పవిత్ర శైవక్షేత్రంగా విరాజిల్లు తోన్న శ్రీకాళహస్తిలో కూడా శరణుఘోషలు మిన్నంటుతున్నాయి. శ్రీకాళహస్తి పట్టణం అయ్యప్ప భక్తులతో నిండిపోయింది. ప్రతి ఏటా అయ్యప్ప మాలవేసే భక్తుల సంఖ్య పెరిగిపోతోంది. ప్రతి ఏటా పట్టణంలోని ప్రధానదేవాలయంగా ఉన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్పస్వామి మాలధరించిన భక్తులు ఇక్కడ నుంచే భక్తి శ్రద్దలతో ఇరుముడిని కట్టుకుని స్వామివారి దర్శనానికి బయలుదేరుతారు. అయితే ఈఏడాది ఆలయంలో వరదరాజస్వామి ఆలయ పునఃనిర్మాణం దృష్ట్యా గణపతి ఆలయాలు, శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వెలసిన గణపతి ఆలయాల వద్ద భక్తి శ్రద్దలతో ఇరుముడికి కట్టుకుని బయలుదేరుతున్నారు. అంతేకాకుండా శ్రీకాళహస్తి ఆలయంలో 17మెట్లతో అయ్యప్పస్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ప్రతిష్టించారు. ఇక ప్రతిరోజు శివయ్యదర్శనానికి వందలాదిమంది




అయ్యప్పభక్తులు శివయ్యను ముందుగా దర్శించుకుని శబరియాత్రకు బయలు దేరడం ఆనవాయితీ. ఈఏడాది ఎటులేదన్నా సుమారు 15వేల మందికి పైగా అయ్యప్ప మాలధారణ చేసినట్లు అంచనా. అయ్యప్ప భక్తులకు ఉదయసంధ్యవేళ స్నానాలను ఆచరిం చడానికి జయరామారావువీధిలో ఉన్న వైష్ణవ కోనేరుకు వెళ్తుంటారు. సాయంత్రం సంధ్య సమ యంలో కోనేరు భక్తులతో కిక్కిరిసి ఉంటుంది. కేరళ రాష్ట్రంలోని శబరిగిరిపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయాన్ని తెరుస్తారు. ఆమేరకు తెరచి పడికట ్ల(మెట్ల) పూజను అత్యంత వేడుకగా నిర్వహిస్తారు. హరిహర పుత్రుడు అయ్యప్పకు ప్రియమైన నెయ్యాభిషేకంతో పాటు భక్తాదులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. పడికట్ల పూజతో ప్రారంభమైన మండల పూజ డిసెంబర్ 27వతేదీ వరకు జరుగుతుంది. ఇదే రోజు రాత్రి ఆలయాని ్న మూసివేస్తారు. మళ్లీ 31వ తేదీన ఆలయాన్ని తెరుస్తారు. జనవరి 15వతేదీన సాయంత్రం మకరజ్యోతి దర్శనం అనంతరం 20వతేదీన వరకు ఆలయాన్ని తెరిచే ఉంటారు. ఆతర్వాత మళ్లీ ఆలయాన్ని మూసివేస్తారు. గతంలో కార్తీక మాసంలో ప్రతి ఏడాది నవంబర్ 16వతేదీ మాత్రమే ఆలయాన్ని తెరచేవారు. కానీ ఇటీవల కాలం నుంచి భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలలో ఐదు రోజులు పాటు ఆలయాన్ని తెరుస్తున్నారు.

**పెద్దపాదం మార్గంలో జ్యోతి దర్శనానికి:-**

మకరజ్యోతి దర్శనానికి వెళ్లే భక్తులు పెద్దపాదం మార్గం ద్వారా శబరిగిరికి చేరుకుంటారు. ఏరుమేలి నుంచి కారడవిలో 45కిలోమీటరు దూరం నడిచాక శబరిగిరి చేరుకుంటారు. గతంలో ప్రతి ఒక్కరు ఈమార్గం ద్వారా పంపానదికి చేరుకుని సన్నిధానికి వెళ్లేవారు. పంపానది వరకు రోడ్డు మార్గం వేయడంతో వాహనాల్లోనేరుగా పంకు, నడిచి భక్తులు సన్నిధానం చేరుకుంటున్నారు.

# తిరుమల సమాచారం

## 2024 ఫిబ్రవరిలో సహస్రపురుషవేదస్వస్తి చతుర్వేద పారాయణం



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచారంలో భాగంగా నాలుగువేదా సారాన్ని ప్రజలకు అందించేందుకు 2024 ఫిబ్రవరిలో సహస్రపురుష వేదస్వస్తి చతుర్వేద పారాయణం నిర్వహిస్తున్నట్లు టిటిడి జెఇఓ సదాభార్గవి తెలిపారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లుచేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, రిజిస్ట్రార్ రాధేశ్యామ్, సిఎఓ శేషశైలేంద్ర, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు,టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి చతుర్వేద పారాయణం నిర్వహణపై సమీక్షించారు. లోకక్షేమం కోసం ప్రజలందరికీ శాంతిసౌభాగ్యాలు, ఆరోగ్యం, అభ్యుదయం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తామని, టిటిడి పరిపాలన భవనం మైదానంలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పండితులను ఆహ్వానించాలని సూచించారు. మూడురోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా 3,615 ఆలయాల నిర్మాణం:టిటిడి ఇఓ ధర్మారెడ్డి



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా ఎస్‌సి,ఎస్‌టి కాలనీలు కొండప్రాంతాలతోబాటు వెనుకబడిన ప్రాంతాల భక్తుల్లో భక్తిభావం పెంపొందించేలా శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మాణం చేపట్టామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణట్రస్ట్(శ్రీవాణి)ద్వారా 3,615 ఆలయాలు నిర్మాణం, పలు ఆలయాల జీర్ణోద్ధారణ చేపట్టామని వెల్లడించారు. ప్రస్తుతం 1,500 ఆలయాలు నిర్మాణం పూర్తయిందని ,మిగిలిన ఆలయాల నిర్మాణాన్ని వచ్చే ఏడాది మార్చికి పూర్తిచేయాలని అధికారులను కోరారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఆలయాల నిర్మాణంపై జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఏసిఏఓ బాలాజీ, సమరసత సేవాఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీవిష్ణు, రాష్ట్ర కార్యదర్శి త్రినాథ్‌తో కలసి ఇఓ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. 2024 మార్చికి నిర్మాణమవుతున్న ఆలయాలన్నీ పూర్తి అవుతాయన్నారు. రాష్ట్రదేవాదాయశాఖ 1,973 ఆలయాలు నిర్మించిందని, సమరసత సేవా ఫౌండేషన్ 320 ఆలయాలు నిర్మాణం చేపట్టి, 307 ఆలయాలను పూర్తిచేసిందని వెల్లడించారను. గ్రామాల్లో ప్రజలు కమిటీలుగా ఏర్పడి,దరఖాస్తు చేసుకుంటే ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తున్నామని చెప్పారు. వీటితోబాటు పలు నగరాల్లో టిటిడి ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించామన్నారు. సమరసత సేవా ఫౌండేషన్‌కు మరికొన్ని ఆలయాల నిర్మాణ బాధ్యతలు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు. సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ గ్రామాల్లో విభేధాలను పక్కనపెట్టి ,ప్రజలు కలసిమెలసి ఉంటున్నారన్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైందన్నారు. ఇది ఎంతో సంతోష కరమని, ఆయా ప్రాంతాల్లో అదే వర్గానికి చెందిన వారిని అర్చకులుగా నియమించారని వెల్లడించారు. ఆలయాల్లో ధూపదీపనైవేద్యాలకు ప్రతినెలా 5వేల రూపాయలు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు.

## అందరూ సంతోషంగా ఉండాలి

### - అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలకు చేరుకుని సాంప్రదాయ దుస్తులు ధరించి వెంకన్న ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాల కేటాయింపు పనులు వేగవంతం

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు మంజూరుచేసి, వాటికి సంబంధించిన పనులు వేగవంతం అయ్యాయి. ఇప్పటికే తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అరణ్యకండ్రిగ గ్రామం వద్ద 300 ఎకరాల స్థలంలో 3,518మందికి ఆన్‌లైన్ డిప్‌ద్వారా ప్లాట్ నంబర్లను కేటాయించారు. వీరికి ప్రొసీడింగ్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాక కొందరు ఉద్యోగులతోబాటు విశ్రాంత ఉద్యోగులకు, విధుల్లో ఉండి మరణించిన వారి కుటుంబసభ్యులకుమూడునెలల్లో ఇంటిస్థలాలు మంజూరుకు టిటిడి యాజమాన్యం కృషి చేస్తోందని, ఆ మేరకు స్థలం గుర్తించి ప్లాట్‌లు వేయడానికి చొరవతీసుకుందని టిటిడి ఉద్యోగుల సంఘం నాయకులు చీర్లకిరణ్, రంగనాయక్, హేమలత, సునీల్‌కుమార్, శ్రీహరి, కొప్పర్తి శివ, వంకీపురం పవన్, మణికంఠ, గంట భరత్, ధరణికుమార్, పూలహరికృష్ణ, తులసమ్మ, గంగోజమ్మ, రవి కుమార్, తేజేశ్వర్‌రెడ్డి, రవి కుమార్‌రెడ్డి అరణ్యం కండ్రిగ వద్ద ఉద్యోగులు స్థలాలను పరిశీలించారు. 1979 వసంవత్సరం నుండి 2004 జూన్ వరకు విధుల్లో చేరిన 3,518మందికి ప్రొసీడింగ్స్‌తోబాటు 2004 ఆగస్టు తరువాత విధుల్లో చేరిన దాదాపు 1,300మందికి పైగా ఉద్యోగులకు ప్రస్తుతం కేటాయించిన 300 ఎకరాల స్థలం పక్కన 132 ఎకరాల భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకా కొందరు ఉద్యోగులకోసం మరో 50 ఎకరాలు సేకరిం చడానికి టిటిడి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

## వెంకన్న దర్శనంలో రేవంత్‌రెడ్డి యువసైన్యం



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటైందని, తెలంగాణారాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రేవంత్‌రెడ్డి యువసైన్యం తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు, ప్రభుత్వం ఏర్పాటుకు రేయింబవళ్ళు అహర్నిశలు పనిచేసి, ప్రజల్లో కాంగ్రెస్ ఆదరణ పెరిగేలా కృషి చేశామని రేవంతన్న యువసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ, సభ్యులు రాంబాబునాయుడు, ఉపేంద్రవర్మ, మల్లేశ్ తదితరులు తెలిపారు. తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటీలను రాష్ట్రం మొత్తం పర్యటించి ,ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం నిర్వహించామన్నారు. అఖండమెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగాణా ప్రజలకు సంక్షేమం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటైన శుభసందర్భంగా గురువారం ఉదయం తిరుమలకు వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నామని బాలకృష్ణ తెలిపారు.

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి
ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్ఫ్రెడ్ టెనిసన్

# తిరోగమిస్తున్న సహకారవ్యవస్థ!

రైతులు,కార్మికులు తదితర వర్గాలను వడ్డీ వ్యాపారుల దళారుల కబంధహస్తాల నుండి కాపాడి అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ రానురాను పతనావస్థకు చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం.ఒకనాడు రైతులకు కార్మికులకు, ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న సహకార రంగం మితిమీరిన రాజకీయ జోక్యంతో క్రీడగా ప్రారంభమైందని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింత పటిష్టం చేసి అన్ని వర్గాలకు ఆ సేవ విస్తరింప చేస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సహకార సంఘాలు నష్టాల ఊబిలో మునిగితేలుతున్నాయి. కొన్ని మూతపడ్డాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేక మంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు ప్రైవేట్ వడ్డీని కట్టడిచేసి మరోవైపు సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశం రైతులకు దక్కకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారిపోతున్నాయి. ఇక కౌలు రైతుల గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండాపోతున్నది. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో అధికశాతం కౌలు రైతులు అనే విషయం పాలకులకు స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో అడుగులు వేసి వారిని ఆ కష్టాల ఊబి నుండి బయట పడేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదని చెప్పొచ్చు. మొన్న తెలంగాణ రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో కౌలు రైతులకు కూడా రైతుబంధులాంటి సహాయం అందించి ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది. దీంతో లక్షలాది మంది కౌలు రైతుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. వీటన్నింటికంటే మించి సహకార రంగాన్ని ప్రతిష్ఠం చేయాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతుండేది. ఆ గ్రామంలో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకు బస్తాలు రెట్టింపు వసూలు చేసే విధానం కూడా చోటుచేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీల పెల్లింటితో ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీని నుంచే వెట్టిచాకిరీ కూడా ఆవిర్భవించింది. అప్పులతో సతమతమవుతున్న గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకున్న భారతదేశంలోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థను శ్రీకారం చుట్టింది. 1911 మార్చి17వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో జిల్లాస్థాయి సహకార సంఘం ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడలో కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య ఇతర భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం అమలులోకి వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు అది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. మొత్తం మీద గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో అప్పులు, వడ్డీలు, అపరాధ వడ్డీల బాధలు తగ్గిపోయాయని రైతులు ఆనందించారు. రాష్ట్రంలో సహకార వ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగి వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చే స్థాయికి చేరుకున్నది. తెలంగాణ రాష్ట్రంలోని ముల్కనూరు, అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనేకాక దేశంలోనే గుర్తింపు పొందాయి. మనదేశంలోనేకాక ఇతర దేశాల నుంచి కూడా ముల్కనూరు సొసైటీ అధ్యయనం కోసం ఎంతోమంది విదేశీప్రతినిధులు వచ్చివెళ్లారు. అవికూడా అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో సొసైటీలు రైతులకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండుమూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనంవైపు పయనిస్తున్నదేమోననిపిస్తున్నది. రాజకీయ జోక్యం పెరగడం, అవినీతి, దళారుల చేతివాటంతో అనేక సంఘాలు, సహకార రంగంలో నడుస్తున్న బ్యాంకులు నష్టాల ఊబిలో చిక్కుకుపోయాయి. ఆదాయవ్యయాలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించడం, అక్రమాలను అదుపు చేయలేకపోవడంతో పరిస్థితి చేయిదాటిపోయిందనే చెప్పొచ్చు. రైతుల పేరుతోనే వారికి తెలియకుండా వారి భూములపై అప్పులు తీసుకొని భోంచేసిన పెద్దలు కూడా లేకపోలేదు. చివరకు సహకార వ్యవస్థ నష్టాల కడలిలో మునిగితేలుతుందనే చెప్పొచ్చు. ఎంతోపవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థను తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

"ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులోంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు."



స్వామి వివేకానంద

"స్నేహితుడైనప్పటికీ అవినీతి పరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు."



చాణక్యుడు

# నవజాత శిశువుపై అక్కసు వెలిబుచ్చడమా!

**పదేళ్ల క్రితం భౌగోళిక తెలంగాణగా ఆవిర్భవించిన మన తెలంగాణ నిరుద్యోగుల, రైతుల ఆత్మహత్యలకు తావులేని తెలంగాణగా, ఈ రాష్ట్ర ప్రజలం దరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వైద్యంతోపాటు స్థాపనా సదుపాయాలను సమకూర్చే ప్రజాస్వామిక తెలంగాణగా, మహిళల హక్కులు, మానవహక్కులకు స్వర్గధామంగా మారాలని ప్రజలు కలలు గంటున్న మాట వచ్చి నిజం. అయితే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వంగా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల కలలను ఏ మేరకు నెరవేరుస్తుందో రాబోయే ఐదేళ్ల కాలమే తేల్చిచెప్పాల్సి ఉంది.**



డాక్టర్ నీలం సంపత్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముచ్చటగామూడోసారి ఎంతో ఉద్విగ్న భరితమైన వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో అందరూ ఊహించిన విధంగానేపదేళ్ల కిందట ఆ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కానుకగా అందించిన కాంగ్రెస్ పార్టీకే తెలంగాణ ప్రజలు పాలనా పగ్గాలను అందించి ఆశీర్వదించారు. ఎవరో ఇవ్వడమేమిటి మేమే చావు నోట్లోకి వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామని పదే పదే చెప్పే ఉద్యమ పార్టీని గతంలో రెండుసార్లు గెలిపించినా ఈసారి ఆ మంత్రం పారలేదు. తెలంగాణ ప్రజలు చాలా స్పష్టమైన తీర్పుతో ఉద్యమ పార్టీకి మూడోసారి రాష్ట్రపాలనా పగ్గాలు ఇవ్వడానికి నిరాకరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పుని బారాస శిరోధార్యంగా భావించక తప్పదు. 119 శాసన సభ స్థానాలు కలిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభలో రాజ్యాంగ నియమాలననుసరించి అధికారం కైవసం చేసుకోవడానికి ఏ రాజకీయ పార్టీకైనాగెలవడానికి అవసరమైన స్థానాలు 60కాగా ఆ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి కాంగ్రెస్ పార్టీ 64స్థానాల్లో గెలవడంతోపాటు తన మిత్రపక్షమైన సిపిఐతో కలిపి 65మంది శాసన సభ్యులను కలిగివున్న నేపథ్యంలో ఆపార్టీ లెజిస్లేచర్ పార్టీ నాయకుడైన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కొలువుతీరి ఓ రోజైనా గడవకముందే చైతన్యవంతులైన తెలంగాణ రాష్ట్ర ప్రజల తీర్పుని అవహేళన చేస్తూ నిన్నటి వరకు తొమ్మిదేళ్లపాటు అధికారంలో తులతూగి మళ్లీ ఈ దఫా కూడా గెలిచిన శాసన సభ్యుడొకరు తాను గతంలో శాసన సభ్యుడిగా,మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన వైనాన్ని సైతం మర్చిపోయి నిన్నటికి నిన్న తెలంగాణ ప్రజలెన్నుకున్న ఈ ప్రజాప్రభుత్వం ఆరునెలలు సైతం కొనసాగదని అక్కసు వెళ్లగక్కడాన్ని పరోక్షంగా ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఫిరాయింపుల ద్వారా కూలదోస్తామనే సంకేతాలనిస్తున్నట్లుగానే ప్రజలు భావిస్తున్నారు. ఈచర్య అనైతికమే కాదు రాజ్యాంగ విలువలను సమాధి చేసే దుశ్చర్యగా అభివర్ణించక తప్పదు. మరోవైపు జాతీయ పార్టీకి చెందిన మరో శాసన సభ్యుడు సైతం మరో అడుగు ముందుకేసి 65 మంది శాసన సభ్యులతో కొనసాగుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తిరగకుండానే ఫిరాయింపులతో కూల్చివేయబడి దాని స్థానంలో కేవలం 8మంది శాసనసభ్యులతో కూడిన తమ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని ఢంకా బజాయించడం. దానికి కేంద్ర మంత్రిగా పనిచేసిన మరో నాయకుడు వంతపాడడం ఈనాడు దేశరాజకీయాల్లో వివిధ రాష్ట్రాలలో అలాంటి తంతుకు తెరదీస్తూ వస్తున్న సదరు రాజకీయపార్టీ స్వభావాన్ని తెలంగాణ ప్రజలు సులభంగానే అర్థం చేసుకుంటారని చెప్పక తప్పదు. అధికారం శాశ్వతం కాదు. అధికారాన్ని కోల్పోయినవారు అసహనానికిగురై రాజ్యాంగ విలువలను అగౌరవపరచరాదు.నిజానికి బలమైన ప్రతిపక్షమే ప్రజాస్వామ్య వ్యవస్థను పరిపుష్టి చేస్తోంది. ఈ నేపథ్యంలో 54మంది శాసన సభ్యులతో కూడిన ఈవిపక్షపార్టీల సమూహం పూర్తి నిబద్ధతతో ప్రజలపక్షాన నిలిచి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఐదేళ్లకాలం పాటు తమ బాధ్యతను విజయవంతంగా నెరవేర్చేక్రమంలో ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతూ ప్రజల మనస్సులను గెలవాలి. అంతేకాని కోట్ల రూపాయల పెట్టుబడితో హార్స్ ట్రేడింగ్ ద్వారా ఫిరాయింపులతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినపాలక పార్టీని నిట్టనిలువున చీల్చడం ద్వారా ప్రభుత్వాన్ని కూలదోస్తామనే సంకేతాలివ్వడం అంత్యంత దురదృష్టకరం. ఈ అవినీతికర పరిణామాలు ప్రజాతీర్పుని అవహేళన చేసేవే.కాబట్టిప్రజలు ఈ తరహా అప్రజాస్వామిక చర్యలను తప్పక తిప్పి కొడతారనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి. మరోవైపు శాసనసభచే రూపొందించబడే అనేక అభివృద్ధి పథకాలను అమలు పరిచే క్రమంలో కార్యనిర్వాహకవ్యవస్థకు వెన్నముకలాంటి బ్యూరోక్రసీలో ముఖ్య విభాగాలైన జిల్లా పాలన రెవెన్యూ, పోలీసు శాఖలు ఆయా శాఖలకు చెందిన ప్రామాణిక మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలు చేయడం ద్వారా పాలనను కొనసాగించాలే తప్ప అధికారంలో వున్న వారి అడుగులకు మడుగులొత్తరాదనేది ప్రజాభీష్టంగా గుర్తుంచుకోవాల్సిందే. రాబోయేకాలంలో ఐదారు లక్షల కోట్ల రూపాయలపైచిలుకు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం. అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలను రచించబోయే క్రమంలో తెలంగాణ భౌగోళిక పరిస్థితులపై, సామాజిక, ఆర్థిక సమస్యలపై లోతైన అవగాహన కలిగిన తెలంగాణ విద్యావంతుల, బుద్ధిజీవుల,ఉద్యమకారుల, విషయ నిపుణుల సలహాలను,సూచనలను స్వీకరించాలి. మధ్యతరగతి, నిరుపేద వర్గాల ప్రజలపై పెనుభారం పడనివ్వని పన్నుల విధానాన్ని రూపొందించాలి. వనరుల సేకరణలో ప్రజారోగ్యాన్ని విషవలయంలోకి తోస్తున్న అబ్కారీశాఖపై ఆధారపడకుండా ఇతర అనేక మార్గాల ద్వారా అధిమొత్తంలో రాబడులను సేకరించుకోవాలి. వీటితోపాటు ప్రభుత్వం తన ఆదాయ, వ్యయాలకు సంబంధించి పూర్తి పారదర్శకతను పాటించాలి. ఉచితాల పెనుభారంతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.పత్రికలూ, ప్రసార సాధనాలు రాజకీయ విశ్లేషకులు,వ్యాసకర్తలు సైతం వారికిష్టమైన రాజకీయపార్టీల,నాయకుల ప్రయోజనాల కోసం కాకుండా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధే కేంద్ర బిందువుగా తమ వృత్తి వ్యాసాంగాన్ని కొనసాగించాలి. ఎన్నికల సమరంలో గెలిచి అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర ఎన్నికల హామీలను పూర్తిచేయడానికి వందశాతం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందే. ఉద్యోగాల కల్పన ద్వారా నిరుద్యోగ యువతను ఉత్పాదక శక్తిగా మార్చాలి. సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించడం ద్వారా వ్యవసాయాన్ని ఓ అత్యంత లాభదాయకమైన ఉత్పత్తి రంగంగా మార్చి రైతులు, రైతు కూలీల సంక్షేమానికి పెద్ద పీటవేయాలి. మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాలనా విధానాలను అవసరమైన ప్రతీసారీ ప్రశ్నించే ప్రజాస్వామ్య గొంతుకులకు స్వేచ్ఛను కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా ప్రభుత్వానిదే.తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్వేషాగ్నిని రగిలించడం ద్వారా ఆ నెగళ్ళలో చలికాచుకోవాలని ప్రయత్నిస్తున్న మత తత్వ రాజకీయ పార్టీపట్ల అప్రమత్తంగా వుండాలి. ఈ నేపథ్యంలో ఆరు దశాబ్దాల తెలంగాణ బిడ్డల నెరవేరని కలగా మిగిలిన నీళ్లు,నిధులు, నియమకాల సాధన కోసం మొక్కవోని దీక్షతో ముందుకు సాగిలి.పదేళ్ల క్రితం భౌగోళిక తెలంగాణగా ఆవిర్భవించిన మన తెలంగాణ నిరుద్యోగుల,రైతుల ఆత్మహత్యలకు తావులేని తెలంగాణగా, ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వైద్యంతోపాటు స్థాపనా సదుపాయాలను సమకూర్చే ప్రజాస్వామిక తెలంగాణగా, మహిళల హక్కులు, మానవహక్కులకు స్వర్గధామంగా మారాలని ప్రజలు కలలు గంటున్న మాట వచ్చి నిజం. అయితే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వంగా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల కలలను ఏ మేరకు నెరవేరుస్తుందో రాబోయే ఐదేళ్ల కాలమే తేల్చిచెప్పాల్సి ఉంది. •



# పోషకాహార లోపాన్ని అధిగమించలేమా?

దుంగ జయరాం

ఒక దేశం అభివృద్ధి ఆ దేశంలో ఉండే మానవ వనరులపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఉండే ప్రజలు ఆరోగ్య స్థాయి ఆ దేశం అభివృద్ధిని నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మంచి పోషకాహారం తీసుకున్న ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.అయితే అందరూ సరైన పోషకాహారాన్ని అన్ని సమయాలలో తీసుకోలేరు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. పోషకాహారం ప్రాముఖ్యత గురించి పౌరులకు అవగాహన కల్పించడానికి ఆరోగ్యకరమైన, స్థిరమైన జీవనశైలిని అనుసరించేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన శారీరక ఆరోగ్యానికి పిండి పదార్థాలు, మాంసకృతులు,కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు మొదలైనవి అత్యంత అవశ్యకం. ఇవి మానవుని శరీరంలో అవసరమైనంత స్థాయిలో లేకపోవడాన్ని పోషకాహార లోపం అనిచెప్పొచ్చు. పోషకాహార లోపం అనేది శరీరంలో అవసరమైన పోషకాల లోపాన్ని సూచిస్తుంది. అయితే అధిక పోషకాహారం అధిక పోషకాలను సూచిస్తుంది. పోషకాహార లోపంప లేదా అధిక పోషణ అనేది పెద్దలతో పోల్చితే పిల్లల్లోనే అధికంగా ఉంటుంది. పిల్లల్లో వయస్సుకు తగిన ఎత్తు లేకపోవడం,ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం అనేవి పోషకాహార లోపాన్ని తెలియచేస్తాయి.ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 720 మిలియన్ల నుండి 811మిలియన్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు.2019లో కంటే వీరు దాదాపు 161 మిలియన్లు ఎక్కువ.అలాగే 2020లో 2.4 బిలియన్ల మంది ప్రజలు అంటే ప్రపంచ జనాభాలో 30శాతం కంటే ఎక్కువ మంది, మధ్యస్థంగా లేదా తీవ్రంగా ఆహార, అసురక్షితంగా ఉన్నారు. తగిన ఆహారాన్ని సక్రమంగా పొందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు ఉన్నప్పటికీ 2022లో ఐదు సంవత్సరాల తక్కువ వయసు ఉన్న 45 మిలియన్ల మంది పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేరని అంచనా వేయబడింది. 148 మిలియన్ల మంది వయస్సుకు తగ్గ ఎత్తులేరు.37మిలియన్ల మంది అధిక బరువు కలిగి ఉన్నారు.2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సృష్టించడం అనే లక్ష్యాన్ని సాధనలో ఇవన్నీ అడ్డంకిగా నిలుస్తున్నాయి. ఇక మనదేశం పరిస్థితి చూస్తే ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో మూడింట ఒకవంతు మంది భారతీయులే ఉండటంతో, ప్రపంచంలోనే పిల్లల పోషకాహార లోపం ఉన్నవారిలో భారతదేశం ఒకటి. భారత ప్రభుత్వ జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే5 ప్రకారం ఐదేళ్లలోపు పిల్లల్లో ముప్ఫైఆరుశాతం మంది వయస్సుకు తగ్గ ఎత్తు, 19శాతం మంది ఎత్తుకు తగ్గ బరువు, 32 శాతం మంది వయస్సుకు తగ్గబరువు లేరని తెలిపింది. మూడుశాతం మంది అధిక బరువు కలిగి ఉన్నారు.చదువులేని తల్లులకు పుట్టిన పిల్లలు, అత్యల్ప సంపదలో ఉన్నపిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఐదు సంవత్సరాల పిల్లల్లో రక్తహీనత గలవారు 67శాతం మంది ఉన్నారు. ఈ సంఖ్య ఎన్.ఎఫ్.హెచ్.యస్ నాలుగులో 59శాతం ఉంది. 50సంవత్సరాల కంటే తక్కువ ఉన్న పురుషులలో25శాతం మంది, స్త్రీలలో 57శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. 50యేళ్లలోపు స్త్రీలలో 19 శాతం, పురుషులలో 16శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.అయితే 24 శాతం స్త్రీలు, 23శాతం పురుషులు ఉబకాయానికి గురువుతున్నారు.అలాగే 1.38 బిలియన్ల జనాభాలో దాదాపు 40శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. మహారాష్ట్ర తర్వాత బీహార్, గుజరాత్‌లలో దేశంలోని పిల్లల్లో పోషకాహార లోపం అత్యంత దారుణంగా ఉంది. మిజోరం,సిక్కిం, మణిపూర్ వంటి అత్యల్ప పోషకాహారలోపం ఉన్న రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందిన దేశాల కంటే పోషకాహార లోపం రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం.వీరిలో కొనుగోలు శక్తి తక్కువగా ఉండటం వలన సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు.ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. ఇక కొంతమందిలో పోషకాహారం మీద తగిన చైతన్యం లేదు. అలాగే మలేరియా, అతిసారం వంటి అంటువ్యాధులు పోషకాహార లోపానికి కారణమవుతున్నాయి. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం.కాని వారికి సరైన అవగాహన లేక పోషకాహార లోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలు తక్కువ ఆహారాన్నితీసుకోవడం కూడా ఒక కారణం. ఇంకా అనాథ పిల్లలు, ఎవరూ లేని వృద్ధులు మొదలైనవారు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురువుతున్నారు.ఇంకా గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు. మురికివాడల్లో నివాసం ఉన్నవారు. సంచార జాతుల వారు మొదలైన వారికి తగినంత ఆర్థికపరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు.ఇంకో కోణంలోచూస్తే ఎగువ మధ్యతరగతి,ఎగువ తరగతి ప్రజలలో కూడా పోషకాహార లోపం ఉంటుంది. తగినంత సంపాదన ఉన్నాకూడా వారి ఆహారపు అలవాట్లు వలన అంటే పాలిష్ చేసిన బియ్యం వాడడం, పిజ్జాలు, బర్గర్లు తినడం, పనిఒత్తిడి వలన తగిన సమయంలో ఆహారాన్ని తీసుకోలేకపోవడం మొదలైనవి కారణాలుగా చెప్పొచ్చు. దేశంలో ఈ లోపాన్ని తరిమికొట్టడానికి కేంద్ర ప్రభుత్వం చాలా పథకాలు అమలు చేస్తుంది. పోషకాహారలోపం, రక్తహీనతను తగ్గించడానికి కేంద్రం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను అమలు చేస్తుంది. •

# దా'రుణ'యాప్‌లతో జీవితాలు బలి!

మోటె చిరంజీవి

రోజురోజుకు రుణయాప్‌ల అరాచకాలు పెరిగిపోతున్నాయి. తద్వారా ఎంతో మంది బాధితులు ఈ రుణయాప్‌ల మోసాలకు బలవుతున్నారు. అధిక వడ్డీలను వసూలు చేస్తున్న ఈ అక్రమ యాప్‌ల బారినపడి అనేక మంది తమ ప్రాణాలను తీసుకోవడమే కాకుండా తీవ్రఅప్పుల పాలవుతున్నారు. గడచిన ఐదేళ్లలో రుణ(లోన్)యాప్‌ల వ్యాపారం రెట్టింపు కావడంతో వాటి నిర్వాహకుల వేధింపులు కూడా పెరిగాయి. అప్పు తీసుకున్న వారి ఫోన్ నెంబర్లు, వారి ఛాయాచిత్రాలు, వారు ఎక్కడున్నారన్న సమాచారం, వారికి సంబంధించిన వీడియోలతోపాటు, తదితర వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి,వారి నెంబర్లకు పంపించి, బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. చట్టవిరుద్ధ రుణయాప్‌లు, అధికవడ్డీ రేట్లు వసూలు చేయడం, డబ్బు రికవరీ చేయడానికి బెదిరింపులకు పాల్పడడం వంటి అంశాలపై నిత్యం వివిధ మాధ్యమాల్లో చూస్తున్నాం. ఈ రుణయాప్‌లు చాలా ప్రమాదకరం. రుణయాప్ ద్వారా లోన్ ఇచ్చేముందు మనకు సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటారు. వీటికి ఎలాంటి అనుమతులు ఉండవు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని, క్షణాల్లో రుణాలు అందిస్తూనే అధిక వడ్డీలు వసూలు చేస్తున్నాయి. రుణాలు చెల్లించడంలో విఫలమైన వారిపై బెదిరింపులకు పాల్పడుతూ వారి ప్రాణాలను సైతం బలి తీసుకుంటున్నాయి.ఇలా వ్యక్తిగత సమాచారం సేకరించడం, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాక భద్రతకు ప్రమాదకరమని కేంద్రం హెచ్చరిస్తున్నప్పటికీ రుణయాప్‌ల దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన నివేదిక ప్రకారం 600కుపైగా ఫేక్ రుణయాప్‌లు అందుబాటులో ఉన్నాయని, రుణాల కోసం ఏదైనా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే ముందు యాప్ పేరు, దాని రేటింగ్, యాప్‌స్టోర్‌లో సమీక్షలు, ఇతర వివరాలను పరిశీలించాలి. భారతీయ రిజర్వుబ్యాంకు నుంచి అనుమతి పొందిన బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్ బిఎఫ్‌సి)లతో ఒప్పందం కుదుర్చుకున్న యాప్‌లు రుణాలు ఇవ్వాలి. కానీ ఇక్కడ మూతపడిన ఎన్బిఎఫ్సీలతో పొత్తు పెట్టుకుని ఆన్‌లైన్ రుణాల పేరిట అడ్డగోలుగా దందాలు చేస్తున్నాయి. బీద,మధ్యతరగతి



కుటుంబాలు.చిరు వ్యాపారులు, యువతకు ఎలాంటి హామీ లేకుండా తక్కువ అప్పులు ఇచ్చి,అధిక వడ్డీని వసూలు చేస్తున్నాయి.వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉన్నప్పుడు వారు వారి అమూల్యమైనటువంటి ప్రాణాలను తీసుకుంటున్నారు. కానరాని లోకాలకు వెళ్తున్నారు. రుణయాపుల నిర్వాహకుల వేధింపులతో 2021లో దేశవ్యాప్తంగా 68 మంది ఆత్మహత్య చేసుకుంటే తెలంగాణలో ఈ రుణయాపుల వేధింపులతో ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క యేడాదిలోనే 2500 ఫిర్యాదులు పోలీసు స్టేషన్‌లో నమోదు కాగా ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు విచారణ చేపట్టి వీటి వెనుక కీలకపాత్ర పోషిస్తున్న చైనా జాతీయులను కూడా అరెస్టు చేసినట్లు ప్రకటించారు. పెట్టుబడుల పేరిట మోసాలకు పాల్పడుతూ రూ.903 కోట్లు కొట్టేసి అడ్డదారిలో చైనాకు పంపిన ఇద్దరిని పట్టుకున్న ఉదాంతం హైదరాబాద్‌లో వెలుగుచూసింది. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో రుణయాప్‌ల కార్యకలాపాలు పది శాతం ఉండగా, భారత్‌లో 45శాతం,చైనాలో 28శాతం,ఫిలిప్పీన్స్, మలేషియా, థాయిలాండ్‌లో పదిశాతం ఉన్నాయి. యూట్యూబ్ వీడియోల లింకుల ద్వారా ప్లేస్టోర్‌ల ద్వారా, ఈయాప్‌లు పంపించి కొన్ని కోట్లు కొల్లగొట్టిన వారు ఉన్నారు. వారిలో అధికశాతం చైనా దేశానికి చెందినవారు. ఆన్‌లైన్ మోసాలు రుణయాప్‌ల ద్వారా సంపాదించిన డబ్బులను దొంగ పత్రాలతో ఏర్పాటుచేసిన కంపెనీల ద్వారా విదేశాలకు తరలించి, అక్కడి నుంచి చైనాకు తరలిస్తున్నారు.రుణయాపుల ద్వారా అప్పుల తీసుకున్న వారు మీ ఇంట్లో కుటుంబ సభ్యులు గాని,తల్లిదండ్రులకు గాని,భార్యబిడ్డలకు గాని తెలియచేయాలి. ఒత్తిళ్లకు తలొగ్గి అఘాయిత్యాలు చోటుచేసుకోకుండా, రుణయాప్‌ల వారు ఒత్తిడి తెస్తే పోలీసు వారిని, సైబర్ క్రైమ్ వారిని, సంప్రదించి ఫిర్యాదు చేయాలి. రుణయాప్‌ల ద్వారా అప్పులు తీసుకోవడం మాని, ఆర్బిఐ నిబంధనల ప్రకారం పనిచేసే సంస్థలవద్ద మాత్రమే అప్పు తీసుకోవాలి. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఈ కాలంలో జాతీయ సైబర్ నేరాల ఫోరెన్సిక్ సేవలు, సైబర్ క్రైమ్ పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఆన్‌లైన్ మోసాలను నియంత్రించడంలో పాత్రవహిస్తున్నారు.ప్రాణం ఉంటే అప్పుఈరోజు కాకపోతే రేపు కూడా తీర్చవచ్చు. కానీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి, అఘాయిత్యాలు చేసుకోకుండా, మనోస్థైరంతో ఉండి మీ కుటుంబానికి బాసటగా నిలవండి. •

# ప్రజావాక్కు



## ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామ స్వరాజ్యమని,సర్వమానవ సమానత్వమని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయినుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకున్నా సమాజంలో సమతుల్యమనేది కరవై ప్రపంచం నలుమూలల విస్తరించిపోయింది.ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి,ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు వీరంతా సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు మాత్రమే ఈ పరిస్థితిని చక్కదిద్దగలరు. తుఫానులాంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఈనాటికి పునరావాసాల్లో ఆహారం కోసం అర్రులు చాస్తున్నస్థితి ఆర్థిక అసమానతలను మన కళ్లకు కడుతోంది. ఎందరో ధనవంతులుగాను, మరెందరో కనీసం తిండికిలేని వారుగాను ఉండడం వాతావరణ సమతుల్యానికి మించిన విపత్తు అక్టోబరు 12, 2023, నాన్ గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్ 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్'2023 ప్రకారంఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40 దేశాల సరసన భారతదేశం కూడా చేరడం అభివృద్ధి గణాంకాలకు అంతుచిక్కని విషయం.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## గెలుపోటములు

పాలకులు ఎంత మంచివారయినా ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్ని చేసినా ఓడటం అనేది సహజం. ఓడిన వారు మరోసారి గెలవటమూ సహజమే. కొన్ని రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకి ఇలాజరుగుతూ ఉంది.అధికార మార్పిడి అనివార్యమవుతుంది. 2018లో ఐదురాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా గెలవలేకపోయిన బిజెపి 2023లో అవే ఐదు రాష్ట్రాల్లో మూడింట్లో గెలిచి అధికారంలోకి రాగలిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## జాగ్రత్తలు తీసుకోవాలి

బ్లూమ్‌బర్గ్ సంస్థ ప్రతి నలుగురు వయోజనుల్లో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించడం చాలా ఆందోళన కలిగించే విషయం. ఇకనైనా భారత్ సత్వరమే మేల్కొని పీచు, మాంసకృత్తులతో సమతుల్యమైన ఆహారం తీసుకుంటూ శారీరకశ్రమకి ప్రాధాన్యం ఇస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పెరిగిన భారత ఖ్యాతి

నిజంగానే భారత ఖ్యాతి ఇనుమడిస్తుంది. మొన్నటికి మొన్న జి20లో ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమితోపాటు ఇంటర్నేషనల్‌సోలార్ అలయెన్స్‌తోపాటు ఇప్పుడు నవంబర్ 30నుండి డిసెంబరు 12వరకు జరిగిన కాప్28లో భారత్‌సహా తొమ్మిది దేశాలు సమూహంగా ఇంటర్నేషనల్ రీవర్ సిటీస్ అల యన్స్ ఫామ్ కావడం గొప్ప విషయం. దానికి ఇన్స్టిట్యూట్ ఫర్ అర్బన్ సిటీస్ సెక్రటరీగా పని చేయడం కూడా గొప్ప విషయం. ఇందులో ఆస్ట్రేలియా, డెన్మార్క్, నెదర్లాండ్, భూటాన్,జపాన్ లాంటి దేశాలు ఉండడం గొప్పపరిమాణం.ఈఅలయెన్స్ ఫార్మేషన్‌కి ఇన్స్పిరేషన్‌గా 'క్లీన్‌గంగ మిషన్' మిషన్ నిలవడం గమనించదగ్గ విషయం. ప్రపంచమంతా అట్లాటిక్ వదిలి పసిఫిక్ మీదపడిన నేపథ్యంలో ప్రపంచ రాజకీయాలే ఇండో పసిఫిక్‌గా మారిననేపథ్యంలోభారత్‌మరింత ముందుకుఅడుగు వేస్తున్నది.

-భారత అవినాష్, జనగామ

## ఇదో వైకుంఠపాళి ఆట

ఎన్నికలలో గెలిచిన వారు పొంగిపోరాదు. ఓడిన వారు కుంగిపోరాదు.గెలిచేవరకు పోరాడుతూనే ఉండాలి. వైకుంఠపాళి ఆటలో నిచ్చెన ఎక్కి పైకి వెళ్లిన వారు పామునోట్లో పడి కిందికి జారిపోతుంటారు. మళ్లీ నిచ్చెన ఎక్కి పైకి వెళుతుంటారు. ఎన్నికలలో గెలుపు ఓటములు కూడా అంతే. రాజకీయ నాయకులు వీటిని లైట్‌గా తీసుకోవాలి. గెలుచుట, ఓడుట కొరకే, ఓడుట గెలుచుట కొరకే అని తెలుసుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

## ట్రాఫిక్ స్నిగల్ ఏర్పాటు చేయాలి

హన్మకొండ జిల్లా గోపాల్‌పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్‌లో నాలుగు బాటల మధ్య ట్రాఫిక్ స్నిగల్ లేకపోవడం చేత నిత్యం అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ రోడ్డుగుండా వేలాది స్కూల్ బస్సులు నడుస్తాయి.ఎవరు ఎలా వస్తారో తెలియదు. ఎటుపోతారో తెలియదు.విపరీతమైన వేగంతో రావడం అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అనేక మంది క్షతగాత్రులు అవుతూ ఉన్నారు. పోలీసు ట్రాఫిక్ శాఖ స్పందించి తక్షణమే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి. కనుక అధికారులు వెంటనే స్పదించి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలుకాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పోలండ్ ప్రధానిగా డొనాల్డ్ టస్క్ ప్రమాణం



**వార్సా, డిసెంబరు 14:** ఎనిమిదేళ్ల కన్సర్వేటివ్‌ల పాలన తర్వాత తొలిసారిగా పోలండ్‌లో కొత్తప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ ఆయన కేబినెట్ బుధవారం బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షుడు వీరందరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. యూరోపియన్ యూనియన్ సానుకూల ప్రభుత్వంగా వచ్చిన డొనాల్డ్ టస్క్ ప్రభుత్వం ఇకపై పోలండ్ ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తుందని పేరొనకంటున్నారు. తొమ్మిదేళ్లపాటు ప్రతిపక్షంలో కొనసాగిన టస్క్ ఇపుడు అధికార పగ్గాలుచేపట్టారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ వంటి యూరోపియన్ నేతలందరూ టస్క్‌ను అభినందించారు.

యూరోపియన్ యూనియన్‌లో మరోసారి పోలండ్ కీలక కేంద్రం కాగలదని పోలండ్ ఇకపై యూరోపియన్ యూనియన్‌తోపాటు పోలండ్ జర్మన్ సంబంధాలను కూడా మరింత మెరుగుపరుస్తుందని షోల్జ్ ఆశాభావం వ్యక్తంచేసారు. గత అక్టోబరు 15వ తేదీ జరిగిన ఎన్నికల్లో కొన్ని చిన్న పార్టీలు ఒకగ్రూపుగా ఏర్పడి వేరువేరు టికెట్లపై పోటీచేసి గెలిచినా టస్క్ నాయకత్వానికి మద్దతు పలికారు. దేశంలో అడుగంటిపోయిన న్యాయం, చట్టాలను మళ్లీ పునరుద్ధరించి ప్రజాస్వామ్య వ్యవస్థను కట్టుదిట్టంచేస్తామని వీరంతా పేర్కొన్నారు. ముందు రోజే టస్క్ ప్రభుత్వం విశ్వాస తీర్మానం ఆమోదం పొందింది. ఉక్రెయిన్‌కు మద్దతు ఉంటుందని, ఇతర మిత్రదేశాలతో మన సంబంధాలు మరింత ధృఢం అవుతాయని టస్క్ ఈసందర్భంగా పేర్కొన్నారు. కన్సర్వేటివ్‌ప్రభుత్వ సన్నిహితుడే అయిన దేశ అధ్యక్షుడు ఆండ్రెజ్ దుడా కేబినెట్ మొత్తంచేత ప్రమాణం చేయించారు. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటు ఆలశ్యమయిందని చెప్పారు. యూరోపియన్ దేశాలతోసత్సంబంధాలుకొనసాగిస్తామని, అలాగేదేశంలో ప్రస్తుతం సమస్యాత్మకంగా మారిన వలసల ప్రవాహాన్ని అరికడతామని చెప్పారు. మధ్య ప్రాచ్యదేశాల నుంచి యూరోపియన్ యూనియన్‌లోకి బెలారస్, పోలండ్ తూర్పువైపు సరిహద్దునుంచి అక్రమంగా చొరబడుతున్న సంగతి తెలిసిందే. యూరోపియన్ మిత్రులు జర్మనీ, ఉక్రెయిన్‌లతోపాటు ఇతర అన్ని దేశాలతోను సత్సంబంధాలుంటాయని అన్నారు. టస్క్ కేబినెట్‌లో మాజీ విదేశాంగ మంత్రి రెడెక్ సికోర్‌స్కీ మళ్లీ అదే మంత్రిపదవికి వస్తున్నారు. న్యాయ శాఖకు అదమ్ బోద్నార్‌ణు ఎంపికచేసారు. రక్షణమంత్రిగా వ్లావిస్లా కోసినియాక్ కామిస్జ్‌ను నియమించారు.

నాటోలో పోలండ్ సభ్యత్వంక ఒనసాగిపుతోపాటు యూరోపియన్ యూనియన్‌తో సత్సంబంధాలను నెలకొల్పడంలో కోసినియాక్ విశేశ కృషిచేసారు. సాంస్కృతిక మంత్రిగా బార్ట్లోమిజ్ సీంకీవిక్జ్ నియమితులయ్యారు. మాజీ అంతర్గత వ్యవహారాల మంత్రిగా కూడా పనిచేసారు. నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత క్వొవో వాదిస్ రచయి హెన్రీ సీంకివిక్జ్‌మనుమడే ప్రస్తుత సాంస్కృతిక మంత్రి. రాజకీయ నియంత్రణనుంచి మీడియాకు స్వేచ్ఛను కల్పించడమే తన మొదటి బాధ్యతగా పనిచేస్తానని ఆయన వెల్లడించాడు.



## షాహీ ఈద్గాలో సర్వేకు అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు

**అలహాబాద్,డిసెంబరు 14:** శ్రీకృష్ణ జన్మభూమి కేసులో అత్యంత కీలకమైన పరిణామం చోటు చేసుకుంది.మధురలోని షాషీ ఈద్గా కాంప్లెక్స్‌లో సర్వే నిర్వహించేందుకు అలహాబాద్ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హిందూ పక్షం 'శ్రీ కృష్ణ విరాజ్‌మాన్' తరఫున దాఖలైన పిటిషన్ పరిశీలించి కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. ముగ్గురు న్యాయవాదాలను కమిషనర్లుగా నియమిస్తూ కోర్టునిర్ణయించింది. వివాదస్పద మసీద్ కాంప్లెక్స్‌లో సర్వే చేపట్టాలంటూ అలహాబాద్ హైకోర్టు సింగిల్ బెంచ్ జస్టిస్ మయాంక్ కుమార్ జైన్ ఆదేశాలు జారీ చేశారు. 'శ్రీకృష్ణ విరాజ్ మాన్' తరఫున దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపి ఈ ఆదేశాలు ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించి మధుర డిస్టిక్ కోర్టు నుంచి బదిలీ అయిన మొత్తం 18 పిటిషన్లను హైకోర్టు పరిశీలించింది. మధుర డిస్ట్రిక్ట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు అన్నింటినీ అందించాలని హైకోర్టు కోరింది.షాహీ ఈద్గా మజీద్ కాంప్లెక్స్‌లో అడ్వకేట్ కమిషనర్‌తో సర్వే చేయించాలంటూ తాము దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు అనుమతించినందని హిందూ పక్షం తరఫున వాదనలు వినిపించిన విష్ణు శంకర్ జైన్ చెప్పారు. సర్వేలో అనుసరించాల్సిన పద్ధతులను ఈ నె 18న ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు. ఇదిలా వుండగా.. తీర్పు రానుండడం చాలామంచి విషయ మని, సర్వే చాలా కీలకమవుతుందని అయోధ్య లోని శ్రీరామ్ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ గురువారం ఉదయం వ్యాఖ్యానించారు. సర్వేలో వాస్తవాలు బయటపడ తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# లోక్‌సభ ఘటనలో ఎనిమిది మంది సస్పెన్షన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** భద్రతా వైఫల్యం వల్లనే ముందురోజు లోక్‌సభలోకి ఇద్దరు ఆగంతకులు ప్రవేశించి పొగ గొట్టాలను వదిలారన్న అభియోగాలపై లోక్‌సభ సచివాలయం ఎనిమిది మంది సిబ్బందిని సస్పెండ్‌చేసింది. 2001లో జరిగిన ఉగ్రదాడి సరిగ్గా 22 ఏళ్ల తర్వాత అదేరోజున లోక్ సభలో ఈసంఘటన జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ అయిన వారిలో రాంపాల్, అరవింద్, వీర్‌దాస్, గణేశ్, అనిల్, పరదీప్, విమిత్ నరేండేలు ఉన్నారు. ఢిల్లీ పోలీసులు మొత్తంగా ఆరుగురు నిందితులపై కేసునమోదుచేసింది. వీరిలో ఐదుగురిని ఇప్పటికే అదుపులోకి తీసుకుంది.

నలుగురిని కోర్టుకు హాజరుపరచగా వారిని ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించారు. నిందితులందరిపైనా చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద, ఐపిసి వివిధ సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. లోక్‌సభలోకి ఆగంతకుల చొరబాటు సంఘటనతో గురువారం నుంచి కఠినమైన చర్యలుచేపట్టారు. పార్లమెంటు భవనం వద్ద సమగ్ర తనిఖీలుచేస్తారు. పోలీసులు, స్టాఫ్, పార్లమెంటు సెక్యూరిటీ సమగ్ర తనిఖీల తర్వాతనే అనుమతిస్తారు.

అలాగే ఎంపిలు పాస్‌లు జారీచేయడంపైనా స్పీకర్ ఓంబిర్లా నిలిపివేత ఉత్త ర్వులు జారీచేసారు. పార్లమెంటు కాంప్లెక్స్‌కు కొన్ని మీటర్ల దూరంలో ఉన్న రవాణాభవన్‌వద్దకూడా సెక్యూరిటీని ముమ్మరంచేసారు. అకనకడినుంచే బారికేడ్లు, చెకింగ్‌పాయింట్లు మొదలయ్యాయి. కృషిభవన్, ఇతర ప్రభుత్వశాఖలవద్ద కూడా ఈ బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి.మంత్రిత్వశాఖల అధికారులు, మంత్రుల పిఎలు ఇతర సిబ్బందిని కూడా పార్లమెంటు ఆవరణలోని అనుమతించలేదు. ఎంపిలు మాత్రమే వచ్చే మకర్‌ద్వార్‌నుంచి వీరికి అనుమతులు నిషేధించారు. శార్దూల్‌ద్వార్‌గుండా లోపలికి రావాలని వారిని ఆదేశించారు.

## నిష్పాక్షిక దర్యాప్తు జరపాలి - సాగర్ శర్మ తల్లి ఆవేదన




**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంట్ భద్రతా వైఫల్యం ఘటనపై నిందితుడు సాగర్ శర్మ తల్లి స్పందించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని ప్రధాని నరేంద్రమోడీని కోరారు. తన కుమారుడు అమాయకుడని, తప్పుదోవ పట్టించి, కుట్రలో ఇరికించారని ఆరోపించారు. సాగర్ దేశ భక్తి గల వ్యక్తిఅని చెప్పారు. 'స్నేహితున్ని కలవడానికి ఢిల్లీకి వెళుతున్నట్లు చెప్పాడు. రెండ్రోజుల్లో వస్తానని అన్నాడు. నా కొడుకుని ఎవరో కుట్రలో ఇరికించారు. ఆటో నడిపేవాడు. నాకున్నది ఒక్కగా నొక్క కొడుకు. వాడే నా ఆధారం. ప్రతి రోజు దాదాపు రూ.500 వరకు సంపాదించేవాడు. చాలా అమాయకుడు. మంచి వ్యక్తిత్వం గలవాడు. దేశం పట్ల ఎప్పుడు భక్తిభావంతో ఉండేవాడు. ఇలాంటి పనులు ఎప్పుడు చేయడు. ఎవరో అతనికి ఇవన్నీ నూరిపోశారు. కుట్రలో ఇరికించారు' అని సాగర్ తల్లి రాణిశర్మ అన్నారు. కేసులో నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని సాగర్ సోదరి మహిశర్మ కోరారు. తన సోదరున్ని ఈ కేసులో ఇరికించిన వారిని కఠినంగా శిక్షించాలి అని ప్రధాని మోడీకి విన్నవించారు. నాసోదరుడు ఇంటర్ వరకు చదువు కున్నాడు. మంచి దేశ భక్తుడు. దేశ అభివృద్ధి గురించి మాట్లాడేవాడు. ఆగస్టు 15కు ఆటోపై మూడు రంగుల జెండా పెట్టుకునేవాడు అని సాగర్ సోదరి మహి శర్మ తెలిపింది. అయితే నిందితులందరూ సోషల్ మీడియా పేజీ 'భగత్ సింగ్ ఫ్యాన్ క్లబ్'తో సంబంధం కలిగి ఉన్నారని పోలీసులు తెలిపారు.

## కీలక 'కుట్రదారుడు' లలిత్ ఎక్కడ?

**న్యూఢిల్లీ,డిసెంబరు 14:** పార్లమెంట్‌లో అలజడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.18 నెలలుగా ఈ ఘటనకు ప్లాన్ చేసి నట్లుసమాచారం. మొత్తంవ్యవహారంలో కోల్‌కతాకు చెందిన లలిత్ ఝాను కీలక కుట్రదారుగా అనుమానిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఘటనకు 'డిసెంబరు13 'డేట్ ఫిక్స్‌చేసింది కూడా ఇతడేనని తెలుస్తోంది. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన లలిత్ పరారీలోనే ఉన్నాడని, అతని కోసం విస్తృతంగా గాలిస్తున్నట్లు వెల్లడించాయి. రాజస్థాన్ -హారియాణా సరిహద్దులోని నిమ్రానాలో లలిత్ చివరి లోకేషన్ గుర్తించినట్లు తెలిపాయి. నిందితులకు ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్నట్లు ఇప్పటి వరకు తేలలేదని చెప్పాయి.'విప్లవ భావజాలం కలిగిన నిందితులు దేశం దృష్టిని తమవైపు ఆకర్షించేందుకు గానూ ఈ దుస్సాహసానికి పాల్పడ్డారు. తొలుత సోషల్ మీడియాలో పరిచయమైన వీరంతా .. అనంతరం ఫేస్‌బుక్‌లో ఓ ప్యాన్ పేజీలో చేరారు. లలిత్ సాగర్ శర్మ, మనోరంజన్‌లు గతేడాది మైసూర్‌లో కలుసుకున్నారు. అక్కడే వారు పార్లమెంటులోకి చొరబడేందుకు ప్రణాళిక రూపొందించారు. అనంతరం నీలం, అమోల్‌లను ఇందులో చేర్చుకున్నారు. లలిత్ ఝా ఈ బృందానికి నాయకత్వం వహించారు. 'జులైలో మనోరంజన్ ఢిల్లీకి వచ్చి, ఓ ఎంపీ పేరిట జారీ చేసిన విజిటల్ పాస్‌పై పార్లమెంట్ లోపలికి వెళ్లాడు అక్కడ బూట్లను తనిఖీ చేయడంలేదని గుర్తించాడు. అనంతరం డిసెంబర్ 10న ఐదుగురిని కలుసుకుని గురుగ్రామ్‌లోని విశాల్ శర్మ ఇంట్లో బసచేశారు. లలిత్, మిగతా నలుగురు కలిసి పార్లమెంటుకు వచ్చాడు. వారిలో ఇద్దరికే పాస్ లభించడంతో .. సాగర్, మనోరంజన్‌లు లోపలికి ప్రవేశించారు. నీలం, అమోల్‌లు గేటువద్ద ఉన్నారు. అంతకు ముందే నలుగురి ఫోన్‌లను లలిత్ తీసుకున్నారు. మరోవైపు ఘటనాస్థలంలో స్ప్రే చేసి రంగు డబ్బాలను అమోల్.. మహారాష్ట్రలోని కల్యాణ్ నుంచి తీసుకొచ్చాడ్లు అని చెప్పాయి. ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## 'ఆర్టికల్ 370 రద్దు' తీర్పుపై చైనా అక్కసు

**బీజింగ్, డిసెంబరు 14:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 'ఆర్టికల్ 370' రద్దు రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం విదితమే. దీనిపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. అంతేకాకుండా లఢఖ్ ఏర్పాటును తాము గుర్తించట్లేదంటూ నోరు పారేసుకుంది. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తాజాగా మీడియా వద్ద 'ఆర్టికల్ 370' అంశాన్ని ప్రస్తావించారు. 'లఢఖ్‌ను భారత్ ఏకపక్షంగా కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసింది. దీని మేం గుర్తించట్లేదు. ఆ తీర్పు చైనా-భారత్ సరిహద్దు పశ్చిమ భాగ వాస్తవ స్థితిని మార్చలేదు.

ఆ ప్రాంతం ఎప్పటికీ మా భూభాగమే' అంటూ ఆమె వ్యాఖ్యానించారు. అంతకుముందు కూడా చైనా ఈ విషయంపై స్పందిస్తూ పాక్ వాదనకు వంతపాడిన విషయం విదితమే. 'ఆగస్టు 5, 2019లో భారత్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలను అంతర్జాతీయ చట్టం గుర్తించలేదు. దీనికి సమర్థిస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునకు అంతర్జాతీయంగా చట్టపరమైన విలువ లేదు' అంటూ పాక్ కారుకూతలు కూసింది. వీటిని సమర్థిస్తూ చైనా వ్యాఖ్యలు చేసింది.

'భారత్-పాక్‌ల మధ్య ఎంతో కాలంగా ఈ వివాదం కొనసాగుతోంది. ఇరు దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలు, ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం శాంతియుత మార్గంలో చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలి. కశ్మీర్ విషయంలో చైనా వైఖరి స్పష్టంగా ఉంది' అంటూ చైనా తన వక్రబుద్ధిని బయటపెట్టింది.



## రూ. 7033 కోట్ల తుఫాన్ సాయం అందించండి

### కేంద్రాన్ని కోరిన తమిళ సిఎం స్టాలిన్

**చెన్నై, డిసెంబరు 14:** మిచౌంగ్ తపానుకారణంగా రాష్ట్రానికి అపారనష్టం కలిగిందని, తాత్కాలిక సాయం కింద 7033 కోట్లరూపాయలు అందించాలని, శాశ్వతప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం 12, 659 కోట్లు మంజూరుచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద 5060 కోట్లు అందించాలని ఇప్పటికే కోరింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రంలో గతవారంలో పర్యటించి తుపానుకు దెబ్బతిన్న ప్రాంతాలను పర్యటించారు. ఆసమయంలోనే ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్రప్రభుత్వం మరొక సమగ్ర నివేదికనురూపొందించి పంపిస్తుందని ప్రకటించారు. పూర్తిస్థాయిలో అధ్యయనం జరిగాక సమగ్ర నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపించామని, అందువల్లనే శాశ్వతసాయం కింద 12,659 కోట్లు, తాత్కాలిక తక్షణ సాయం కింద 7033 కోట్లరూపాయలు ఇవ్వాలని స్టాలిన్ విజ్ఞప్తిచేసారు. మిచౌంగ్ తుపానుతో తమిళనాడులోని సుమారు తొమ్మిదికోస్తాజిల్లాలో అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. చెన్నై మహానగరం మొత్తం వర్షపునీటమునిగిపోయింది. మోకాలిలోతు నీటిలో వాహనాలు వెళుతున్న విడియోలు సోషల్ మీడియాలో వెల్లువలా వచ్చాయి. వేలాదిమంది నిరాశ్రయులు కాగా, మొత్తం 19 మందికిపైగా చనిపోయారు. అర్హులైన వారందరికీ పరిహారాన్ని రెట్టింపుచేసిన స్టాలిన్ కేంద్రసాయం కూడా ఇతోధికంగా అందచేయాలని రాష్ట్రపర్యటనకు వచ్చిన రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ ద్వారా కేంద్రానికి విజ్ఞప్తిచేసారు.

# వెనిజులాలో హైవేపై ఘోర ప్రమాదం

## 17 వాహనాలు ఢీకొన్న ఘటనలో 16 మంది మృతి

**కారకాస్, డిసెంబర్ 14:** వెనిజులాలో హైవేపై చోటుచేసుకున్న ఘోర రోడ్డుప్రమాదం 16 మందిని బలి తీసుకుంది. జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ట్రక్కు భీభత్సానికి అక్కడ హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా వారిలో కొందరు తీవ్ర విషమ పరిస్థితిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఒక ట్రక్కు కారణంగా 17వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో భారీ ప్రమాదం జరిగింది. వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొట్టుకోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. వెనిజులాలోని స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఉన్న ఓ హైవేపై ఈ ప్రమాదం సంభవించింది. మొదట ఓ ట్రక్కు అతివేగంగా వెళుతూ ముందు ఉన్న బస్సును, కార్లను ఢీకొట్టింది. దీంతో ఆ హైవేపై ఒక్కసారిగా ఏం జరుగుతుందో వాహనాల్లో ఉన్న వారికి అర్థం కాలేదు. ఈ ప్రమాదంలో ఒక బస్సు, పలుకార్లు సహా మొత్తం 17 వాహనాలకు మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే వాహనాలన్నీ కాలి బూడిద అయ్యాయి. దీంతో ఆ వాహనాల్లో ఉన్న ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. బయటికి రాలేక లోపల మంటల్లో చిక్కుకుని చనిపోయారు. అయితే ఇప్పటివరకు ఈ ప్రమాదంలో 16 మంది మృతిచెందారని స్థానిక అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అందులో మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రులకు పంపించారు. ఇక చనిపోయిన మృతదేహాలను బయటికి తీసి మార్చురీలకు తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



## లోక్‌సభ కేసు నిందితులకు ఏడురోజుల పోలీస్ కస్టడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభలోకి ప్రవేశించడం, పార్లమెంటు బయట నిరసన ప్రదర్శనలు నిర్వహించిన మొత్తం నలుగురు నిందితులను ఏడురోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతించారు. భద్రతా లోపాలను ఎత్తిచూపించిన ఈఘటనతో మొత్తం పోలీస్ విభాగం అప్రమత్తం అయింది. నిందితులందరినీ ఏడురోజులపాటు పోలీస్ కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలుచేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతించారు. సాగర్‌శరనమ, డి.మనోరంజన్‌లను లోక్‌సభలో అదుపులోకి తీసుకోగా, నీలమ్ దేవి,అమోల్ షిండేలను పార్లమెంటు బయట అరెస్టుచేసారు. వీరిని మరింత సమగ్రంగా విచారణచేసేందుకు ఏడురోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరారు. నలుగురినీ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంతోపాటు ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద అరెస్టుచేసారు. ప్రత్యేక న్యాయమూర్తి హార్‌దీప్‌కౌర్ ఎదుట నిందితులను హాజరుపరిచారు. పోలీసులు 15రోజులు కస్టడీ కోరగా న్యాయమూర్తి కేవలం వారం రోజులపాటు మాత్రమే కస్టడీకి ఆదేశించారు. నిందితులు పొగ గొట్టాలను వారి షూలలో నిక్షిప్తంచేసుకుని వచ్చారని, రెండుజతల షూలను లక్నోలో కొనుగోలు చేసి ఇక్కడకు తెచ్చారని పోలీసులు కోర్టులో నివేదిక ఇచ్చారు. పొగ గొట్టాలను ముంబయిలో కొనుగోలు చేసారని, నిందితులు కొన్ని కరపత్రాలనుకూడా తమ వెంట తెచ్చారని పోలీసులు న్యాయమూర్తికి నివేదించారు. కోర్టులో పోలీసులు తమ వాదనను వినిపిస్తూ వీరంతా కలిసి ఒక భారీ సంఘటనకు పాల్పడాలన్న ఉద్దేశ్యంతోనే లోక్‌సభలోకిప్రవేశించారని, సందర్శకుల పాస్‌లు ఇద్దరికే ఉన్నందున వారుమాత్రమే లోపలికి వచ్చారని, మిగిలిన ఇద్దరు బయటనే నిరసన తెలిపారని, వీరి అసలు ఉద్దేశ్యం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే వీరికి ఏదైనా ఉగ్రసంస్థతో లింకులు ఉన్నాయా అన్న కోణం నుంచి కూడా దర్యాప్తుచేయాల్సి ఉందని వివరించారు. పార్లమెంటుకు వచ్చేముందు వారి సన్నిహితుడు విశాల్ ఇంట్లోనే బసచేసారని, ఆతడిని కూడా గురుగ్రామ్‌లో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సంఘటనకు మాస్టరహైండ్ లలిత్‌ఝా ప్రస్తుతం పరారీలో ఉన్నారన్నారు.

## ఓబ్రియెన్‌పై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ,డిసెంబరు14:** నిన్న లోక్‌సభలో జరిగిన ఘటనపై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టడంతో రాజ్యసభ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దీనిలో భాగంగా తృణమూల్ ఎంపీపై ఈ సెషన్ మొత్తానికి వేటు పడింది.తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రియెన్ పై రాజ్యసభలో సస్పెన్షన్ వేటు పడింది. గురువారం నుంచి ఈ శీతాలకాలం సేషన్ ముగిసేవరకు ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ఎగువ సభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు.

రాజ్యసభ నిబంధనలు ఉల్లంఘించడం, వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేయడం, క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించడం, ఛైర్మన్‌తో వాదనకు దిగడం వంటి ప్రవర్తనే వేటుకు కారణమని జగదీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు.నిన్న మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకడంతో సభలో తీవ్ర అలజడి చెలరేగింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై చర్చ జరగాలి గువారం సభలో ఓబ్రియెన్ డిమాండ్ చేశారు. ఇది సభలో గందరగోళానికి దారితీసింది. దీనిపై ధన్‌ఖడ్ ఆగ్రహానికి గురయ్యారు. 'డెరెక్ వెంటనే సభ నుంచి బయటకు వెళ్లిపోవాలి. సభ నిబంధనలను గౌరవించనని ఆయన చెప్పారు. ఇది తీవ్రమైన ఉల్లంఘన, ఇది సిగ్గుచేట్లు అని ఎంపీపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఛైర్మన్ ప్రకటించారు.

## లోక్‌సభలో అలజడి ఘటన.. మాస్టర్‌మైండ్ అతడే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రజాస్వామ్య దేవాలయంగా పిలిచే పార్లమెంట్‌లో బుధవారం దుండగులు సృష్టించిన అలజడి యావత్ దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణలో నిందితుల గురించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లోక్‌సభలో పట్టుబడిన మనోరంజన్ అనే వ్యక్తే ఈ ఘటన మొత్తానికి మాస్టర్ మైండ్ అని పోలీసు వర్గాలు గురువారం వెల్లడించాయి. మనోరంజన్, సాగర్ శర్మ, నీలమ్, అమోల్ శిందె, విశాల్, లలిత్‌అనే ఆరుగురు దుండగులు ఈ ఘటనకు పాల్పడిన విషయం విదితమే. ఇందులో మనోరంజన్, సాగర్‌శర్మ లోక్‌సభలోకి చొరబడగా, నీలమ్, అమోల్ శిందే పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ నలుగురితో పాటు వీరికి సహకరించిన విశాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా లలిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈ ఘటన మొత్తానికి మాస్టర్ మైండ్ మనోరంజనే అని పోలీసు వర్గాలు తాజాగా వెల్లడించాయి. కర్ణాటకలోని మైసూరుకు చెందిన మనోరంజన్, ఒక ఎంపి నుంచి పార్లమెంట్‌లో ప్రవేశానికి పాస్ తీసుకున్నాడు. సాగర్ శర్మను తన స్నేహితుడిగా పేర్కొంటూ అతడికీ పాస్ ఇప్పించాడు. అతడి పిలుపుతోనే మిగతా వారు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారని పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఈ యేడాది జరిగిన బడ్జెట్ సమావేశాల సమయంలో మనోరంజన్ పార్లమెంట్ వద్ద రెక్కీ నిర్వహించినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. మనోరంజన్ తీరు నక్సల్స్ భావజాలంతో పోలి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ ఘటన సమయంలో లలిత్ కూడా పార్లమెంట్ ప్రాంగణంలోనే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పార్లమెంట్ సమీపంలో నీలమ్ అమోల్ ఆందోళన చేస్తుండగా ఆ విడియోను లలిత్ ఫోన్లో రికార్డు చేసినట్లు తెలిసింది. భద్రతా సిబ్బంది వారిన పట్టుకోగానే నిందితులందరి ఫోన్లతో లలిత్ అక్కడి నుంచి పరారైనట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆవిడియోను పశ్చిమబెంగాల్‌కు చెందిన ఓ ఎన్జీవో సభ్యురాలికి పంపినట్లు సమాచారం. సదరు ఎన్జీవో సభ్యురాలు ఓ మీడియాతో మాట్లాడుతూ, గతంలో లలిత్ మా ఎన్జీవోతో కలిసి పనిచేశాడు. పార్లమెంట్ వద్ద ఆందోళనలకు సంబంధించి నాకు వాట్సాప్‌లో ఓ విడియో షేర్ చేశాడు. దాన్ని వైరల్ చేయమని మెసేజ్ చేశాడు అని వెల్లడించారు.



## స్పీకర్ ఓంబిర్లాను కలిసివివరణ ఇచ్చిన ఎంపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభలో చొరబడిన ఆగంతకులకు పాస్‌ల మంజూరుకు సిఫారసుచేసిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా తన వివరణ ఇచ్చేందుకు బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసారు. మైసూరు ఎంపి అయిన ప్రతాప్ నిందితుల్లో ఒకరి తండ్రి తనను పార్లమెంటు చూసేందుకు విజిటర్ పాస్ ఇప్పించాలని సంప్రదించారని వెల్లడించారు. తనకుమారుడు కొత్త పార్లమెంటు భవనం చూడాలని పదేపదే కోరుతున్నాడని, అందువల్ల పాస్ ఇప్పించాలని కోరినట్లు తెలిపాడు. కుమారుడు సాగర్‌శర్మ ఎంపి పిఏతో టచ్‌లోనే ఉంటూ తరచూ పాస్‌లకోసం కోరుతూ వచ్చాడని ఎంపి స్పీకర్‌కు వివరించారు. అప్పుడే లోక్‌సభ ఎంపిగా తాను సందర్శకుల పాస్‌లు మంజూరుచేయాలని సిఫారసులేఖ ఇచ్చానన్నారు. అంతకుమించిన వివరాలు ఏమీ తనకు తెలియదని పూర్తి వాస్తవాలను వెల్లడి స్తున్నట్లు ఎంపి ప్రతాప్‌సింహా తెలిపారు. నింది తుల్లో ఇద్దరు సాగర్‌శర్మ, మనోరంజన్ లోక్‌సభ విజిటర్స్ పాస్‌లసాయంతో గ్యాలరీలో కూర్చుని ఒక్కసారిగా సభలోకి దూకి పసుపురంగు పొగవచ్చే ఏరోసాల్ కేన్‌లను వదిలారు. ఆ తర్వాత పార్లమెంటు సభ్యులు వారిని చుట్టుముట్టి భద్రతా సిబ్బందికి అప్పగించిన సంగతి తెలిసిందే.

# విద్యుత్‌ను ఆదాచేద్దాం

## విద్యుత్ పొదుపుపై విస్తృత అవగాహన

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు



**తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** భావితరాల కోసం విద్యుత్‌ను ఆదాచేయాలని,స్టార్ రేటెడ్ గృహోపకరణాల వినియోగానికి ప్రాధాన్యత నివ్వాలని రాష్ట్ర ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు పేర్కొన్నారు. జాతీయ ఇంధనపొదుపు వారోత్సవాల సందర్భంగా ఇంధన పొదుపు ర్యాలీని గురువారం ఉదయం తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభించారు. ఈ ర్యాలీనుద్దేశించి సంతోషరావు మాట్లాడుతూ అత్యంత విలువైన విద్యుత్‌ను వృధా కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యుత్‌ను ఆదా చేయడం ద్వారానే విద్యుత్ బిల్లు మొత్తం కూడా తగ్గుతుందనే అంశాన్ని వినియోగదారులు గ్రహించాలన్నారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఇడి బల్బులను వినియోగించడం ద్వారా సుమారు 60శాతం విద్యుత్ ఆదా అవుతుందన్నారు. అంతేగాక 3కంటే ఎక్కువ స్టార్‌రేటెడ్ గృహోపకరణాలను వినియోగించడం ద్వారా సుమారు 30శాతం విద్యుత్‌ను ఆదా చేయవచ్చని వివరించారు. గీజర్ల స్థానంలో సోలార్ వాటర్ హీటర్‌లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్‌ను ఆదా చేయవచ్చని సూచించారు. స్వచ్ఛమైన గాలి,వెలుతురుకు ప్రాధాన్యతనివ్వాలని, అవసరం లేని సమయాల్లో ఏసిని ఆఫ్‌చేసి ఉంచాలన్నారు. గృహాల్లో విద్యుత్‌ను ఆదాచేసే అంశాలపై పాఠశాలల విద్యార్థులకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఎండి తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు 1912, 1800425155333 నంబర్లకు కాల్‌చేసి తెలియజేయవచ్చన్నారు. వాట్సాప్ ద్వారా 9133331912నంబర్‌కు చాట్‌చేసి అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సరిష్కరించు కోవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌పిడిసిఎల్ సిజిఎం పి.అయూబ్ ఖాన్, జిఎం రామచంద్రరావు, తిరుపతి సర్కిల్ ఎస్ఇ ఎం.కృష్ణారెడ్డి, ఇఇలు వాసుదేవరెడ్డి, వాసురెడ్డి, అమర్‌బాబు, సోమశేఖర్, సురేష్, దామోదర్, డిఇఇలు ,ఎఇఇలు పాల్గొన్నారు.

# నారాయణ గురుకుల పాఠశాలకు భూమి పూజ



**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్) డిసెంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం విద్యా వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది.ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని వికృతమాల వద్ద స్వామి నారాయణ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాలకు భూమి పూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ముఖ్యఅతిధిగా విచ్చేసిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి చేతుల మీదుగా భూమి పూజల్ని నిర్వహింపజేసారు.ఈ కార్యక్రమాలను గురుకుల్ ట్రస్టు ఇంటర్నేషనల్ ప్రధాన స్వామిజి మహంతు సాధు సారధ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన సభికులనుద్దేశించి మాజీ మంత్రి జలగం ప్రసాద్‌రావు మాట్లాడుతూ నారాయణ ఇంటర్నేషనల్ గురుకులాలను పుణ్యక్షేత్రాల జిల్లాగా ప్రసిద్ధి చెందిన తిరుపతి నుంచి ప్రారంభిస్తున్నట్లు వివరించారు. తమకు కావాల్సిన స్థలాలను కేటాయింపజేయటంలో శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవ అభినందనీయం అన్నారు. ఏ ప్రాంతంలో అయినా తాము గురుకులాలను ఏర్పాటు చేయాలంటే స్థానిక నాయకుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తిరుపతికి సమీపంలోని వికృతమాల నుంచి శ్రీకారం చుట్టామన్నారు. ఇలాంటి గురుకులాలు విశాఖపట్టణం, పులివెందులలో ఏర్పాటు చేయనున్నట్లు జలగం ప్రసాద్‌రావు వివరించారు.రాష్ట్రంలో గురుకులాలను ఏర్పాటు చేయటానికి తాము ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలసినపుడు ఆయన ఎంతో సాదరంగా ఆహ్వానించి వెంటనే రెవెన్యూశాఖకు స్థలాలు కేటాయించటానికి ఆదేశించారని వివరించారు. శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో ఇప్పటికే ఐఐటి,ఐసర్ కేంద్ర విద్యాసంస్థలున్నాయన్నారు.ఇక్కడ జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నారాయణ ఇంటర్నేషనల్ గురుకులం ఏర్పాటు చేయటం తన నియోజకవర్గంలోని పిల్లలకు ఓ వరం అన్నారు.ఈ పాఠశాలలో కేజి నుంచి 12వ తరగతి వరకు బోధన ఉంటుందన్నారు. ఇక్కడ విద్యార్థులకు చదువుతో పాటు వసతి గృహాలు,ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా మైదానాలు,డిజిటల్ లైబ్రరి, డైనింగ్‌హాల్ కంప్యూటర్ ల్యాబ్, మ్యాథ్స్ లాబ్, యాక్టివిటి గది, ఓపెన్ థియేటర్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వచ్చే విద్యాసంవత్సరం ఇక్కడ భవన నిర్మాణాలు పూర్తి చేసుకొని క్లాసులు ప్రారంభించటానికి నిర్వాహకులు ప్రయత్నించాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో నారాయణస్వామి ట్రస్టు ప్రధాన స్వామిజి మహంత్ సాధు, దేవప్రసాద్‌దాస్,సాధు శుక్లా,వల్లభ్ దాస్, సాధునిత్యాస్వరూపా దాస్, మండల వైకాపా ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, కూనాటి రమణయ్య, లక్కమనేని కృష్ణ,బత్తిశెట్టి,దాము,మునిరత్నం నాయుడు, శేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు

# దక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.కాగా పట్టణంలోని కర్నాల వీధి, మద్రాసు వీధిలోని సాయిబాబా ఆలయాలుభక్తులతో కిట కిటలాడాయి.శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు నిర్వహించగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు పాల్గొన్నారు. ప్రస్తుతం అయ్యప్ప సీజన్ కావటంతో అయ్యప్ప భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు స్వామికి అభిషేకాలను నిరంజన్ గురుకుల్ నిర్వహించారు.పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన సాయిబాబా,కర్నాలవీధిలో బాబాగుడిలో భక్తులు బాబా విగ్రహానికి విశేష సేవలు, పాలాభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు.లక్ష్మీపతి, సూపరింటెండెంట్ విజయసారధి,స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

## - రూ.15 లక్షల విలువగల బంగారు ఆభరణాల స్వాధీనం



**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కేవలం బడాబాబులు ప్రయాణించే రైళ్లలో ఎసి బోగీల్లో నిత్యం తిరుగుతూ ప్రయాణికుల సీట్ల, బెర్తుల కింద ప్రయాణికులకు సంబంధించిన సూట్ కేసులను ప్రయాణికుల కళ్ళు గప్పి ఎవరికి ఏ మాత్రం అనుమానం రాకుండా వాటిని తెరచి అందులోని విలువైన బంగారు ఆభరణాలను, నగదులను దొంగిలించే అంతర్‌రాష్ట్ర దొంగను గుంతకల్లు రైల్వే పోలీసులు అరెస్టు చేసినట్లు రైల్వే డిఎస్‌ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్ ఐఆర్‌పి బి.వి.నాగేష్‌బాబులు తెలిపారు. రైల్వే డిఎస్‌పి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గుంతకల్లు రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి ఆదేశాల మేరకు నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు నింధజతుడికి సంబంధించిన పక్కా సమాచారంతో గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోని 07వ నెంబర్ ప్లాట్‌ఫాంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అతని కదలికలపై అనుమానంతో అదుపులో తీసుకొని విచారించగా నింధితుడు తాను పాల్పడిన చోరీలకు సంబంధించిన వివరాలను విచారణలో వెల్లడించాడని తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ పట్టణం చేపల మార్కెట్ ప్రాంతానికి చెందిన అమర్‌నాథ్ జైస్వాల్/నరేష్ జైస్వాల్/పంకజ్ జైస్వాల్ పేర్లుగల నింధితుడు ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురిలో నివసిస్తున్నాడు. చెడు అలవాట్లకు బానిసై రైల్లలో తిరుగుతూ ప్రయాణికుల కళ్లు గప్పి చోరీలకు పాల్పడేవాడు. ఇతనిపై ఈ ఏడాది ఏప్రిల్, అక్టోబర్‌లలో నమోదు అయిన రెండు కేసులకు సంబంధించి నెక్‌లెస్‌లు, బంగారు గాజులు, బ్రాస్‌లెట్లు, ఉంగరాలను కలిపి మొత్తం 270 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ నేటి మార్కెట్ రేటు ప్రకారం రూ.15 లక్షలు ఉంటుందన్నారు.

మీడియా సమావేశంలో జిఆర్‌పి ఎస్ఐ గోపాల్, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ ఆనందప్ప, సిబ్బంది సాయి సర్వేశ్వరరావు, నాగరాజు, హుస్సేన్, గాదిలింగ, ప్రకాష్, అలీ, నబి, పండరీ, రవికుమార్‌లు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం

## - అధికారులకు సిఎం జగన్ కీలకాదేశాలు

## - చిన్నారుల్లో వినికిడి సమస్య పరిష్కారానికి ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్లు, ఆపరేషన్లు



**విజయవాడ.డిసెంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారుల ఆరోగ్యవిషయంలో అత్యంత శ్రద్ధతో -దృష్టిపెట్టి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు.ముఖ్యంగా చిన్నతనం నుంచే వినికిడి,మాట్లాడే అంశంలో వైకల్యత ఉన్న వారిని గుర్తించి.వారికి ఆధునీక శస్త్రచికిత్సలు అందిస్తోంది.చెవుడు,మూగతనం గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా కన్పిస్తోందని,ముందుగా గుర్తించి వారి తగిన శస్త్ర చికిత్సను అందిస్తే వారు సాధారణ జీవన స్రవంతిలో ఇతర పిల్లలు మాదిరిగా కలిసిపోతారన్నారు.ఈ సమస్యలను గుర్తించకపోతే పిల్లల మానసిక ఆరోగ్యస్థితి దెబ్బతింటుందన్నారు.ఆ సమస్యలు విస్తృతం కాకూడదన్నారు. వినికిడి సమస్యలున్న వారి కోసం కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.బాధితుల్లో లోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలన్నారు..కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుపై ప్రగతిని.ఇతర వైద్యఆరోగ్య అంశాలపై అధికారులనుంచి సీఎం జగన్ నిత్యసమాచార నివేదికల్లో భాగంగా కార్యచరణ ప్రగతి గురించి తెలుసుకున్నారు.పలు మార్గదర్శకాలు చేసారు. రాష్ట్రాన్ని చెవిటి,మూగ వైకల్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలని అధికారులకు ఇప్పటికే సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.కంటి వెలుగు తరహాలో చెవిటి,మూగ వైకల్యం నివారించడానికి చర్యలు చేపట్టారు.అమెరికా,బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు.ఆయా సందరా్భల్లో పాఠశాలల విద్యార్థులకు శబ్దగ్రహణం పరీక్షలపై సీఎం జగన్ అధికారులకు పలు మార్గదర్శకాలు చేసారు.కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు తొలిసారి ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతుందన్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను మరింత ఆధునీకంగా నిర్వహించడంపై సమావేశంలో చరిరారు.ఎంఆర్ఐ కంపాటబిలిటీతో ఆధునిక పరిజ్ఞానం సహాయంతో ఆపరేషన్లు చేయండంపైన ,.స్క్రీనింగ్‌లో గుర్తించిన వారికి పూర్తి స్థాయి వైద్యం,ఆపరేషన్లు చేయడంపై సమగ్ర కార్యచరణ ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అప్పుడే పుట్టిన శిశువులతో పాటు,చిన్నారులకు,స్కూలు విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు.వీటికి అవసరమైన పరికరాలు,వాటి నిర్వహణా విధానం, వినికిడి,మూగలాంటి లోపాలు గుర్తించిన వారికి కంటి వెలుగు తరహాలోనే సర్జరీలు చేయించాలని ఆదేశాలు జారీ చేసారు.సర్జరీలు చేయాల్సిన అవసరంలేని వారికి అందించాల్సిన పరికరాలపైనా ఆలోచన చేసి,వీటన్నింటిపై సమగ్ర కార్యచరణను తయారు చేయాలని ఆదేశించారు.ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు.,విలేజ్‌క్లినిక్కుల్లో చినా్నరులకు కంటి వెలుగు తరహాల్లో, పాఠశాలల్లో చిన్నారులకు,వినికిడి సమస్య ఉందా ?.లేదా? అన్న దిశలో పరీక్షలు నిర్వహించడంలో చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా శిశువులకు ఒకటవ నెల,మూడవ నెల,ఆరవ నెల్లో పరీక్షలు చేయించాల్సి ఉంటుందని అధికారులు సమావేశంలో సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పరీక్షలు చేసిన తరువాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిపై చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.చెవిటి,మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు.కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసే పరిస్ద్ధితి ప్రభుత్వాస్పత్రుల్లో ఉండాలన్నారు.ప్రతి బోధనాసుపత్రిలో అలాంటి సర్జరీలు చేసే సదుపాయాలు ఉండాలని సూచించారు.అవ్వాతాతలు కుడా వినికిడి సమస్యతో బాధపడుతున్నరని,వారికి కుడా పరికరాలు అందించే విధంగా ఒక ప్రణాళికను చేపట్టాలన్నారు.ప్రజలకు విద్యా,వైద్య అందిస్తే వారి ప్రాథమిక అవసరాల్లో ఎదురవుతున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి జగన్ అధికారులతో వ్యాఖ్యానించారు.గ్రామీణ ప్రాంతాల్లో సుఖ:ప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ య ఆసరా పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు,సిజేరియన్ అయితే రూ.మూడువేలు ఇవ్వాలని నిర్ణయించింది.చిన్న పిల్లల్లో గ్రహణమొర్రి వంటి సమస్యలను గుర్తించినప్పుడు వారికి ఏ పరిధిలో శస్త్రచికిత్సలను చేపట్టవచ్చునో గుర్తించి ఆ దిశలో చర్యలు తీసుకోవాలనా్నరు.పిల్లల్లో నులిపురుగుల సమస్యను పరిష్కరించేందుకు వారికి సాముహికంగా పాఠశాలల్లో అందించే నివారణ మందులు నిర్దేశిత కార్యచరణ ప్రణాళికపరంగా జరగాలన్నారు.చిన్న పిల్లల్లో తలసేమియా,క్యాన్సర్ వంటి సమస్యలను గుర్తించినపుడు ఆ దిశలో మనం అందిస్తున్న వైద్యసహకారాన్ని వారి తల్లిదండ్రులకు వివరించాలన్నారు.వారికి వైద్యం అందించే దిశలో చర్యలుండాలన్నారు.పరిపూర్ణ పోషకాహారాన్ని మనం పిల్లలకు అంగన్‌వాడీల ద్వారా పోషణ్ కార్యక్రమంలో అందిస్తున్నామన్నారు.గోరుముద్ద కార్యక్రమంలో నాణ్యమైన ఆహారంతో పాటు,రాగిమాల్ట్,గుడ్లు అందిస్తున్న విషయం అందరికి అవగతం కావాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఆరోగ్య కార్యకర్తలు విద్యార్థులకు ఒక నిర్దేశిత కాల వ్యవధి ప్రణాళికను అనుసరించి వైద్య పరీక్షలను నిర్వహిస్తే వారి ఆరోగ్య స్దితి తెలుస్తుందన్నారు.

# చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన పలువురు నేతలు



**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమక్షంలో కదిరి, ఏలూరు నియోజకవర్గాలకు చెందిన వైకాపా నేతలు గురువారం టిడిపిలో చేరారు.. సత్యసాయి జిల్లా కదిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సుమారు 200 కుటుంబాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. అదేవిధంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి మరడాని రంగారావు పార్టీలో చేరారు. ఆయన గతంలో టిడిపి నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారు. ఆయనతోపాటు ఏలూరు నియోజకవర్గానికి చెందిన ఆటో యూనియన్ లీడర్ నగరబోయిన లీలాకృష్ణ పార్టీలో చేరారు. వీరి అనుచరులు, మద్దతు దారులు 100మందికి పైగా టిడిపిలో చేరారు. ఈసందర్భంగా వైకాపా ప్రభుత్వ విధానాలతో తాము ఎలా నష్టపోయామో రెండు నియోజకవర్గాల నేతలు వివరించారు. కదిరిలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, తమ పక్క నియోజకవర్గం పులివెందులో కూడ తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని పార్టీలో చేరిన కార్యకర్తలు తెలిపార. స్వేచ్ఛగా ఓటింగ్ జరిగితే పులివెందులలో కూడ జగననకు ఇబ్బంది తప్పదని కదిరి నుంచి వచ్చిన కార్యకర్తలు తెలిపారు.. పార్టీలో చేరిన ఆటో యూనియన్ నేతలు మాట్లాడుతూ, పోలీసు ఫైన్‌లు, పన్నులు, పెట్రో ధరల బాదుడుతో తాము ఎంతో నష్టపోయామన్నారు. టిడిపి నేతలు కందికుంట వెంకట ప్రసాద్, బడేటి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, గన్ని వీరాంజనేయులు, వలవల బాబ్జీ, రవి మందలపు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల భూమికి 22ఎ నుండి విముక్తి



కలెక్టర్ డిల్లీరావును సత్కరిస్తున్న గోసంరక్షణ సమితి సభ్యులు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 14, ప్రభాతవార్త :** విజయవాడలోని గోశాల భూమికి 22ఏ నుండి జిల్లాకలెక్టర్ చొరవతో విముక్తి కలిగింది. విజయవాడ శివారు గొల్లపూడిలో గోశాలకు కేటాయించిన భూమిలో రోడ్డు నిర్మాణం చేయటంతో కొంతభూమి గొల్లపూడి పంచాయితీ పరిధిలోనూ, మరికొంత భూమి జక్కంపూడి గ్రామపరిధిలోనూ చేరింది. గొల్లపూడి గ్రామపంచాయితీ పరధిలోని భూమిని ప్రభుత్వం 22ఏ కింద నమోదు చేయటంతో గోశాలకు స్థలం లేకుండా పోయింది. ఈభూమిని 22ఏ నుండి విముక్తి కల్పించాలని శ్రీవిజయా గోసంరక్షణ సంఘం కార్యదర్శి గోవిందకుమార్ సాభూ, కార్యవర్గసభ్యులు అడుసుమిల్లి కృష్ణప్రసాద్‌లు జిల్లాకలెక్టర్ డిల్లీరావుకు స్పందనలో విజ్ఞప్తి చేసారు. వెంటనే స్పందించిన ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి సదరు భూమిని 22ఏ నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాల భూ సమస్యను పరిష్కరించిన కలెక్టర్‌ను గోసంర క్షణ సంఘం అధ్యక్షులు గోపిశెట్టి మల్లయ్య, అడుసుమిల్లి కృష్ణప్రసాద్ తదితరులు గురువారం సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం మార్గదర్శకాలు

## - నేటి నుంచి రెగ్యులైజేషన్ నమోదు ప్రక్రియ ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణ ప్రక్రియను ఈ నెల15నుంచి ప్రభుత్వం ప్రారంభించనున్నది. ఇందులో భాగంగా ముందుగా కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగుల నమోదు ప్రక్రియ మొదలవుతుంది. సంక్రాంతి లోపుగా అర్హత కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించే విదంగా రా ష్ట్ర ఆర్ధికశాఖ చర్యలు తీసుకుంది.ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దికరణ చేపట్టినందుకు ముఖ్యమంత్రి జగన్‌కు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ వెంకటరామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం వివిధ శాఖలో దాదాపు సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమ బద్దీకరిస్తామని వెల్ల డించింది. ఈ దిశలో కార్చచరణ చేపడుతున్నట్లు వెల్లడించింది. ఆ క్రమంలో సంబంధిత ఉద్యోగుల క్రమబద్దీకరణ నమోదును అన్‌లైన్ పరిధిలో చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సాఫ్ట్‌వేర్‌ను ప్రకటించింది. ఇచ్చిన మాట ప్రకారం 10వేల మందిని ప్రభుత్వం క్రమబద్దీరించనున్నది.

# ఉద్యోగాల నోటిఫికేషన్ వయోపరిమితి పెంచాలి

## -సిఎం జగన్‌కు లోకేష్ లేఖ

**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ వయెపరిమితి పెంచాలని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈమేరకు ఆయన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి గురువారం లేఖ రాశారు. వార్షిక జాబ్ క్యాలెండర్ జారీ చేయటంలో ప్రభుత్వం విఫలమైనందున తాజా నోటిఫికేషన్ గరిష్ట వయోపరిమితిని 44 ఏళ్లకు పొడిగించాలని లోకేష్ డిమాండ్‌చేశారు.. తెలంగాణలో అమలైన విధానాన్ని ఎపిలోనూ అమలు చేయాలని కోరారు.2019 నుంచి వార్షిక ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయటంలో ప్రభుత్వం విఫలమవుతూ రావటం దురదృష్టకరమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని పేర్కొన్నారు. గుడ్డిగా అసత్య వాగ్దానాలు నమ్మి విశ్వసించిన యువత ఆశలపై అధికారంలోకి రాగానే కోలుకోలేని దెబ్బకొట్టారని లేఖలో పేర్కొనాననరు. గత నాలుగున్నరేళ్లుగా వార్షిక ఉద్యోగ క్యాలెండర్ లేక మోసపోయిన యువత ఎన్నో బాధలు అనుభవించిందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున అకస్మాత్తుగా నిద్ర మేల్కొని గ్రూప్ నోటిఫికేషన్ల పేరుతో మరో వంచనకు సిద్ధమయ్యారన్నారు. ఎన్నికల కోసం జారీ చేసిన తాజా గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల నోటిఫికేషన్ కూడ ఎంతోమంది నిరుద్యగ యువత ఆశలపై నీళ్లుచల్లుతోందన్నారు.

# కనీస వేతనం కోసం విజయవాడలో ఆశావర్కర్ల ఆందోళన



**విజయవాడ.డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యకార్యకర్తలతో పాటు సమాంతరంగా పనిచేస్తున్న తమకు అందుకు తగినట్లుగా సమాంతర వేతనం ఇవ్వాలని కోరుతూ విజయవాడ నగరంలో ఆశావర్కర్లు ఆందోళన దిగారు.ఆశా వర్కర్ల సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో వారంతా తమ డిమాండ్‌ల పరిష్కారం కోసం 36గంటల పాటు నిరవధిక ధర్నాను గురువారం చేపట్టారు.విజయవాడ అలంకార్ సెంటర్(ధర్నాచౌక్) సమీపంలో వీరంతా ఆందోళనను చేపట్టారు.కరోనా సమయంలోగాని,ఇతర తరుణ వ్యాధులు ప్రబలిన సమయంలోను.జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమ ప్రచారం.ఆరోగ్యశిబిరాల నిర్వహణలో తామే కీలకంగా వ్యవహరిస్తున్నామని ఆశావర్కర్లు వెల్లడించారు.అయినప్పటికి తమ శ్రమకు తగిన ప్రతిఫలం అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారుజ.తమకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5లక్షలు, నెలకు రూ.10వేల ఫెన్షన్,రూ 10లక్షల గ్రూఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ,మెడికల్, మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని ఆశావర్కర్లు డిమాండ్ చేసారు.తమకు ప్రతి నెల వేతనం చెల్లింపు జరపాలని కోరారు.ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్న తమకు వాగ్దానాలు చేసినట్లుగా అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ ధర్నాలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా ఆశావర్కర్లు తరలివచ్చారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని,లేని పక్షంలో భవిష్యత్తులో భారీ కార్యచరణ చేపడతామని ఆశా వర్కర్ల సంఘం నాయకులు స్పష్టం చేసారు.

# సిఎస్‌ల సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై నివేదికలు పంపండి : కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ఈనెల 27వతేదీ నుండి 29వతేదీ వరకు మూడురోజులపాటు జరుగనున్న జాతీయసాయి ప్రభుత్వ ప్రధాన కార్యదర్సుల సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై వెంటనే నివేదికలు పంపించాలని కాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శులను కోరారు. గురువారం డిల్లీ నుండి వివిధరాష్ట్రాల సిఎస్‌లు, కేంద్రపాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేటర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ది, ఆయా రాష్ట్రాలు చేపట్టిన వినూత్న పథకాలను, కార్యక్రమాలను ఈసమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేరుగా సిఎస్‌లతో మాట్లాడతారని తెలిపారు. ఈమూడురోజుల సదస్సులో అజెండా అంశాలతోపాటు, సైబర్ సెక్యూరిటీ, యాస్పిరేషనల్ జిల్లాలు, వికసిత భారత్ వంటి సబ్‌థీమాటిక్ అంశాలపైనా చర్చిస్తామన్నారు. విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం



నుండి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి పాల్గొన్న ఈసమావేశంలో సెర్ప్ సిఈఓ ఇంతియాజ్ అహ్మద్, రాష్ట్రపాఠశాల విద్యాకమీషనర్ సురేష్‌కుమార్, ఇంధన, ప్లానింగ్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కన్నా బర్రెలక్క ఎంతో బెటర్

## -చుక్కలు చూపిస్తానన్న పవన్‌కు డిపాజిట్ కూడా రాలేదు : సిఎం జగన్



**శ్రీకాకుళం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**
ఉద్దానంలో కిడ్నీ బాధితుల సమస్య ఒక్క రోజులో వచ్చింది కాదని, గత పాలకుల హయాంలోనూ ఈ సమస్య ఉందని పేదల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కే లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోని చంద్రబాబును ఉత్తరాంధ్ర మీద ఏం ప్రేమ ఉంటుందంటూ సిఎం దుయ్యబట్టారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్ 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సిఎం జగన్ గురువారం ప్రారంభించారు. అలాగే రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా పలాస బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ ఎన్నికలు వచ్చే సరికి ఎత్తులు, పొత్తులు, చిత్తుల మీద చంద్రబాబు ఆధారపడతారు. తెలంగాణలో తన దత్తపుత్రుడిని పోటీలో పెట్టారు. నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్, బాబు ఇంకో పార్టనర్. ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపిస్తానని తెలంగాణలో డైలాగులు కొడతాడు. తెలంగాణలో ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడిన దత్తపుత్రుడికి డిపాజిట్లు కూడా రాలేదు. ఉత్తరాంధ్రకు చంద్రబాబు, దత్తపుత్రుడు చేయని ద్రోహం లేదు. ఇండిపెండెంట్‌గా నిలబడిన చెల్లెమ్మ బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా దత్తపుత్రుడికి రాలేదు అని సీఎం ఎద్దేవా చేశారు. విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే అడ్డుకుంటున్నారు. విశాఖకు సీఎం వచ్చి ఉంటానంటే చంద్రబాబు, అనుంగు శిష్యులు ఏడుస్తున్నారు. నాన్ లోకల్స్ పక్క రాష్ట్రంలో ఉండి మన రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయిస్తామంటారు అంటూ సిఎం ధ్వజమెత్తారు. ఉద్దానం అంటే ఉద్యానవనం అని అర్థం. ఉద్దానం ప్రజలు బాధను పాదయాత్రలో చూశాను. ఇచ్చిన మాట ప్రకారం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తీసుకువచ్చాం. ఉద్దానం సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చాం. దాదాపు రూ.85 కోట్లతో నిర్మాణాలు చేపట్టాం. సురక్షిత మంచినీటి కోసం రూ.700 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కిడ్నీ రీసెర్చ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా అత్యున్నత ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తున్నాం. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసే వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తాం అని సిఎం పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు జిల్లాలోని ఏడు మండలాల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందిస్తున్నాం. విలేజ్ క్లినిక్, ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అండగా ఉన్నామని సిఎం అన్నారు. పేదవాడిని ఎలా ఆదుకోవాలి, పేదవాడికి ఎలా తోడుగా ఉండాలి, పేదరికం నుంచి ఎలా లాగాలి, ఎలా బతుకులు మార్చాలని అనే తాపత్రయం మీ బిడ్డకు మాత్రమే ఉంది. తేడా ఇది అని గమనించాలి.

# దేశ ఆర్థికాభివృద్ధి ఇంధనంపై ఆధారపడి ఉంటుంది

## - తెలుగు రాష్ట్రాల రైల్వే వ్యవస్థకు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులను ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 14 ప్రభాతవార్త** భారతదేశ ఆర్థికాభివృద్ధి ఇంధనంపై వదకంపై ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి ద్రైపది ముర్ము పేర్కొనానరు. జాతీయ ఇంధన శక్తి సంరక్షణ దినోత్సవం సందర్భంగా కేరళ ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్, ఎఫిషియెన్సీ ఇన్నోవేషన్ అవార్డులను జాతీయ ఇంధన శక్తి సంరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వేకు 2023 సంవత్సరానికి గాను ఏడు జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను దక్కించుకోగా, గుంతకల్లు రైల్వే డివిజన్‌కు మూడు అవార్డులు లభించడం సిబ్బంది కృషి, నిబద్ధతతలకు నిదర్శనం. భారత




ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బ్యూరో ఆప్ ఎనర్జీ ఎఫిషియెన్సీ నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రధానం చేశారు. కేంద్ర విద్యుత్ నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ మంత్రి ఆర్‌కె సింగ్, విద్యుత్, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి క్రిషన్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవార్డులు 2023 సంవత్సరంలో ఇంధన పొదుపు కొరకు అవలంభించిన అత్యుత్తమ ఇంధన నిర్వహణ పద్ధతులకు ప్రకటించబడ్డాయి. దక్షిణ మధ్య రైల్వేకు ఈ ఏడాదికి గాను సాధించిన జాతీయ ఇంధన సంరక్షణ అవార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల వర్గంలో హైదరాబాద్ ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (పిఆర్ఎస్) భవనం ప్రథమ బహుమతిని పొందింది. విజయవాడలోని రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ ప్రథమ బహుమతిని, జోనల్ రైల్వేల విభాగంలో దక్షిణ మధ్య రైల్వే జోన్‌ను ద్వితీయ బహుమతిని, ప్రభుత్వ కార్యాలయాల వర్గంలో లేఖ భవన్ (దక్షిణ మధ్య రైల్వే అకౌంట్స్ ఆఫీస్ భవనం) ద్వితీయ బహుమతిని పొందింది. ప్రభుత్వ కార్యాలయాల విభాగంలో గుంతకల్లు డీఆర్ఎం కార్యాలయంతోపాటు, గుంతకల్లు, రేణిగుంట రన్నింగ్ రూములకు మెరిట్ సర్టిఫికెట్ దక్కాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌తోపాటు విజయవాడ డివిజన్‌కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ పాటిల్ విజయవాడలోని వ్యాగన్ డిపోకుగాను మొదటి బహుమతిని అందుకోగా, దక్షిణ మ ధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ శ్రీ పిడి.మిశ్రాతోపాటు సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరత్‌కుమార్ జైన్ హైదరాబాద్ పిఆర్ఎస్ బిల్డింగ్‌కు మొదటి బహుమతిని అందుకున్నారు.

దక్షిణ మధ్య రైల్వేలోని ఇతర సీనియర్ అధికారులు సంబంధిత ఇంధన సామర్థ్య యూనిట్లకుగాను అవార్డులు అందుకున్నారు. ఇంధన సంరక్షణ అందుబాటులో ఉన్న శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ఆదర్శప్రాయమైన పనితీరును కనబరిచిన వివిధ ప్రారిశ్రామిక యూనిట్లు /స్థాపనలు/సంస్థలు చేస్తున్న కృషిని గుర్తించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను ప్రకటిస్తున్నారు. ఇంధన సంరక్షణలో అగ్రగామిగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నుంచి ఈ అవార్డులను వరుసగా కైవసం చేసుకుంటున్న విషయం విధితమే. వివిధ మంత్రిత్వ శాఖలు, పిఎస్‌యులు, కార్పోరేట్ రంగాల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, అన్ని విభాగాలు, వర్క్‌షాప్‌లు, ఫీల్డ్ యూనిట్లులోని అన్ని విభాగాలు, ఎనర్జీ ఎఫిషియెన్సీ, పర్యవరణ పరిరక్షణ చొరవతో అవిశ్రాంత ప్రయత్నాల ద్వారా జోన్ ఈ అవార్డులను పొందగలిగింది. జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ అవార్డులు అందుకున్నందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సంతృప్తిని వ్యక్తం చేశారు.



దుర్గమ్మ ప్రచార రథం ప్రారంభిస్తున్న ఇఓ చైర్మన్

# దుర్గమ్మ ప్రచార రథం ప్రారంభం

## - అమ్మవారికి బంగారు సత్తు, వెండి వీణ విరాళం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 14, ప్రభాతవార్త':** 10 రోజుల పాటు ఈనెల 15 నుండి 24 వరకు శ్రీ అమ్మవారి ధర్మ ప్రచారం నిర్వహించడానికి అనువుగా ప్రచార రథాన్ని ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు గురువారం ప్రారంభించారు. 2023 మరియు హిందూ ధర్మప్రచారం నిమిత్తం ఈ రథాన్ని శ్రీకాకుళం వరకు పంపుతారు. ఈనెల 15న కోరుకొండ, గోకవరం, అడ్డతీగల, 16న ఎబి కాలనీ, బుట్టావారి వీధి, పూదేడు, 18న కొత్తవలస, చాపల ఉప్పాడ, 19న తాళ్ళవలస, చీపురుపల్లి, శ్రీకాకుళం, అరసవిల్లి, 20న నరసన్నపేట, పోలాకీ, రాజారాంపురం, కొత్తరేవు, కొరివిపేట, గుల్లవానిపేట, ఉమ్మలాడ, పిన్నింటిపేట, సంతబొమ్మాళి, టెక్కలి, 21న పలాస, మిలియాపుట్టి, పర్లాకిమిడి, పాతపట్నం, హిరమండలం, శుభలై, కొత్తూరు, సీతంపేట, 22న పాలకొండ, ఆముదాల వలస, వీరఘట్టం, నాగూరు, 23న గిజబ, పార్వతీపురం, బొబ్బిలి, 24న గొల్లపల్లి, గజపతినగరం, విజయనగరం గ్రామాల్లో పర్యటించి హిందూ ధర్మ ప్రచారం జరుగుతుందని, ఈ విషయాన్ని ఆయా ప్రాంత ప్రజలు తెలుసుకుని కార్యక్రమంలో పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులవ్వాలని ఇఓ, చైర్మన్లు పేర్కొన్నారు.

- దుర్గమ్మ ఆలయంలో నడకమార్గం, శానిటేషన్, టాయిలెట్లు, తదితరాలను ఇఓ కెఎస్ రామారావు పరిశీలించి అక్కడ చేయవలసిన సౌకర్యాలపై సిబ్బందికి ఆదేశాలిచ్చారు.
- దుర్గమ్మకు బంగారు సత్తు, వెండి వీణ విరాళం: గురువారం భక్తులు దుర్గమ్మకు బంగారు సత్తు, వెండి వీణలను విరాళంగా అందజేశారు. చెన్నైకి చెందిన కొనంగి చంద్రవేణుగోపాలరావు 10.2 గ్రాముల బంగారం డైమండ్స్‌తో పొదిగిన బంగారు సత్తును ఇఓ కెఎస్ రామారావు కు అందజేశారు. అలాగే బాపట్ల జిల్లా తిమ్మాయపాలెంకు చెందిన టి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు 693 గ్రాముల బరువైన వెండి వీణను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ప్రత్యేకంగా కలిగించిన తరువాత ప్రసాదం, మెమంటో, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# మిచౌంగ్ తుఫాన్ ముంపు ప్రాంతాలలో పర్యటించిన కేంద్ర బృందం

**గూడూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** వరద ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులను రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని కేంద్ర బృందం పేర్కొన్నారు. గురువారం తిరుపతి జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ నష్టప్రభావిత, ముంపు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మీనా హోండా అసిస్టెంట్ డైరెక్టర్, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ రాకేష్ కుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్, రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ ప్రభావిత ప్రాంతాలలో తుఫాన్ మిగిల్చిన నష్టాలను అందించిన సహాయక చర్యలు పై పూర్తి స్థాయిలో వివరించారు. తిరుపతి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ పెంచల కిషోర్, డివిజన్ పరిధిలో గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్ కుమార్, సూళ్లూరుపేట రెవన్యూ డివిజనల్ అధికారి చంద్రముని గూడూరు చేరుకున్న కేంద్ర బృందానికి స్థానిక ఎమ్మెల్యే వరప్రసాద్, జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గూడూరు ఆర్డీవో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వరప్రసాద్ తుఫాన్ విపత్తును ప్రభావిత ప్రాంతాల అయిన గూడూరు మండలంలో పోటుపాలెం, చిల్లకూరు మండలంలోని పల్లమాల కొత్తపాలెం మధ్యలో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇప్పటికి స్కూల్‌కు వెళ్లి పిల్లలు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని కమిటీ పరిశీలించడం జరిగింది. అదే విధంగా నియోజకవర్గంలో నిమ్మ, వేరుశనగ, అరటి తోటలు, వరి నారుముళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటికి కూడా నష్టపరిహారం కేంద్ర గవర్నమెంట్ ఇవ్వాలని కమిటీకి తెలియజేసారు. పరిశీలించి మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు.

# 21న ఎపి ఎన్నికలపై కీలక సమావేశం

## - వైఎస్సార్సీతో పాటు పలు పార్టీలనేతలు టచ్‌లోవున్నారు - ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త' :**
డిసెంబర్ 21న ఏపికి సంబంధించి అత్యంత కీలకమైన హైలెవల్ డెలిగేషన్ మీటింగ్ ఢిల్లీలో జరుగుతుందని ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. గురువారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన పార్టీ నేతల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ సమావేశంలో తాము తీసుకున్న నిర్ణయాలను డిసెంబర్ 22న ఢిల్లీ పెద్దల దృష్టికి తీస్కెళ్లి వారి సలహాలు, సూచనలతో ఎన్నికలకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఒక చోట చెల్లని కాణీ మరో చోట ఎలా చెల్లుతుందని వైసిపి పార్టీపై గిడుగు ఎత్తి పొడుపులతో విరుచుకుపడ్డారు.
దళితపక్షపాతి అంటూనే రిజర్వ్‌డ్ నియోజక వర్గాల్లోనే మార్పులన్నీ వైసిపి చేస్తోందన్నారు. ప్రభుత్వ పనితీరుకు పథకాలు, ముఖ్యమంత్రి పనితీరు మాత్రమే కొలమానమని, దీన్ని బట్టి చూస్తే సిఎం కూడా మారాలన్నారు.
సిఎం ని మార్చ కుండా ఎన్ని మార్పులు చేసినా కొత్త సీసాలో పాతనీరు చందాన వుంటుందంటూ వైసిపిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# నెల్లూరు జిల్లాలో పంటనష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

**నెల్లూరు అర్బన్,డిసెంబర్14,ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను,ప్రజలను ఉదారంగా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని జాతీయ ప్రకృతి విపత్తులసంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ పేర్కొన్నారు. జిల్లాలో తుఫాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు గురువారం విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులు రాజేంద్రరత్నూ, విక్రంసింగ్ కోవూరు, సర్వేపల్లి,నెల్లూరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమాచార పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో



తుపాను నష్టానికి సంబంధించి ఫోటో గ్యాలరీని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృంద సభ్యులు పరిశీలించారు.ఆయాశాఖల అధికారులు వారి శాఖలకు సంబందించి జరిగిన నష్టాలను కేంద్ర బృంద సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించామని,అధికారులు తాత్కాలికంగా చూపిన నష్టం వివరాలను పరిశీలించినట్లు చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవేణి,ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,ఏపీ ఎంఐపి పీడీ శ్రీనివాసులు,విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్,ఆర్అండ్‌బిఎస్ ఈ గంగాధర్,పలువురు జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

### - కేంద్ర బృందానికి టిడిపి నాయకులు వినతిపత్రం

మిచౌంగ్ తుఫాను వరదలు కారణంగా మండలంలోని భారీ స్థాయిలో రైతులు నష్టపోయారని, బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, కేంద్ర బృంద అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి అంచనాలు వేసి బాధితులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ మధు రెడ్డి వినతిపత్రం అందజేసారు. ఆయన వెంట టిడిపి నాయకులు కృష్ణమూర్తి, తిరుమూరు శ్రీనివాసుల రెడ్డి, తుమ్మమోహన్ నాయుడు, దయాకర్, అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# 16న బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ నేతల విస్తృత సమావేశం

## దిశా నిర్దేశం చేయనున్న బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 16న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులతో శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్స్‌లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిది లోని 5 జిల్లాల అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్‌తో పాటు 40 మండలాల పరిధిలోని మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మొదలు జిల్లా, రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరర్లను ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై చర్చించడంతో పాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రణాళిక రూపొందించనున్నారు. బీజేపీకి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో కార్యకర్తల్లో స్తబ్దత నెలకొన్న నేపథ్యంలో వారిని యాక్టివేట్ చేయడమే లక్ష్యంగా బండి సంజయ్ ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పార్లమెంట్ సమావేశాల అనంతరం కరీంనగర్ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తద్వారా గ్రామ, మండల స్థాయిలోని కార్యకర్తలందరిని ఎన్నికలకు సమాయత్తం చేసేలా బండి సంజయ్ ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్నారు. అందులో భాగంగానే ఈ నెలఖరులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దాదాపు 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో కరీంనగర్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు బండి సంజయ్ సిద్ధమవుతున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షుల నుండి పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నేతలంతా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అట్లాగే పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారిని కూడా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అందులో భాగంగా ఒక్కో మండలం నుండి కనీసం వంద మంది కార్యకర్తలను జాబితాను సిద్ధం చేసి వారిని ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించనున్నారు. వేలాది మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నందున అందుకు తగిన వేదికను జిల్లా నేతలు పరిశీలిస్తున్నారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానం ఈ సమావేశానికి తగిన వేదిక అవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. రెండు రోజుల్లో ఈ సమావేశ తేదిని, వేదికను ఖరారు చేయనున్నారు.

# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జడ్‌పీ చైర్ పర్సన్‌గా కోనేరు కృష్ణారావు

### ఎస్‌టీ మహిళను ఎన్నుకోవాలని ఎన్నికల సంఘానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి

### లేకుంటే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కొమురం భీమ్ ఆసిఫాభాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా కోనేరు కృష్ణారావు బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు జడ్‌పీ చైర్ పర్సన్‌గా కొనసాగిన కోవా లక్ష్మీ మొన్న జరిగిన ఎన్నికల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన నేపథ్యంలో జడ్‌పీ చైర్మన్ పదవికీ రాజీనామా చేశారు. దీంతో వైస్ చైర్మన్‌గా ఉన్న కోనేరు కృష్ణారావును చైర్ పర్సన్‌గా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆసిఫాబాద్ జడ్‌పీ చైర్మన్ పర్సన్‌గా ఎస్‌టీ మహిళలను ఎన్నుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఏజెన్సీ ఏరియాలో ఎస్టీ(మహిళ)కు రిజర్వు చేయబడ్డ స్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలిక చైర్మన్‌గా ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్(ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఆదివాసీలకు దక్కిన రాజ్యాంగ హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం ప్రతిచోటా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి మరో ఎస్టీ మహిళను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజ్యాంగబద్ధంగా, చట్టప్రకారం ప్రభుత్వంపై న్యాయపోరాటానికి సిద్ధమవుతామని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# మహాలక్ష్మిపై అవాస్తవ ప్రచారాలు!

### రెవెన్యూ, గ్యాస్ ఏజెన్సీలవద్ద భారీగా పెరిగిన రద్దీ

### ఖరారు కాని నెలకు రూ.2,500, రూ.500కు గ్యాస్

### మార్గదర్శకాల కసరత్తే ప్రారంభం కాలేదంటున్న అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవరుస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం అమలుపై గందరగోళం నెలకొంది. రెవెన్యూ కార్యాలయాలు, ఈ సేవా సెంటర్లు, గ్యాస్ ఏజెన్సీల వద్ద భారీగా రద్దీ పెరిగింది. వివిధ సర్టిఫికెట్లు, ఈకెవైసీ కోసం రోజుల తరబడి కాపలకాస్తున్నారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మేనిఫేస్టోలో పేర్కొన్నట్లగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమకు నెలకు 2,500 రూపాయలు వస్తాయని మహిళలు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇదే సమయంలో ఈ పథకానికి 18 నుండి 55 ఏళ్ల లోపు మహిళలు అర్హులని ప్రచారం జరుగుతోంది. అలాగే ఈ పథకం నుండి లబ్ది పొందాలంటే తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, పాస్ పోర్టు సైజు ఫొటో, కరెంట్ బిల్లు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు తప్పనిసరి అని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో చాలా మంది మహిళలు మీ సేవా, బ్యాంకులు, మండల రెవెన్యూ కార్యాలయాల వద్దకు పరుగులు తీస్తున్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలకు క్యూ కడుతున్నారు. అయితే అదంతా తప్పడు ప్రచారమని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన విధి విధానాలు ఇంకా ఖరారు కాలేదని చెబుతున్నారు. త్వరలోనే మార్గదర్శకాలు వస్తాయని అంటున్నారు. మరోపక్క 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ మరో పథకాన్ని ప్రకటించింది. దీంతో ఈ పథకానికి అర్హులు కావాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని, దీని నమోదుకు చివరి తేదీ ఈ నెలాఖరు అంటూ ప్రచారం జరుగతోంది. దీంతో గ్యాస్ ఏజెన్సీల ముందు జనం బారులు తీరుతున్నారు. దీంతో రోజుల తరబడి గ్యాస్ కంపెనీల ముందు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయితే అటువంటిది ఏమీ లేదని ఈ అపోహలను నమ్మొద్దని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ కేవైసీ పేరుతో అపోహలు సృష్టించి, వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కేవైసీ నమోదు ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరిగే సాధరణ ప్రక్రియ అని, ఈ విషయాన్ని గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు తెలపాలన్నారు. రూ.500 లకు గ్యాస్ సిలిండెరు సరఫరాపై ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని, ఈ పథకానికి, కేవైసీ నమోదుకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు

### సుమారు 300 కోట్ల ట్యాక్స్ గోల్‌మాల్

### కార్యాలయంలో కొనసాగుతున్న తనిఖీలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. అవకతవకలు జరుగుతున్నాయని సమాచారం మేరకు హైదరాబాద్ కరీంనగర్ వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ అధికారులు జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం చేరుకొని తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తనిఖీలలో వ్యాపారులకు కొత్తగా ఇన్వాయిస్‌లు ఇచ్చే విషయంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఆడిటర్ తన అసిస్టెంట్లు నకిలీ ఇన్వాయిసులు వ్యాపారు లకు ఇస్తూ,మెయిల్,ఫోన్ నెంబర్లు మార్పు చేసి ఫేక్ బిల్లులు,రద్దయిన సొసైటీల పేరుతో ఫేక్ బిల్లుల ద్వారా విక్రయాలు అవకతవకలు జరిగినట్లు,డబ్బులు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు.ఈ లావాదేవిలు సుమారు 280 నుండి 300 కోట్ల వరకు అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించారు.

అంతే కాకుండా జిల్లాలోని వ్యాపారుల వద్ద నుండి జిఎస్టీ లావాదేవిల విషయంలో డబ్బులు వసూలు చేయడం నకిలీ పత్రాలు సృష్టించడం వాణిజ్య పనుల శాఖలో డబ్బులు చెల్లించకపోవడం ఇది కొంతకాలం నుంచి నడుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ జాయింట్ కమీషనర్ రవికుమార్,వేణు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఐ లవ్ యూ నాన్న :ఉలిక్కి పడ్డ సభ

**హైదరాబాద్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణశాసనసభలో కొత్తగా ఎంపికై శాసనసభ్యులచేత గురువారం కూడా ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈనెల 9న ప్రమాణస్వీకారానికి గైర్హజరైన వారిని ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ మళ్లీ పిలిచారు. శనివారం 100 మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేయగా 18మంది వివిధ కారణాల వల్ల గైర్హాజరైనారు. మంత్రులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు కూడా తొలరోజు ప్రమాణం చేయలేదు. ఈ రోజు మంత్రులతో పాటు శాసనమండలికి రాజీనామాచేసిన వారు కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ప్రమాణం స్వీకారం చేస్తుండగా ఆయన కూతురు ఐలవ్యూనాన్నా అనడంతో సభఉలిక్కి పడింది.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## బిజెపి ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హామీల అమలు జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడతామని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతిభవన్‌ను స్టడీసర్కిల్‌గా మారుస్తామని హామి ఇచ్చి మరిచారన్నారు. రైతు బంధులో కోత విధించడం సరికాదన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ముందు ప్రమాణం చేయమని ముందే చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామన్నారు.

# ఆరు గ్యారెంటీలకు నిధులు ఇటలీ నుంచి తెస్తారా?

## ఫ్లోర్ లీడర్ ఎవరనేది పార్టీ నిర్ణయిస్తుంది: సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎమ్మెల్యేలు ప్రమాణ చేసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారు? అంటూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇటలీ నుంచి తెస్తారా? లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుంచి తెస్తారా? అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వంతో తమ యుద్ధం మొదలైందన్నారు. కాంగ్రెస్, మజ్లీస్ ఒక్కటేనని విమర్శించారు. అక్బరుద్దీన్ ఓవైసి ముందు తాము ఎట్టి పరిస్థితుల్లో ప్రమాణం చేసేది లేదని, ఆ మాటలకు కట్టుబడి పూర్తిస్థాయి వచ్చిన తరువాత ప్రమాణం చేసినట్లు తెలిపారు. 15 నిమిషాలు ఆగితే హిందువులను చంపేస్తానని చెప్పి వ్యక్తి నాయకత్వంలో ప్రమాణం చేయమని చెప్పామన్నారు. బిజెపి నుంచి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎవరు అనేది పార్టీ నిర్ణయిస్తుందన్నారు. మంచి వ్యక్తికే బాధ్యత అప్పగిస్తుందన్నారు. ఫ్లోర్ లీడర్ ఎవరైనా ఎనిమిది మంది ఎమ్మెల్యేలం కలిసే పని చేస్తామని స్పష్టం చేశారు. తాను ప్రభుత్వాన్ని కూల గొడతానని అనలేదని, ఆ పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. పార్టీ ఆదేశిస్తే ఎంపిగా పోటీ చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానంటూ తన మనసులో మాటను బయటపెట్టారు.

# సలార్ సీజ్ ఫైర్ నుంచి సూరీడే.. రిలీజ్

పాన్ఇండియా స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ యాక్షన్‌థ్రిల్లర్‌సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్.. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..రీసెంట్‌గా విడుదలైన సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్ ట్రైలర్ సోషల్‌మీడియాను షేక్ చేస్తూ సరికొత్త రికార్డులను క్రియేట్ చేసింది. దీంతో సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి.. ఇపుడు దీన్ని మరో మెట్టు పెంచేలా ఈచిత్రం నుంచి సూరీడే.. అనే లిరికల్ సాంగ్‌ను తాజాగా విడుదల చేశారు. లిరిక్స్ హృదయాన్ని హత్తుకు నేలా చేశాయి.. ఒకే ఆత్మ అనేలా ఉండే ఇద్దరు స్నేహితులు గురించి ఈ పాట చెప్పింది., రవి బస్రూర్ సంగీతం అందించారు.. మంచి ఎమోషనల్‌కంటెంట్‌గా ఉంటుందని తెలుస్తోంది.. సెన్సార్ పూర్తిచేసుకుని ఎ సర్టిఫికెట్ అందుకుంది . డిసెంబర్ 22న హోంబలే సంస్థ ఇపుడు ఆడియెన్స్‌కు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని ఇచ్చేందుకు రెడీగా ఉంది. పృధ్వీరాజ్ సుకుమారన్, శ్రుతిహాసన్, జగపతిబాబు కన్పించనున్నారు.



# 'టెనెంట్' ట్రైలర్ రిలీజ్

పొలిమేర 2 వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సత్యం రాజేష్ హీరోగా చేస్తున్న చిత్రం టెనెంట్... మేఘా చౌదరి హీరోయిన్. వై.యుగంధర్ దర్శకత్వంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో ఎస్తేర్ ఓ ముఖ్యపాత్రలో కన్పించనుంది.. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై మోగుల్ల చంద్రశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిరానమత సాహు గారపాటి, దర్శకుడు శివనిర్వాణ, హీరో సుడిగాలి సుధీర్ ట్రైలర్‌ను



విడుదల చేశారు.. శివ నిర్వాణ మాట్లాడుతూ, ఇండస్ట్రీలో నిజాయితీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తే సక్సెస్ తప్పకుండా వస్తుందన్నారు.. అందుకు నిదర్శనం సత్యం రాజేష్, సుడిగాలి సుధీరే అని అన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో సత్యం రాజేష్ మాట్లాడుతూ, కథ, దర్శకుడు కథను చెప్పిన విధానం ఎంతోనచ్చిందన్నారు.అన్ని ఎమోషన్స్ ఉన్నాయన్నారు. ఆ ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. నిర్మాత సినిమాను ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా నిర్మించారని తెలిపారు. అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. దర్శకుడు ఎంతోప్రతిభతో తెరకెక్కించారని అన్నారు.అందరూ సొంత సినిమాగా భావించి సపోర్ట్‌చేశారన్నారు.




# 'డంకీ' ఫస్ట్‌షో.. చూసేందుకు పూనేకు అభిమానులు...

షారూక్ ఖాన్ తాజా చిత్రం డంకీ... కోసం అభిమానులు ఎంతో వెయిట్ చేస్తున్నారు. సినిమా అనౌన్స్‌మెంట్ రోజు నుంచి సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి.. డంకీ డ్రాప్ అంటూ సినిమా పాటలు , ట్రైలర్, వీడియోతో రోజురోజుకీ ఈ అంచనాలు ఒక్కోమెట్టు పెరుగుతూ వచ్చాయి. వివిధ దేశాల్లో షారూక్ అభిమానులు తన అభిమానాన్ని చాటుకుంటూ వస్తున్నారు. ఈక్రమంలో కొందరు అభిమానులు విదేశాల నుంచి ఇండియాకు డంకీ సినిమా ఫస్ట్‌డే ఫస్ట్‌షోను ఎస్ఆర్‌కె పూనే టీమ్‌తో కలిసిచూడటానికి రావటం విశేషం..డంకీ సినిమా కోసం అభిమానులు ఎంత ఆతృతగా వెయిట్ చేస్తున్నారో అర్థమవుతోంది.. ఇలాంటి అభిమానులు అందర ఒకచోటకు చేరి కథను ఆస్వాదించానికి డండీ రూపంలో చక్కటి అవకాశం ఏర్పడింది. ఎస్ఆర్‌కె పూనే టీమ్‌తో కలిసి 100 మంది ఫారిన్‌ఫ్యాన్స్ ఇండియా వచ్చి డంకీ ఫస్ట్‌డే ఫస్ట్‌షోను చూడబోతున్నారని మేకర్స్ తెలిపారు.



# గ్యాంగ్‌స్టర్ ఫిల్మ్‌గా 'రాక్షస రాజా'

పవర్‌హౌస్ యాక్టర్‌రానా, క్రియేటివ్ డైరెక్టర్ తేజ కాంబినేషన్‌లోవచ్చిన నేనే రాజునేనే మంత్రి..బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాక్షస రాజా తో మరోసారి ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగాఉన్నారు.. గ్లిప్పింగ్ కథనం, పవర్‌ఫుల్ పెర్ఫామెనన్సలతో గొప్ప ప్రశంసలు పొందిన ఈ పవర్‌ఫుల్ కాంబో రీయూనియన్ కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. క్రిటిక్స్ ఆసక్తిగా ఎదురుచూశారు. వారి అంచనాలకు తగ్గట్టుగా ఈచిత్రం క్రైమ్ వరల్డ్‌ని ఎక్స్‌ప్లోర్ చేస్తూ ఇంటెన్స్



ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా అద్భుతమైన సమ్మేళనం ఉండబోతోందని యూనిట్ ప్రామిస్ చేసింది.. రానా పుట్టినరోజు సందర్భంగా ఈ టైటిల్‌ను పవర్‌ఫుల్ పోస్టర్ ద్వారా అనౌన్స్‌చేశారు. ఇందులో రానా తన భుజంపై భారీ తుపాకీని పట్టుకుని మరోభుజంపై బుల్లెట్లతో కన్పించారు.. విభూది తిలకం ధరించి నోటిలో సిగార్‌తో వైల్డ్‌గాకన్పించారాయన. ఈచిత్రం తెలుగు సినిమా పరిశ్రమలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయటానికి సిద్ధంగాఉందని తెలిపారు. త్వరలోమరిన్ని వివరాలను వెల్లడించనున్నారు.

# అడివి శేష్ యాక్షన్ డ్రామా ఫస్ట్ క్యారెక్టర్ పోస్టర్

అడివి శేష్, శ్రుతిహాసన్ మెగాపాన్ ఇండియా యాక్షన్ డ్రామా నుంచిమేకర్స్ గురువారం సెన్సేషనల్ ఫస్ట్‌ఇమేజ్‌ను విడుదల చేశారు.. ఈసినిమా టైటిల్ అడివి శేష్ గ్లిప్పింగ్ క్యారెక్టర్ రివీల్ పోస్టర్‌తో డిసెంబర్18న విడుదల కానుంది... ఫస్ట్‌ఇమేజ్‌లో తీక్షణమైన చూపులతో, ముఖాన్ని బ్లాక్ స్కార్ఫ్‌తో కప్పుకుని చాలా ఇంటెన్స్‌లుక్‌లో అడివి శేష్ కన్పించారు. ఆయన కుడి చెవిలో బంగారుపోగులు, అతని నుదిటిని కప్పిఉన్న లాంగ్ లాక్స్ లుక్‌కు స్టైల్, స్వాగ్‌ని జోడించాయి. ఈచిత్రంలో హీరోయిన్ శ్రుతిహాసన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అడివి శేష్‌ఫస్ట్‌లుక్ చిత్రాన్ని పోస్ట్ చేశారు.. అడివి శేష్ 2022లో చేసిన మేజర్ ఉన్నికృష్ణన్ బయోపిక్ మేజర్ బ్లాక్‌బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు.. ఇపుడు చేస్తున్న మెగా ప్రాజెక్టు అడివి శేష్‌కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది.. హిందీ, తెలుగు భాషల్లో చిత్రీకరిస్తున్నారు. ప్రతి భాష సంస్కృతిని బట్టి దీన్ని విభిన్నంగా ట్రీట్ చేస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాలు త్వరలో జేస్తామన్నారు.



# సాయితేజ్‌కు గోల్డెన్ ఇయర్...

మెగా సుప్రీమ్‌హీరో సాయితేజ్,సంయుక్త మీనన్ హీరోహీరోయిన్లుగా వచ్చిన సినిమా విరూపాక్ష...కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించారు. ఈసినిమా సాయితేజ్ కెరీర్ మొదటి 100 కోట్లు కలెక్ట్‌చేసిన సినిమాగా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. ముఖ్యపాత్రలు పోషించిన రాజీవ్ కనకాల, సోనియాసింగ్, రవికృష్ణతోపాటు అజనీష్ లోకనాథ్ అందించిన మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. 2023లోరిలీజ్‌అయి బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.. థియేటర్‌లో రిలీజ్ అయి బ్లాక్‌బస్టర్‌గా నిలిచి నెట్ ఫ్లిక్స్‌లో దుమ్మురేపింది.



# తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి దృష్టికి 'మా-ఎపి' ప్రతిపాదనలు



తెలంగాణ ప్రభుత్వ నూతన సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ తరపున కొన్ని ప్రతిపాదనలు పంపినట్టు 'మా-ఎపి' వ్యవస్థాపకుడు,దర్శకుడు దిలీజ్ రాజా తెలిపారు.. నూతనంగా తెలంగాణ ప్రభుత్వంలో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారికి అభినందనలు అని పేర్కొన్నారు. తెలంగాణలో సినిమాలు నిర్మిస్తున్న నిర్మాణ సంస్థలు కోటి రూపాయల సబ్సిడీని ప్రకటించాలని ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. తెలుగుసినిమాలు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో విడుదల అవుతున్న నేపథ్యలో జిఎస్టీ మినహాయింపు కూడ నిర్మాతలకు వర్తించేలా తెలంగాణ కొత్త ప్రభుత్వం జివోను జారీ చేయాలని విజ్ఞప్తిచేశారు.. తెలంగాణలో అధికారికంగా ఉన్న 485 సినిమా హాల్స్‌లో ఆంధ్రాలోని 1097 థియేటర్లలో చిన్న సినిమాలను కూడ ప్రతినెలలో ఒక వారం రోజులు విధిగా ప్రదర్శించాలనే నిబంధనను పరిశీలించాల్సిందిగా కోరినట్టు తెలిపారు.. సినిమా నిర్మాణ వ్యయం భారీగా పెరిగిన నేపథ్యంలో నిర్మాతల వెసులుబాటు కోసం ఆంధ్ర, తెలంగాణ నిర్మాణ సంస్థలు కోటిరూపాయల సబ్సిడీని ప్రకటించేలా సినిమాటోగ్రఫీశాఖ మంత్రితో కలిసి తెలంగాణ నూతన సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలుజరుపుతామని దిలీజ్‌రాజా పేర్కొన్నారు. వినోదం అందిరికీ అవసరం కావటంతో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సినిమాల నిర్మాణాలకు తగిన రాయితీలు అందజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తంచేశారు.




## హారర్ మూవీ అంటే భయపడ్డా..

ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది: ఖుషీ రవి

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం... ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు.. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు నటించారు.. ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ ఖుషీరవి మీడియాతో మాట్లాడారు.



**పిండం ..ప్రయాణం ఎలా మొదలైంది?**

మొదట నేను కథ విన్నపుడు మేరీ అనే ఆ తల్లిపాత్ర చేయటం కరెక్టేనా అన్పించింది.. ఇది నా మొదటి తెలుగు సినిమా.. అయితే ప్రయోగాలు చేటం ఇష్టం... ఛాలెంజిగ్‌గా తీసుకుని ఈసినిమా చేశాను. మేరీగా నన్ను ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంఉంది.. అలాగే తెలుగులో రుద్ర అనే మరో సినిమాచేస్తు న్నాను.. అందులో నేను ట్రాన్స్‌జెండర్ పాత్ర పోషిస్తున్నాను.. ఇలా చాలెంజింగ్ పాత్రలు చేయటాన్ని నేను ఎక్కువ ఇష్టపడతాను. పాత్రకి ప్రాధాన్యత ఉంటే కమర్షియల్ సినిమాలు కూడ చేస్తాను.

**హారర్ జానర్ చిత్రాలపై మీ అభిప్రాయం?**

దియా దర్శకుడు అశోక్ గారిని నేను గురువుగా భావిస్తాను.. ఆయన నాకు విభిన్న జానర్లలో చిత్రాలుచేయాలని చెప్పారు.. నేను దాన్ని నమ్మి విభిన్న జానర్ సినిమాలుచేస్తున్నాను... ఒకే తరహా చిత్రాలు చేసినా ప్రేక్షకులకు బోర్ కొడుతుంది.. హారర్ సినిమా అంటే మొదట కాస్త భయపడ్డాను.. కానీ చిత్రీకరణ సమయంలో ఎలాంటి భయం లేకుండా నటించాను..

**మీ పాత్ర కోసం ఏమైనా హోంవర్క్ చేశారా?**

నేను మనుషులను ఎక్కువగా గమనిస్తూఉంటా.. ఒక పాత్రలో నటించటం కంటే, సహజంగా ఆపాత్రలా ప్రవర్తించటానికి ప్రయత్నిస్తా.

**శ్రీరామ్, ఇతర నటీనటులతో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

శ్రీరామ్‌గారితో కలిసి నటించటం ఎంతో సంతోషంగా ఉంది.. ఆయన నటించిన చిత్రాలు చూశాను.ఆయన పెద్ద నటుడు కదా ఎలా ఉంటారో అనుకున్నాను.కానీ ఆయన సెట్‌లో అందరితో ఎంతో సరదాగాఉంటారు. నేను శ్రీరామ్ గారి నుంచిఎంతో నేర్చుకున్నాను..

# 'తికమకతాండ' ముచ్చట్లు

ఊరందరికీ మతిమరుపు అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులముందుకు వస్తున్న చిత్రం 'తికమకతాండ'.. ఆఊరికి ఒక అమ్మవారు ఉండటం, అమ్మవారి విగ్రహం మాయం అవటం తిరిగి ఊరువారు ఆ విగ్రహాన్ని పట్టుకున్నారా? లేదా? అనేది కథాంశం.. ఈమూవీనుంచి ఇప్పటి వరకు వచ్చిన ఫస్ట్‌లుక్, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింద.. నిర్మాత తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, ట్విన్స్ రామ్ హరి హీరోలుగా కొత్త ప్రయోగంతో ఈసినిమాను తెరకెక్కించటం జరిగిందన్నారు.మతిమరుపుతోఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో అందిరికీ తెలిసిందే అని, ఒక కొత్త కాన్సెప్ట్‌ను తీసుకున్నామన్నారు. కామెడీగా ఉంటూనే ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమా అన్నారు.యాని, రేఖ నిరోషా ఈసినిమాలో హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు వెంకట్ తనను నమ్మి అవకాశం ఇచ్చిన నిర్మాత తిరుపతి శ్రీనివాస్‌గారికి ధన్యవాదాలు అన్నారు. మా సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు.



# పిల్లల్ని విహారయాత్రకు పంపుతున్నారా?



డిసెంబరు నెల వచ్చిందంటే చాలు.. పాఠశాల చిన్నారులకు విహార, విజ్ఞాన యాత్రలు మొదలవుతాయి. వీటికి వెళ్తామని పిల్లలు మారాం చేస్తారు. తల్లిదండ్రులేమో అక్కడెలా ఉంటారో, అనుకోని ప్రమాదాలేమైనా చుట్టుముడతాయేమో అన్న సందేహాలతో కాదనదేస్తారు. దీంతో నొచ్చుకోవడమే కాదు.. భవిష్యత్తులో సొంత నిర్ణయాలు తీసుకోవడానికీ వెనకాడతారు. అలా కాకూడదంటే ఈ జాగ్రత్తలు చెప్పి పంపించండి. భద్రంగా తిరిగి వస్తారు. పిల్లల్ని ఏ ప్రాంతాలకు తీసుకెళ్తున్నారో? అక్కడ సౌకర్యాలు ఎలా ఉంటాయో అన్నీ ముందే తెలుసుకోండి. వారు వెళ్లే చోట ఉండేఅత్యవసర నంబర్లూ, దగ్గర్లో ఉండే మీ సన్నిహితుల వివరాలూ వంటివి అందుబాటులో ఉంచుకోండి. ఇవన్నీ మిమ్మల్ని కుదుట పరుస్తాయి.

- ఇక, చిన్నారుల విషయానికి వస్తే.. వారికి కొత్త ప్రదేశంలో ఎలా ఉండాలి? నలుగురితో ఎలా వ్యవహరించాలి? ఆపత్కాలంలో ఎలా స్పందించాలి. వంటివన్నీ ముందే తెలియజేయండి. ఇలా చేస్తే అక్కడికెళ్లాక ఇబ్బందిపడకుండా ఉంటారు.
- సాధారణంగా పిల్లలు చిన్న చిన్న బహుమతులకూ తినుబండారాలకూ ఆకర్షితులవుతారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వాటిని తీసుకోవద్దనీ, ఇతరులు చెప్పే మాటల్ని నమ్మొద్దనీ.. ఏమున్నా ఉపాధ్యాయులతో పంచుకోవాలనీ చెప్పండి. ఇలాంటి పరిస్థితులు తలెత్తితే అప్రమత్తంగా ఉంటారు.
- కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు..ఎక్కడో ఒకచోట సరదాగా సమయం గడుపుతుంటారు. అలా అక్కడే ఉండిపోవద్దనీ, ఒంటరిగా ఎక్కడికీ వెళ్లొద్దనీ చెప్పండి. వారు ఏం చేసినా సమూహంలోనే చేయాలనే విషయాన్నీ, లేదంటే ముంచుకొచ్చే ప్రమాదాలనూ వివరించండి. అర్థం చేసుకుంటారు.
- బయటకు వెళ్లినప్పుడు అక్కడి వాతావరణం, పరిసరాలు శుభ్రంగా ఉండకపోవచ్చు. ప్రాథమిక ఆరోగ్య సూత్రాలను చెప్పి వాటిని పాటించమనండి. ఈ రోజుల్లో పిల్లలు ఫోనుల్లో నంబర్లు సేవ్ చేసుకుంటారు. తప్ప అడిగితే చెప్పలేరు. వీలైతే వారికి అత్యవసరంగా చేయాల్సిన నాలుగు నంబర్లను చిన్న పుస్తకంలో రాసివ్వండి. రెండింటిని గుర్తుండిపోయేలా బట్టీపట్టించండి. అత్యవసర సమయంలో ఉపయోగపడతాయి. ❑

# ‘ఆదివానం’ నుంచి అధికార మార్గం..

**గత ముప్పై ఐదేళ్ల క్రితం ఆదివాసుల సమస్యలను ఎదిరించడానికి అడవిబాట పట్టిన ‘ఆమె’ నేడు అధికార పక్షంలో ఒక ముఖ్యమైన పాలనాదీశురాలు. తెలంగాణ రాజకీయ చరిత్రలో ఆమె మకుటం లేని మహారాణిగా నిలిచింది. నేటి ప్రజా ప్రభుత్వంలో ఆమె తెలంగాణ కేబినెట్ మంత్రి. ఆమె పేరే ధనసరి అనసూయ అలియాస్ సీతక్క. డిసెంబర్ 7న మూడో శాసన సభలో కొలువుదీరిన ఆమె. ఎల్‌బి స్టేడియంలో హర్షద్వానాల మధ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ శాసనసభలోనే ఇప్పటివరకు సీతక్క తొలిఆదివాసీ మంత్రి కావడం విశేషం.**



ములుగు ప్రజలకేకాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీతక్కగా సుపరిచితమైన డాక్టర్ ధనసరి అనసూయ రాజకీయ రంగంలో అంచెలు అంచెలుగా ఎదుగుతూ ఇప్పుడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా కొలువుదీరారు. డాక్టర్ అనసూయ నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టింది. ఆదివాసీ కోయతెగకు చెందిన ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు దగ్గరలోని జగ్గన్నగూడెంలో ధనసరి సమ్మక్క, సమ్మయ్య దంపతులకు 1971, జులై 9న జన్మించింది. బాల్యం నుంచి బాగా చదుకోవాలని పట్టుదలతో బడికి వెళుతున్న సందర్భంలో ఆమెకు కొన్ని ఆటంకాలు వెంబడించాయి. తన 14 ఏళ్ళ వయసులోనే అన్నయ్య సాంబయ్యను పోలీసులు అకారణంగా ఎన్ కౌంటర్ చేశారు. ఈ సంఘటనతో కలత చెందిన ఆమె ప్రజా వ్యతిరేక శక్తులను ఎదిరించడానికి 1988లో అన్నల బాట (అడవిదారి) పట్టింది. అప్పుడే ఆమె అడవిలో ‘సీతక్క’గా మారిది. కొన్నాళ్ళ తర్వాత పోలీసుల చేతికి చిక్కి కొద్ది రోజులు జైలు జీవితం గడిపింది.

జైలు నుండి విడుదలయ్యాక ఇంటర్, డిగ్రీ దూరవిద్య ద్వారా పూర్తి చేసుకొని అప్పుటి పరిస్థితులను బట్టి మళ్ళీ బుల్లెట్ పట్టింది. వార్ ఉద్యమంలో కమాండర్ స్థాయికి ఎదిగింది. తన సహచరుడు అయిన కొత్తగూడ మండలం మోకాళ్లపల్లికి చెందిన కుంజా రామును పెళ్లి చేసుకుంది. కుమారుడు సూర్య జన్మించాక అమ్మమ్మ ఇంట్లోనే పెట్టి ఉద్యమాన్ని, కుటుంబాన్ని వేరుగా చూసింది. 2001లో బుల్లెట్‌ను వీడి ప్రజా జీవితంలోకి ప్రవేశించింది. తన కుటుంబాన్ని చూసుకుంటూనే ప్రజా సమస్యల పరిష్కారానికి బ్యాలట్ వైపు మొగ్గు చూపింది. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు ములుగు (ఎస్టీ) టికెట్‌ను సీతక్కకు కేటాయించారు. రాజకీయ అనుభవంలేని కారణంగా తిలిసారిగా (2004) ఓడిపోయింది. 2009లో మహా కూటమి నుండి తన నియోజకవర్గంలోని ప్రజలందరికి చేరువై ఎమ్మెల్యేగా గెలిచి ప్రతిపక్షంలోనూ ప్రజా పోరాటాన్ని కొనసాగించింది. తెలంగాణ అసెంబ్లీలో ఆదివాసీల తరపున అటవీ హక్కులు, గూడేం అభివృద్ధి గురించి ప్రశ్నించే గొంతుకగా మారింది. మరోవైపు ఎల్‌ఎల్‌బి చదువు పూర్తి చేసుకుంది. 2017 కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతక్కకు ఎఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ ఎఐసిసి కమిటీలో కార్యదర్శిగా నియమించారు. తను రాజకీయ జీవితాన్ని అనుభవిస్తూ న్యాయశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (ఎల్‌ఎల్‌ఎం) చదువుకున్నారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచినా ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వచ్చింది. మొక్కవోని దీక్షలాగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ మరోపక్క ఉస్మానియా యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్‌లో ‘తెలంగాణకు గొత్తి కోయలు వలస రావడానికి గల సామాజిక అంతరాలు’ అనే అంశం మీద పి.హెచ్.డి పట్టా పొందినారు. ఎమ్మెల్యేగా ఉంటూ డాక్టరేట్ పొందిన తొలి ఆదివాసీ మహిళ మరియు డాక్టర్ సీతక్కగా రికార్డ్ సొంతం చేసుకున్నారు. 2019-20 మధ్య కరోనా మహమ్మారికి అకాలవికలమైన ఆదివాసరులు మంగపేట, వెంకటాపురం పరిధిలోని అడవిలో నిరాశ్రయులుగా మిగిలారు. బంధాలు బంధుత్వాలు తెగిపోయిన పరిస్థితుల్లోనూ ‘నేనున్నా’ నంటూ కాలినడక నడుస్తూ గోత్తికోయలను ఆదుకున్నది ఈ సీతమ్మ. ఈ ఏడాది ఆగస్టులో భారీ వర్షాలకు ములుగు నియోజవర్గంలోని ఏటూరునాగారం మండలం మల్యాల, కొండాయి, దొడ్ల తదితర ఆదివాసీ గ్రామాలు నీట మునిగినవి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్ష నాయకురాలి హోదాలోనూ పునరావాస సేవలు స్వశక్తితో అందించారు. ప్రభుత్వం నుండి ఆదివాసులకు ఎలాంటి సహాయం అందలేదు. తన నియోజక పరిధిలోని కొన్ని ఏజెన్సీ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్,స్టడీ మెటీరియల్, ఎగ్జామ్స్ మెటీరియల్ పంచి పెట్టారు. అక్కడి జనాలని కదిలిస్తే మా తరంలో కాకతీయుల ఆరాచకాలపై తిరగబడ్డ వీరవనితలు సమ్మక్క సారక్కలను చూడలేదు కాని ప్రజా సమస్యలపై వీరోచితంగా పోరాడుతూ నేడు తెలంగాణ సేవకురాలిగా నిలిచిన సీతక్కను చూడటం తమ అదృష్టంగా భావిస్తున్నామ’ని ఆదివాసులు, గిరిజనేతరులు సైతం పేర్కొనటం విశేషం. ‘తెలంగాణ మంత్రిమండలిలో ఇటీవల సీతక్క పంచాయతీ రాజ్, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి విధులు స్వీకరించారు. భవిష్యత్తులోనూ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో యావత్తు తెలంగాణ ప్రజలకు సేవ చేస్తారని ప్రత్యేకించి గిరిజనలు హక్కులకు భరోసా కల్పిస్తారని ఆశిద్దాం.




- గుమ్మడి లక్ష్మీనారాయణ

# బీరపొట్టు కారప్పొడి



**కావల్సినవి:** బీరపొట్టు - రెండు కప్పులు సెనగపప్పు-మినపప్పు, నువ్వులు - పావుకప్పు చొప్పున ఇంగువ- చిటికెడు, ఎండుమిర్చి - ఐదారు (కావాలనుకుంటే ఇంకొన్ని వేసుకోవచ్చు.) చింతపండు- కొద్దిగా, వెల్లుల్లి రెబ్బలు - ఐదారు, కరివేపాకు - పది ఆకులు, నూనె - పావుకప్పు, ఉప్పు, తగినంత.

**తయారీ విధానం:** బాణలిలో రెండు చెంచాల నూనె వేడిచేసి బీరపొట్టును పచ్చివాసన, నీరు పోయేంత వరకూ వేయించుకోవాలి. ఇప్పుడు నువ్వుల్ని నూనె లేకుండా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అదే బాణలిలో మిగిలిన నూనె వేడిచేసి సెనగపప్పు, మినపప్పు, ఇంగువా, ఎండుమిర్చి వెల్లుల్లి రెబ్బలు, చింత పండు, కరివేపాకు వేయించుకుని పొయ్యి కట్టేయాలి. ముందుగా బీర పొట్టును మిక్సీలో మెత్తని పొడిలా చేసుకోవాలి. తరవుకు సెనపప్పు, మినపప్పు, ఎండుమిర్చీ, వెల్లుల్లీ, కరివేపాకు, ఇంతపండు, తగినంత ఉప్పు మిక్సీలో వేసు కుని పొడిలా చేసుకోవాలి. ఈ కారాన్ని చేసిపెట్టుకున్న బీర పొట్టు పొడిలో వేసి కలిపితే సరి పోతుం ది. ఈ పొడిని వేడి వేడి అన్నం, నెయ్యితో కలిపి తింటే రుచిగా ఉంటుంది. ఇది వారం వరకూ నిల్వ ఉంటుంది. ❑

# అతిగా పంచుకుంటున్నామా !

**ఈ డిజిటల్ యుగంలో గోప్యత పాటించడం కష్టమవుతోంది. కొంతమంది వారి వ్యక్తిగత విషయాలు, భాగస్వామితో వాళ్ల అనుబంధాన్ని సోషల్‌మీడియాలో అతిగా పంచుకుంటున్నారు. ఇలాంటి అలవాట్లు భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులకు కారణమవుతాయంటున్నారు నిపుణులు..**



- కొందరు తరచూ వారికి సంబంధించిన విషయాలను సోషల్ మీడియాలో పోస్టు చేసి, లైక్స్, కామెంట్లు ఎన్ని వచ్చాయో, ఎవరేమంటున్నారోనని మాటిమాటికీ చెక్ చేసుకుంటుంటారు. ఇలాంటి వారు ఎదుటి వారి అభిప్రాయాలను బట్టి వాళ్ల బంధాన్ని అంచనా వేసుకుంటుంటారు. ఈ ఆలోచనా తీరు చక్కని బంధం బీటలు వారడానికి కారణం అవుతోంది.
- ఇలాంటి సంస్కృతి ఇతరులతో ఒక రకమైన పోలిక, పోటితత్వ వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. తమ బంధాన్ని అందరికీ ఒక పర్‌ఫెక్ట్, సంతోషకరమైన జంటగా చూపించాలనే తాపత్రయం ఉంటుంది. కొందరు తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు ఉండాలనీ ఇటువంటివి చేస్తున్నారు. మరికొందరైతే తమ బంధంలోని ఎత్తుపల్లాలను ముక్కూమొహం తెలియనివారికి చెప్పి.. వాళ్ల నుంచి సలహాలు, సానుభూతి ఆశిస్తున్నారు. ఇది ఏమాత్రం మంచి మార్పుకాదు. వ్యక్తిగత విషయాలు పోస్ట్ చేయటానికి ఎటువంటి హద్దులూ పెట్టుకోకుండా ఇలా చేయడం వల్ల సంతోషంగా ఉన్న బంధాన్ని చేజేతులా విచ్ఛిన్నంచేసుకున్నవారు అవుతారు.
- కొందరు తమ పాత స్నేహితులకు.. ప్రస్తుత వీరి జీవితం ఎలా ఉందో తెలియజేయాలనే ఉద్దేశంతో కూడా ఇలా అతిగా పంచుకుంటుంటారు. ఇవన్నీ తమ వ్యక్తిగత విషయాలని తెలియనివారికి తెలియచెప్పి కోరి కష్టాలు తెచ్చుకున్నట్టు అవుతుంది. అందుకే సోషల్ మీడయాలో వ్యక్తిగత జీవితం గురించి పంచుకునేటప్పుడు కచ్చితమైన హద్దులు నిర్మించుకోండి. ❑

# ఉల్లిపొట్టుతో ఆరోగ్యం..



**ఇంట్లో వంటచేసేటప్పుడు కచ్చితంగా ఉల్లిపాయ వేయాల్సిందే. తర్వాత వాటి పొట్టుని పారేస్తాం. కానీ దాంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోనాలూ ఉన్నాయి. అవేంటో చూసేద్దాం.**

- కొన్ని సార్లు అలర్జీల కారణంగా పాదాలు దురద పెడుతుంటాయి. అలాంటప్పుడు ఉల్లి, వెల్లుల్లి పొట్టును గోరువెచ్చని నీటిలో వేసి పాదాలను ఆ నీటిలో ఉంచితే చాలు. దీనిలోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి.
- చాలామందిలో నిద్రలేమి సమస్య ఉంటుంది. దాన్ని తగ్గంచడానికి ఉల్లిపొట్టు ఉపయోగపడుతుంది. దీనిలోనూ పోషకాలూ, ఖనిజాలూ నిండుగా ఉంటాయి. ఒక కప్పు నీటిని వేడి చేసి అందులో ఉల్లిపొట్టు వేసి మూడు నిమిషాలు మరగనివ్వాలి. అందులో కాస్త నిమ్మకాయరసం, తేనె జోడించి ఆరోగ్యకరమైన టీని ఆస్వాదించవచ్చు.ఇది ఇంద్రియాలను శాంతపరిచి, కమ్మని నిద్రని అందిస్తుంది. ఆ. పొట్టు మరిగించిన నీళ్ల క్రిమిసంహారకంగా పనిచేస్తాయి.

గొంతులో నొప్పి, మంటను తొలగిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. గొంతు ఇన్‌ఫెక్షన్లు రావు. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త ‘చెలి’ కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫోటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**

**ఎడిటర్, వార్త (చెలిడెస్క్),**
**396, డిబిఆర్ మిల్స్‌రోడ్,**
**లోయర్‌ట్యాంక్‌బండ్,**
**హైదరాబాద్- 500080.**
**మెయిల్ :**
cheli@vaartha.com

# ముఖాన్ని మెరిపించే సబ్జా గింజలు



**సబ్జాగింజలు ఆరోగ్యాన్నే కాదు.. అందాన్నీ పరిరక్షిస్తాయి. ఒమెగా ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉండే ఈ గింజలు ముఖాన్ని మెరుపులీనేలా చేస్తాయి.**

రెండు చెంచాల పాలల్లో కాసిని సబ్జా గింజలను వేసి అరగంట నాననివ్వాలి. తర్వాత వాటికి చెంచా తేనె కలిపి మెత్తగా అయ్యేలా మిక్సీ పట్టుకోవాలి. ముఖాన్ని శుభ్రపరిచి ఈ మిశ్రాన్ని రాయాలి. పది నిమిషాలు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడగాలి. వీటిలో ఉండే విటమిన్ ఇ, పాలీఫినాల్స్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు ముఖంపై మచ్చలు, కంటి కింద నల్లని వల యాలను తగ్గస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా కాపాడతాయి. వారానికొకసారి వేసే ఆ మాస్క్ ముఖాన్ని మెరిసేలా చేస్తుంది.

**కలబందతో...** రెండు చెంచాల సబ్జా గింజలను పావుకప్పు గోరువెచ్చని పాలల్లో అరగంట నాననివ్వాలి. ఇందులో చెంచా చొప్పున తేనే, కలబంద గుజ్జు, నిమ్మరసం కలిపి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు ముఖాన్ని శుభ్రం చేసి.. బ్రష్‌తో ఈ మిశ్రాన్ని రాయాలి. ఆపై 20 నిమిషాలాగి మర్దనా చేస్తూ, గోరువెచ్చని నీటితో కడిగేయాలి.

ఈ మాస్క్‌తో మృతకణాలు తొలగుతాయి. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న తేనె చర్మాన్ని ఆరోగ్యంగా మృదువుగా మారిస్తే, కలబంద మచ్చలను దూరం చేసి ముఖానిక అద్దంలాంటి మెరుపునిస్తుంది. నిమ్మరసంలోని సి విటమిన్ చర్మానికి మెరుపుతో పాటు స్కిన్‌టోన్‌నూ మెరుగుపరుస్తుంది.యాంటీబయాటిక్‌గా పనిచేసి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ❑

# సనాతన ధర్మం ఉత్తమ మార్గం !

**అన్ని ధర్మములు కంటే** సనాతన ధర్మం గొప్పది మానవ జీవితం విలువలు గురించి ప్రభోదించే ప్రధాన సందేశం ఈ సనాతన ధర్మం ఈ నడవడికను అనుసరించడంతో ఉత్తమ సుగుణాలు అలవర్చుకోవాలి. అందుకే మానవుడు అందరూ మసలుకోవాలి. అప్పుడే ఈ జీవితానికి సార్థకత అని గ్రహించాలి. విలువైన మానవ జీవితం యొక్క విలువలు తెలుసుకోవాలి. ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదు. అని అందరూ గ్రహించాలి. శాశ్వతం కాని ఈ దేహంపై మోహం ఎందులకు ఇతరుల



నాతన ధర్మం పాటించాలి దైనందిక జీవనంలో మానవుడు సత్య, ధర్మ, శాంతి, ప్రేమలతో ప్రతి నిత్యం మసలుకోవాలి. సానతన ధర్మంతో ప్రతి నిత్యం ఉండడం మానవుడు అలవాటు చేసుకోవాలి. ఇతరుల క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దానగుణం కలిగి ఉండాలి. ఇతరులు క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దాన గుణం కలిగి ఉండాలి. అట్టివారు విశ్వ వ్యాప్తంగా కీర్తింపబడతారు. మహనీయులు చరిత్ర సనాతన ధర్మంతో ముడిపడి వున్నది. మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది. మానవత్వంతో సేవ కోసం మనం కొంత సమయం కేటాయించాలి. తన స్వార్థం, తన వారు, తన అనేది వదులుకోవాలి అన్న నగ్న సత్యం సనాతన ధర్మం మనకు ప్రభోదిస్తుంది. మహనీయులు స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస బోధనలలో మనకు ఇవే కనిపిస్తాయి. వినిపిస్తాయి. సర్వ ధర్మములలో సనాతన ధర్మం ఒకటి. ధర్మరాజు సనాతన ధర్మం పాటించి లోకానికి ధర్మరాజు అయ్యాడు. సత్యం పాటించిన వారందరూ సానతన ధర్మం విశిష్టత తెలుసుకోగాలిగారు. అట్టి సనాతన ధర్మం మనం కాపాడాలి. హిదూ సంస్కృతికి నిదర్శనం సనాతన ధర్మం.

- ఎల్ ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం



## కెరీర్ చివరి టెస్ట్‌మ్యాచ్‌లో వార్నర్ టాప్ రికార్డ్

**పెర్త్:** మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోభాగంగా పెర్త్ వేదికగా పాకిస్థాన్ జట్టుతో జరిగిన తొలి టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్ జట్టు పైచేయి సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ డేవిడ్ వార్నర్ 26వ టెస్ట్ శతకంతో విజృంభించింది. 211 బంతుల్లో 164 పరుగులుచేసి వార్నర్ రికార్డు సృష్టించాడు. వీటిలో 16 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు కూడా ఉన్నాయి. తొలిరోజు ఆటముగిసే సమయానికి 85 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 346 పరుగులుచేసింది. వార్నర్‌శతకానికి ఉస్మాన్ క్వాజా 41, స్టీవ్‌స్మిత్ 31, ట్రావిస్ హెడ్ 40పరుగులతో ఓమోస్తరు ఇన్నింగ్స్ తోడయ్యాయి. ఆసీస్ తొలిరోజే భారీ స్కోరుచేసింది. ఆటముగిసే సమయానికి మిచెల్ మార్ష్ 15, అలెక్స్ కానయరీ 14 క్రీజ్‌లో ఉన్నారు. పాక్ బౌలర్లలో అమీర్‌జమాల్ రెండువికెట్లు, షాహీన్ ఆఫ్రిది, ఖుర్రమ్ షెహజాద్, ఫహీఫ్ అష్రాఫ్‌లు తలో వికెట్‌తీసారు. తన కెరీర్ చివరిదశలో డేవిడ్ వార్నర్ శతకంతో రికార్డు సృష్టించాడు. డబుల్ సెంచరీదిశగా వెళ్లిన వార్నర్ ఇమామ్ ఉల్‌హక్‌కు క్యాచ్ ఇచ్చి 164 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలుచేసిన క్రికెటర్‌గా మొదటిస్థానంలో నిలిచాడు. డేవిడ్ వార్నర్ 49, సచిన్ టెండూల్కర్ 45, క్రిస్‌గేల్ 42, సనత్‌జయసూర్య41, మాథ్యూ హేడెన్ 40, రోహిత్‌శర్మ 40 సెంచరీలుచేసారు. ఇక ఆసీస్ తరపున టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాళ్ల జాబితాలో రికీపాంటింగ్ 13,378, అలెన్‌బోర్డర్ 11174, స్టీవ్‌వా 10,927, స్టీవ్‌స్మిత్ 9351, డేవిడ్ వార్నర్ 8651, మైఖేల్ క్లార్క్ 8643 పరుగులుచేసిన రికార్డు ఉంది.

# ఇంగ్లండ్ మహిళల జట్టుపై భారత్ ఆధిపత్యం




## తొలిరోజు ఏడు వికెట్ల నష్టానికి 410 పరుగులు

**ముంబయి:** మహిళల టెస్టుక్రికెట్‌లో భారత అమ్మాయిలు అదరగొడుతున్నారు. మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో రెండో జట్టుగా భారత అమ్మాయిల జట్టు నిలిచింది. ఇంగ్లండ్‌పై తొలిరోజే 410/7 పరుగులుచేసింది. తొలిరోజు జరిగిన మ్యాచ్‌లో నలుగురు బానయటర్లు అర్థసెంచరీలు సాధించి శెహభాష్ అనిపించారు. దీనితో భారత్ 400 పరుగుల మార్క్‌ను దాటేసింది. ఓపెనింగ్‌లో కొంత ఇబ్బందులు పడినా ఇతర బ్యాటర్లు పుంజుకుని మరీ దూకుడుగా ఆడారు. మహిళల టెస్ట్ క్రికెట్‌లో ఒకేరోజు 400కిపైగా పరుగులుసాధించడం ఇది రెండోసారి మాత్రమే. అంతకుముందు 1935లో కివీస్‌పై ఇంగ్లండ్ 431/4 స్కోరుచేసింది. ఇంగ్లండ్ వందో టెస్ట్‌మానయచ్‌లో తొలిరోజు భారత్ ఆధిపత్యం చూపించింది. తొలిరోజు ఆటముగిసేసమయానికి టీమిండియా ఏడు వికెట్లనష్టానికి 410 పరుగులుచేసింది. క్రీజ్‌లో దీప్తిశర్మ 60, పూజావస్త్రాకర్ నలుగు పరుగులతో ఉన్నారు. ఓపెనర్లలో స్మృతి మంధాన 17పరుగులుచేసి దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించింది. షెఫాలి వర్మ 19 పరుగులుచేసి క్రీజులో సర్దుకుంది. అయితే ఇంగ్లండ్ బౌలర్లు స్వల్ప వ్యవధిలోనే ఓపెనర్లను పెవిలియన్‌కు చేర్చారు. ఆ తర్వాత వచ్చిన అరంగేట్ర బానయటర్ శుభా సతీష్ 69 పరుగులుచేసింది. జెమీమా రోడ్రిగ్స్ 68 పరుగులతో కలిసి మూడో వికెట్‌కు 115 పరుగులుజోడించింది. శుభతోపాటు జెమీమా కూడా కొద్ది వ్యవధిలోనే ఔట్ అయ్యారు. టాప్‌ఆర్డర్‌లో ఇదనదరు బానయటర్లు రాణించడంతో 38 ఓవర్లకు భారత్ 190/4 స్కోరును సాధించింది. జెమీమా శుభ ఇద్దరూ ఔట్ కావడంతో ఇన్నింగ్స్‌ను పునర్మించే బాధ్యతను కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ చేపట్టింది. 49 పరుగులుచేసింది. యస్తికాభాటియా 66పరుగులతో ఐదో వికెట్‌కు 116 పరుగులుజోడించారు. ఈ నరకమంలో హర్మన్ అనవసరమైన పరుగులకోసంయత్నించి రనౌట్ అయింది. ఇకలోయర్ ఆర్డర్‌లో దీప్తిశర్మ 60 పరుగులుచేసి అర్థసెంచరీ పూరినతచేసింది. ఆమెకు స్నేహ్‌రాణా 30 పరుగులు చేసి అండగా నిలిచింది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్ రెండు, కేట్‌నరకాస్, చార్లెట్‌డీన్, సోఫీ ఎక్లెస్టోన్‌లు తలో వికెట్‌తీసారు.



## రాహుల్‌కంటే వందరెట్లు బాధపడ్డా.. మామ సునీల్‌శెట్టి

**ముంబయి:** ఫామ్‌కోల్పోయి ఇబ్బందులపడుతూ విమర్శలెదురయినపుడు రాహుల్‌కంటే తానే ఎక్కువ బాధపడ్డానని, రాహుల్‌కంటే వందరెట్లు ఎక్కువ బాధపడినట్లు కెఎల్‌రాహుల్ మామ బాలివుడ్ నటుడు సునీల్‌శెట్టి పేరొనకన్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన అల్లుడితో ఉన్న అనుబంధం గురించి సునీల్‌శెట్టి పంచుకున్నారు. మా మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఆతడిపై ట్రోలింగ్ నన్ను చాలా బాధించింది. ఆసమయంలో రాహుల్, అతియాకంటే 100 రెట్లు ఎక్కువ బాధపడ్డానని తల్లితండ్రులుగా పిల్లలు అనుభవించే బాధకంటే మనం ఎక్కువ అనుభవిస్తాం కదా. అయితేఆ నెగిటివిటీకి స్పందించవద్దని అల్లుడు చెప్పాడు. వాటికి తన బ్యాటే సమాధానం చెపుతుందని అన్నాడు. అన్నట్లుగానే బ్యాట్‌తోనే విమర్శలకు చెక్‌పెట్టాడని సునీల్‌శెట్టి అల్లుడు రాహుల్‌పై ప్రశంసలు కురిపించాడు. రాహుల్ ఆట అంటే తనకు ఎంతో ఇష్టమని ఆతడి ఆటను తాను అమితంగా ఆరాధిస్తానని, సునీల్ అన్నాడు. రాహుల్‌కు అతిపెదనద చీర్ లీడర్‌ని నేనేనని, ఆతడి ఆటను చూడటానికిఎంతగానోప్రేమిసానతనని ఆతడు నాకు అల్లుడే కావొచ్చు. కానీ నేను మాత్రం ఆతడికి అభిమానినే అని సునీల్‌శెట్టి అన్నాడు.

## శ్రీలంక క్రికెట్ కన్సల్టెంట్‌గా సనత్ జయసూర్య

**కొలంబో:** శ్రీలంక క్రికెట్‌బోర్డు ఆదేశ దిగ్గజ ఆటగాడు సనత్‌జయసూర్యకు కీలక బాధ్యతలు అప్పగించింది. ఎస్ఎల్‌సీ జయసూర్యను ఒక సంవత్సరం పాటు పూర్తిస్థాయి క్రికెట్ కన్సల్టెంట్‌గా నియమించింది. జయసూర్య ఎంపిక తక్షణమే అమలుకువస్తుందని లంక బోర్డు ప్రకటించింది. 54 ఏళ్ల జయసూర్య 1991-2011 మధ్యలో లంక క్రికెట్ జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. 1996 ప్రపంచకప్ తర్వాత జయసూర్య కెరీర్ ఒకరేంజ్‌లో సాగింది. జయసూర్య సహచరుడు కలువితరణతో కలిసి ప్రపంచ క్రికెట్‌కు విధ్వంసకర బ్యాటింగ్‌నుపరిచయం చేసాడు. కాగా వన్డే వరల్డ్‌కప్ 2023లో పేలవ ప్రదర్శన అనంతరం లంక క్రికెట్ వివిధ కారణాలచేత వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈజట్టుపై ఐసిసి తాత్కాలిక నిషేధం కూడా విధించింది. తాజాగా ఆదేశ క్రీడా వ్యవహారాలమంత్రి హరీన్ ఫెర్నాండో ఐదుగురు సభునయలతో కూడిన కొత్త సెలక్షన్ కమిటీని నియమించారు. ఈ కమిటీకి మాజీ కెప్టెన్ ఉపుల్ తరంగచైర్మన్‌గా ఎంపికకాగా అజంతా మెండిస్ ఇండికా డిసారమ్, తరంగ పరణవితన, దిల్రువాన్ పెరేరాలు సభ్యులుగా ఉన్నారు.

## అండర్-19 యువక్రికెటర్లకు కెటిఆర్ బెస్ట్ విషెస్



**హైదరాబాద్:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే జనవరి 19నుంచి ప్రారంభం అవుతున్న అండర్-19 క్రికెట్‌జట్టుకు ఇద్దరు తెలంగాణ యువకులు ఎంపిక కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన అరవెల్లి అవనీశ్ ట్రైసిరీస్‌కు ఎంపికయ్యాడు. అలాగే హైదరాబాద్‌కు చెందిన అభిషేక్‌సైతం ఈ ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఎంపికయ్యాడు. వీరిద్దరినీ అభినందిస్తూ మాజీ మంత్రి కెటిఆర్ ట్వీట్‌చేసారు. పోత్గల్‌గ్రామస్తుడు అరవెల్లి అవినాశ్ అండర్19 జట్టుకు ఎంపికయ్యాడు. నానియోజకవర్గ పరిదిలోని యువకుడు మరింత రాణించాలని కోరుతున్నా అని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. హైదరాబాద్ యువకుడు మురుగన్ అశ్విన్‌కు కూడా కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు తెలుగు యువకులు అండర్19 ప్రపంచకప్ జట్టుకుఎంపికవడం ఎంతో గర్వకారణమని వారిని అభినందించారు.




## హాల్‌ఆఫ్ ఫేమ్‌లో ఇద్దరు టెన్నిస్ లెజెండ్‌లు

**న్యూఢిల్లీ:** టెన్నిస్‌కు సంబంధించి ప్రతిష్టాత్మకమైన హాల్‌ఆఫ్ ఫేమ్ జాబితాలోకి ఇదనదరు భారత దిగ్గజాలుప్రవేశించారు. భారత టెన్నిస్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపుతెచ్చిన లియాండర్‌పేస్, విజయ్ అమృత్‌రాజ్ టెన్నిస్‌క్రీడకు సంబంధించి అత్యున్నత గౌరవాన్ని దక్కించుకున్నారు. ఆసియానుంచి హాల్‌ఆఫ్ ఫేమ్‌కు ఎంపికైన తొలి పురుష టెన్నిస్‌క్రీడాకారులుగా పేస్, అమృత్‌రాజ్‌లు నిలిచారు. వీరితోపాటే ప్రముఖ పాత్రికేయుడు రచయిత రిచర్డ్ ఎవాన్స్ కూడా టెన్నిస్‌లో అత్యున్నత గౌరవం పొందాడు. ఈజాబితాలో ప్రాతినిధ్యం పొందిన 28వ దేశంగా భారత్ రికార్డులకెకినకంది. 50 ఏళ్ల లియాండర్‌పేస్ పురుషుల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మాజీ నంబర్‌వన్‌గా చెలామణి అయ్యాడు. 90వ దశకంలో పేస్ కెరీర్ పీక్స్‌లో ఉంది. పేస్‌తన కెరీర్‌లో డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో 18 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించాడు. పేస్ 1996 ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్ విభాగంలో కాంస్యపతకం కూడా సాధించాడు. ఓవరాల్‌గా పేస్ 1990-2020 మధ్యలో 54 డబుల్స్ టైటిళ్లు సాధించాడు. విజయ్ అమృత్‌రాజ్‌పరంగాచూస్తే 709 ఏళ్ల భారత టెన్నిస్ లెజెండ్ 70,80 దశకాల్లో భారత్‌కు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చాడు. కెరీర్‌లో ఓవరాల్‌గా 15 టైటిళ్లు సాధించిన అమృత్‌రాజ్ తర్వాత టెన్నిస్‌ప్రమోటర్, వ్యాఖానయతగా కూడా మంచి గుర్తింపు సాధించాడు.

## ఫోర్బ్స్ బిలియనీర్స్ జాబితాలో లలిత్ ఖైతాన్

**ముంబై, డిసెంబర్ 14:** ఫోర్బ్స్ తాజా జాబితాలో కొత్తగా బిలియనీర్ 80 యేళ్ల వ్యాపారవేత్త లలిత్ ఖైతాన్ ప్రస్తుతం వార్తల్లో నిలిచారు. మద్యం విక్రయాల విషయంలో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత్ ఒకటిగా నిలిచింది. దీంతో రాడికో ఖైతాన్ నీ షేర్లు దాదాపు 50శాతం కంటే ఎక్కువ లాభపడ్డాయి. కంపెనీలో దాదాపు 40శాతం వాటా కలిగి ఉన్న లలిత్ ఖైతాన్ నికర విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఆయన సరికొత్త బిలియనీర్‌గా జాబితాలో అడుగుపెట్టారు. కోల్‌కత్తాకు చెందిన లలిత్ ఖైతాన్ అజ్మీర్‌లోని మాయో కాలేజ్, కోల్‌కతాలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో విద్యను అభ్యసించారు. అతను 1972-73లో రాడికో ఖైతాన్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఇది ఈ యేడాది కంపెనీ చైర్మన్ 80 యేళ్ల వయస్సులో దేశంలోని సరికొత్త బిలియనీర్‌గా మారారు. కంపెనీ ఆదాయం రూ.3,168 కోట్లుగా నిలిచింది. రాడికో ఖైతాన్ 8పిఎం విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, మ్యాజిక్ మూమెంట్స్ వోడ్కా, హిమాలయ పర్వత ప్రాంతాల్లో డిస్టిల్ చేయ బడిన రాంపూర్ సింగిల్ మాల్ట్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందాయి. వాస్తవానికి పెరుగుతున్న అమ్మకాలు, హ్యాపీనెస్ ఇన్ ఎ బాటిల్ జిన్‌తో సహా కొత్త ఉత్పత్తుల పరిచయం ఫలితంగా



చాలా బాధ్యతలతో కూడిన సంస్థ దానిని కొత్త శిఖరాలకు నడిపించింది. అతను తన నిర్వహణ శైలితో నైతిక, పారదర్శ కమైన కంపెనీ సంస్కృతిని పెంపొందించుకుంటూ కార్పొరేట్ గవర్నెన్స్ అత్యున్నత ప్రమాణాలను అవలంబించారు. రాడికో ఖైతార్ బాట్లింగ్ ప్లాంట్‌గా ప్రారంభమైంది. అయితే 1997లో లలిత్ కుమారుడు అభిషేక్ కంపెనీలో చేరిన తర్వాత బ్రాండెడ్ పానీయాల ఉత్పత్తిని ప్రారంభించాలని నిర్ణయించుకునే ముందు పెద్ద మొత్తంలో మద్యం ఉత్పత్తి చేసింది.

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

### రూ.4లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబై, డిసెంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరాయి. నిఫ్టీ తొలిసారి 21,100 మార్కును అందుకుంది. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడటం సూచీల పరుగుకు కారణమైంది. ద్రవ్యోల్బణం కట్టడికి ఇన్నాళ్లు కీలక రేట్లు పెంచుతూ వచ్చిన ఫెడ్, తాజాగా రేట్లలో ఎలాంటి మార్పులూ చేయలేదు. పైగా 2024లో రేట్ల తగ్గింపు ఉంటుందని ప్రకటించింది.



గురువారం ఉదయం ఓపెన్ అయిన ఆసియా-పసిఫిక్ మార్కెట్లతో పాటు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ట్రేడింగ్‌ను ఆరంభించాయి. చివరికి సెన్సెక్స్ 929.60 పాయింట్లు పెరిగి 70,514.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 256.35 పాయింట్ల లాభంతో 21,182.70 పాయింట్ల వద్ద నిలిచింది. ఇన్వెస్టర్ల సంపద రూ.4లక్షల కోట్లు పెరిగి రూ.355 లక్షల కోట్లకు చేరింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.83.33గా ఉంది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లేఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, టైటాన్ వంటి షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణం కట్టడికి రేట్లు పెంచుతూ వచ్చిన అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజాగా తన కీలక రేట్లలో ఎలాంటి మార్పూ చేయలేదు. రెండు రోజుల పాటు జరిగిన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ (ఎఫ్‌ఓఎంసి) సమావేశ నిర్ణయాన్ని భారత కాలమానం ప్రకారం, బుధవారం అర్ధరాత్రి దాటాక వెలురించింది. ద్రవ్యోల్బణం ఇంకా 2శాతం లక్ష్యం కంటే ఎగువనే ఉన్నందున కఠిన వైఖరిని కొనసాగిస్తూ, విధాన రేట్లను ప్రస్తుత 5.25-5.50 శాతం శ్రేణిలోనే ఉంచుతున్నట్లు పేర్కొంది.

## టెస్లాకు షాకిచ్చిన భారత్

**వాషింగ్టన్, డిసెంబురు 14:** అమెరికా విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లాకు భారత ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఎలాన్ మస్క్‌కు చెందిన ఈ కంపెనీ కార్ల దిగుమతిపై సుంకం రాయితీలు, స్థానిక విలువ జోడింపు మినహాయింపుల ప్రతిపాదనలేవీ పరిగణించడం లేదని స్పష్టం చేసింది. భారత ప్రభుత్వం నుంచి టెస్లా పలు రాయితీలు, మినహాయింపులు ఆశిస్తున్న విషయం విదితమే. భారీ బ్యాటరీలు, సెమీకండక్టర్లు, అయస్కాంత భాగాలపై స్థానిక విలువ జోడింపు నుంచి టెస్లా, ఇతర బహుళజాతి కారు కంపెనీలను మినహాయించే ప్రతిపాదన ఏదైనా ఉందా అంటూ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోమ్ ప్రకాష్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేశారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల దిగుమతిపై విధించే సుంకంపై రాయితీ కూడా ఏమీ ఉండదని తెలిపారు. భారత ప్రభుత్వం రూ.25,938 కోట్ల బడ్జెట్ వ్యయంతో ఆటోమొబైల్, ఆటో కాంపోనెంట్ పరిశ్రమలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకపథకాన్ని ప్రకటించిందని పేర్కొన్న ఆయన ఎలక్ట్రిక్‌వాహనాలు, వాటి విడి భాగాలతో సహా రేపటితరం ఆటోమోటివ్‌టెక్నాలజీస్ ఉత్పత్తుల్లో దేశీయ తయారీని పెంచడమే లక్ష్యంగా ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు వివరించారు.




## 'వొడాఫోన్ టేకోవర్ చేసే ఆలోచన లేదు'

**ముంబై, డిసెంబరు 14:** నగదు కొరతతో సతమతమవుతున్న వొడాఫోన్ ఐడియాను టేకోవర్ చేసే ఎలాంటి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్రం స్పష్టం చేసింది. వొడాఫోనన ఐడియాను టేకోవర్ చేసే ప్రణాళిక ప్రభుత్వానికి ఉందా అన్న ప్రశ్నకు లోక్‌సభలో కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి దేవుసిన్హ్ చౌహాన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ తమ శాఖ వద్ద అలాంటి ఏ ప్రతిపాదన లేదని తెలిపారు. అయితే కంపెనీని ఆర్థికంగా ఆదుకునేందుకు మాత్రమే ఆ వాటాను తీసుకున్నామనీ స్పష్టం చేశారు. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియాలో కేంద్ర ప్రభుత్వానికి 33.1 శాతం వాటా ఉంది. ఆ కంపెనీ టెలికం శాఖకు చెల్లించాల్సిన ఎజిఆర్ బకాయిలను ఈయేడాది ఫిబ్రవరిలో ఈక్విటీ షేర్లుగా మార్చుకుంది. దీంతో ప్రభుత్వానికి ఆ వాటా సమకూరింది. ఇప్పుడు కంపెనీలో అతిపెద్ద వాటాదారు కేంద్ర ప్రభుత్వమే. భాగస్వామ్య సంస్థ బ్రిటన్‌కు చెందిన వొడాఫోన్‌కు 32.3 శాతం, ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు 18.1 శాతం రెండింటికీ కలిపి 50.4శాతం వాటా ఉంది. మిగిలిన వాటా రిటైల్ ఇన్వెస్టర్ల వద్ద ఉంది. వొడాఫోన్ చెల్లించాల్సిన మరో రూ.40డవేల కోట్లకు నాలుగేళ్లపాటు మారటోరియం ఉంది. అయితే ఈ మొత్తాన్ని 2026 నుంచి కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. ఆ బకాయిల్ని ప్రభుత్వం ఈక్విటీగా మార్చుకుని వాటాను 70 శాతానికి పెంచుకుంటుందన్న అంచనాలున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్)పై అడిగిన ప్రశ్నకు చౌహాన్ స్పందిస్తూ, ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 4జి సేవలను ప్రారంభించడానికి దేశీయంగా అభివృద్ధి చేసిన 1,00,000 సైట్‌ల కోసం కొనుగోలు ప్రణాళికలు చేసిందని తెలిపారు.

## అనిల్ అంబానీ రియల్ ఎస్టేట్ ఆస్తులు అమ్మకం

**ముంబై, డిసెంబరు 14:** భారత టెలికం రంగంలో అనిల్ అంబానీకి చెందిన ఆర్‌కామ్ దశాబ్దాల కిందట పెద్ద మార్పును తీసుకొచ్చిన విషయం విదితమే. కాల్ ధరలు ఆకాశానికి తాకిన వేళ ప్రజలకు తొలుత సెల్యులార్ సేవలు తక్కువరేటుకు ఇది తీసుకురావడంతో కీలక పాత్ర పోషించింది. అయితే నష్టాలతో దివాలా తీసిన కంపెనీకి చెందిన కొన్ని రియల్ ఎస్టేట్ ఆస్తులను విక్రయించేందుకు ముంబై ఎన్‌సిఎల్‌టి ట్రిబ్యునల్ తాజాగా అనుమతినిఇచ్చింది. ట్రిబ్యునల్ సిఐఆర్‌పి రెగ్యులేషన్ 29 ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత ఆస్తుల విక్రయాన్ని నిర్వహించడానికి దరఖాస్తుదారుకు తన ఆమోదాన్ని వెల్లడించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం కంపెనీకి చెందిన కొన్ని జమకాని ఆస్తులను విక్రయించడానికి ఎన్‌సిఎల్‌టి నుంచి టెలికం సంస్థ అనుమతి కోరిన తరుణంలో తీర్పు వెలువడింది. అమ్మకం కోసం గుర్తించబడిన ఆస్తుల్లో భూమి, భవనంతో కూడిన ఆర్‌కామ్ చెన్నై హెడ్ ఆఫీస్ ఉంది. చెన్నైలోని అంబత్తూరులో సుమారు 3.44 ఎకరాల విస్తీర్ణంలో ల్యాండ్ పార్శిల్, పుణెలో 871.1 చదరపు మీటర్ల ల్యాండ్ పార్శిల్, భువనేశ్వర్ ఆఫీస్ స్పేస్, క్యాంపియన్ ప్రాపర్టీస్ షేర్లతో పాటు రిలయన్స్ రియల్టీ షేర్లలో పెట్టుబడులు సైతం విక్రయించబడుతున్నాయి. కొంతకాలంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ షేర్ల ట్రేడింగ్ రూ.2.49 వద్ద ముగిసింది. బిఎస్ఇలో ట్రేడింగ్ రిస్ట్రిక్టెడ్ అనే సందేశం కనిపిస్తోంది. అంటే ప్రస్తుతం షేర్ల ట్రేడింగ్ నిలిచిపోయిందని చెప్పుకోవాలి. 2007లో ఆర్‌కామ్ షేర్లు రూ.785 వద్ద ట్రేడవుతుండేవి. ఆ తర్వాత కంపెనీ పతనంలో ఆర్‌కామ్ స్టాక్ ధర 99శాతానికిపైగా పతనమైన విషయం విదితమే. వాస్తవానికి 2016లో ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో ప్రారంభించిన తర్వాత అనిల్ అంబానీ సంస్థ పరిస్థితి దిగజారింది.

## ఎయిరిండియాలో కొత్త డ్రెస్ కోడ్!

**ముంబై, డిసెంబరు 14:** ప్రభుత్వం నుంచి టాటాలచేతికి వచ్చిన అనంతరం ఎయిరిండియాలో వివిధ మార్పులు జరిగాయి. లోగో, డిజైన్ దగ్గరి నుంచి విమానాల రంగు వరకు అన్నింటిలో టాటా కంపెనీ వైవిధ్యం చూపిస్తోంది. తాజాగా స్టాఫ్ డ్రెస్ కోడ్‌లోనూ పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. తన పైలట్లు మరియు సిబ్బంది కోసం కొత్త యూనిఫాంలను ఎయిరిండియా తాజాగా విడుదల చేసింది. 1932లో సంస్థలను స్థాపించినప్పటి నుంచి 6 దశాబ్దాల కాలంలో సిబ్బంది డ్రెస్ కోడ్ మార్చడం ఇదే మొదటి సారి కావడం విశేషం. ఈ యేడాది చివరి నాటికి కొత్త యూనిఫాంలో స్టాఫ్ సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. 'ఎయిరిండియా గొప్ప చరిత్ర, ఉజ్జ్వల భవిష్యత్తుకు ఇది వాగ్దానం' అని ఎయిర్‌లైన్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. 10వేల మందికిపైగా విమాన స్టాఫ్, గ్రౌండ్ మరియు భద్రతా సిబ్బందికి ఎరుపు, వంకాయ, బంగారు రంగులలో కొత్త యూనిఫామ్‌లను సిద్ధం చేయాలని ఎయిరిండియా నిర్ణయించింది. దీనిని రూపొందించడానికి ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రాను ఎంపిక చేసింది.




'విశ్వసనీయ, శక్తివంతమైన కొత్త భారతదేశానికి ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది' అని తెలిపింది. ఎయిరిండియా అధికారిక ఖాతా ద్వారా ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియోలో సిబ్బంది తాజా యూనిఫాంలు ధరించి కనిపించారు. 'మా కొత్త పైలట్ అండ్ క్యాబిన్ క్రూ యూనిఫామ్‌లను పరిచయం చేస్తున్నాం. ఈ యూనిఫాంలు భారతదేశపు ప్రముఖ డిజైనర్ మనీషన మల్హోత్రా ద్వారా మూడు అత్యుత్తమ రంగుల్లో రూపొందిస్తున్నాం' అని అందులో పేర్కొంది.

# వాణిజ్యం

## 8 నెలల గరిష్టానికి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో తాజాగా టోకు ధరల ద్రవ్యోల్బణం వివరాలు విడుదలయ్యాయి. ఈక్రమంలో నవంబర్‌లో ధరలు పెరగడం కొంత ఆందోళనలు కలిగిస్తోంది. వాస్తవానికి నవంబరులో హోల్‌సేల్ ద్రవ్యోల్బణం పెరిగి 0.26 శాతంగా నమోదైంది. ఈ క్రమంలో ఏడు నెలల తర్వాత తొలిసారిగా పాజిటివ్‌గా మారింది. ద్రవ్యోల్బణం ఎనిమిది నెలల్లో అత్యంత వేగంగా నవంబర్‌లో 0.26 శాతానికి చేరుకోవడానికి ఆహార వస్తువులు, ఖనిజాలు, యంత్రాలు, పరికరాలు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఆప్టికల్ ఉత్పత్తులు, మోటారు వాహనాలతో పాటు ఇతర పరికరాల, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఆప్టికల్ ఉత్ప త్తులు, మోటా రు వాహనాల తో పాటు ఇతర పరిక రాల ధరల పెరుగుదల కారణంగా వెల్లడైంది.




అక్టోబర్‌లో టోకు ద్రవ్యోల్బ ణం మైనస్ 0.52శాతంగా, సెప్టెంబరులో మైనస్ 0.26 శాతంగా ఉంది. అక్టోబర్ 2023 తో పోలిస్తే నవంబరు 2023లో డబ్ల్యుపిఐ ఇండెక్స్‌లో నెలవారీ మార్పు 0.53శాతంగా ఉందని వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆహార సూచి ఆధారిత డబ్ల్యుపిఐ అక్టోబర్‌లో 1.07 శాతం నుంచి నవంబర్‌లో 4.6శాతానికి పెరిగింది. ప్రైమరీ ఆర్టికల్స్ గ్రూప్ నుంచి ఫుడ్ ఆర్టికల్స్, మ్యానుఫాక్చర్డ్ ప్రొడక్ట్స్ గ్రూప్ నుంచి 'ఫుడ్ ప్రొడక్ట్'తో కూడిన ఫుడ్ ఇండెక్స్ అక్టోబర్‌లో 179.6 నుంచి నవంబర్‌లో 183.1కి పెరిగింది. ఇందులో తృణధాన్యాలు, వరి, గోధుమలు, పప్పులు, కూరగాయలు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు వంటి ఉత్పత్తులు ఉంటాయి. ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 2.53 శాతం నుంచి నవంబర్‌లో 8.18 శాతానికి పెరిగింది. ఇంధనం అండ్ పవర్ ఇండెక్స్ అక్టోబర్‌లో 154.1 నుంచి నవంబర్‌లో 0.78 శాతం పెరిగి 155.3కి చేరుకుంది. అయితే విద్యుత్ ధరలు 9.93శాతం పెరగ్గా, మినరల్ ఆయిల్స్ 1.99శాతం తగ్గాయి. తయారీ ఉత్పత్తుల సూచి అక్టోబర్‌లో 140.3 నుంచి నవంబర్‌లో 0.07శాతం పెరిగి 140.40కి చేరుకుంది. ఇదే క్రమంలో ప్రాథమిక లోహాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, వస్త్రాలు, ఇతర నాన్-మెటాలిక్ ఖనిజ ఉత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.